



www.aksharamtelugudaily.com RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం / తెలుగు దినపత్రిక

SUPHALA AKSHARAM

FRIDAY 13TH FEBUARY 2026 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 08 ISSUE : 312 COST : 3\- KHAMMAM, TELANGANA

శుక్రవారం 13 ఫిబ్రవరి 2026 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 312 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI


## నాలుగేళ్ల మోడీ విదేశీ ఖర్చు రూ. 462.58కోట్లు

న్యూఢిల్లీ,ఫిబ్రవరి12 గత నాలుగేళ్లుగా అంటే 2021-2025ల మధ్య కాలంలో ప్రధాని మోడీ విదేశీ ప్రయాణాల కోసం అక్షరాలా రూ. 462.58కోట్లు ఖర్చు చేసింది. 2021-2025 మధ్య ప్రధాని మొత్తం 43 దేశాలను పలుమార్లు సందర్శిం చారు. వీటిలో అత్యధికంగా ఖర్చు చేసింది అమెరికా పర్యటనలకే. మొత్తం వ్యయంలో 16శాతం (74.4కోట్లు) నాలుగుసార్లు అమెరికా సందర్శనలకు ఖర్చు చేశారు. వ్యయం పరంగా జపాన్,

➤ 2వ పేజిలో..

## రఫేల్ యుద్ధ విమానాల కొనుగోలుకు పచ్చజెండా

### కొత్తగా 114 విమానాల కొనుగోలుకు సన్నద్ధం



న్యూఢిల్లీ,ఫిబ్రవరి12 అక్షరం న్యూస్) త్రివిధ దళాల సామర్థ్యాలను మరింత బలోపేతం చేసే దిశగా రక్షణ శాఖ మరో కీలక నిర్ణయం తీసుకుంది. 3.60 లక్షల కోట్ల రూపాయల విలువైన ఆయుధాలు, సైనిక పరికరాల కొనుగోలుకు కేంద్రం పచ్చజెండా ఊపింది. ఈ మేరకు రక్షణశాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ నేతృత్వంలో సమావేశమైన డిఫెన్స్ అక్వైజిషన్ కౌన్సిల్ సంబంధిత ప్రతిపాదనలకు ఆమోదం తెలిపింది. డీఏసీ ఆమోదించిన ప్రతిపాదనల్లో 114 రఫేల్ యుద్ధ విమానాల కొనుగోలుకు గ్రీన్ సిగ్నల్ లభించింది. అదే విధంగా కాంబాట్ క్షిపణులు, ఎయిర్‌షిప్ ఆధారిత హై ఆల్టిట్యూడ్ సూడో శాటిలైట్ల కొనుగోలుకు అనుమతి లభించింది. వైభవ్ యాంటీ ట్యాంక్ మైన్స్, పీ-8ఐ విమానాల వంటి కీలక ఆయుధాలకు కూడా డీఏసీ ఆమోదం తెలిపింది. 'ఆత్మనిర్భర్ భారత్'కు ఇది మరింత

➤ మిగతా 2వ పేజిలో..

## నాపై కేసులు పెట్టినా వెనక్కి తగ్గను

- ట్రంప్ చేతుల్లో నరేంద్ర మోదీ పగ్గాలు ఉన్నాయి
- ఆ ట్రేడ్ డీల్ వల్ల దేశ రైతులు నష్టపోతారు
- రైతుల రక్తాన్ని ట్రంప్‌నకు మోదీ అమ్మేశారు
- నరేంద్ర మోదీపై తీవ్ర విమర్శలు చేసిన రాహుల్



న్యూఢిల్లీ,ఫిబ్రవరి12(అక్షరంన్యూస్) ప్రధాని నరేంద్ర మోదీపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విరుచుకుపడ్డారు. తనపై కేసులు పెట్టినా, ప్రివిలేజ్ మోషన్ దాఖలు చేసినా తాను పట్టించుకోనని అన్నారు. తాను దేశ రైతుల కోసం పోరాడుతానని తెలిపారు. అలాగే భారత్- అమెరికా ట్రేడ్ ద్వారా ప్రధాని మోదీ దేశాన్ని, రైతులను అమ్మేశారని ఆరోపించారు. ఈ క్రమంలో మోదీని రైతు వ్యతిరేకిగా అభివర్ణించారు. యూఎస్ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేతుల్లో నరేంద్ర మోదీ పగ్గాలు ఉన్నాయని ఎద్దేవా చేశారు. ఈ మేరకు ఎక్స్‌లో తాను మాట్లాడిన ఓ వీడియోను రాహుల్ పోస్టు చేశారు.రైతుల జీవనోపాధిని హరించే లేదా దేశ ఆహార భద్రతను బలహీనపరిచే ఏ వాణిజ్య ఒప్పందం అయినా అన్నదాతలకు వ్యతిరేకమే. రైతు వ్యతిరేక మోదీ ప్రభుత్వాన్ని ఆహార సరఫరాదారుల ప్రయోజనాలపై

➤ మిగతా 2వ పేజిలో..




## కేంద్రంపై భగ్గుమన్న కార్మిక లోకం

- సార్వత్రిక సమ్మె సక్సెస్.. హైదరాబాద్, పలు జిల్లా కేంద్రాల్లో భారీ ర్యాలీలు
- 4 లేబర్ కోడ్‌ల రద్దుకు డిమాండ్
- సింగరేణిలో నిలిచిన బొగ్గు ఉత్పత్తి
- కార్మికుల హక్కులను తాకట్టు పెడుతున్న కేంద్రం: టీపీసీసీ చీఫ్

➤ 2వ పేజిలో..



## ఎవరికి ఎన్ని స్థానాలు?

- ఫలితాలపై అభ్యర్థులలో ఉత్కంఠ
- ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న ప్రధాన పార్టీలు
- ఎక్కడా తగ్గకుండా పెద్ద ఎత్తున ప్రచారాలు
- నేడే మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు
- ఓట్ల లెక్కింపునకు ఏర్పాట్లు పూర్తిచేసిన ఈసీ
- ఉదయం 8 గంటల నుంచి జరగనున్న లెక్కింపు

హైదరాబాద్,ఫిబ్రవరి12 మున్సిపాల్టీలు, కార్పొరేషన్లలో ఓట్ల లెక్కింపునకు ఎన్నికల సంఘం విస్తృత ఏర్పాట్లు చేసింది. బ్యాలెట్ బాక్సుల్లో నిక్షిప్తమైన ఓటర్ల తీర్పు నేడు వెల్లడి కానుంది. ఉదయం 8 గంటల 123 కేంద్రాల్లో లెక్కింపు జరగనుంది. రాష్ట్రవ్యాప్తంగా 116 మున్సిపాల్టీల్లో 28 లక్షల 4వేల 274 ఓట్లు 7 కార్పొరేషన్లలో లక్ష 5 వేల 132 ఓట్లు లెక్కించాల్సి ఉంది. స్ట్రాంగ్ రూముల్లో 16 వేల 31 బ్యాలెట్ బాక్సుల్లో ఓట్లను భద్రపరిచారు.ఓట్ల లెక్కింపు ప్రక్రియ, ఫలితాల వెల్లడికి సంబంధించిన మార్గదర్శకాలపై అధికారులకి రాష్ట్ర ఎన్నికల సంఘం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ఉదయం 8 గంటలకు పోస్టల్ బ్యాలెట్ లెక్కింపుతో ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రారంభంకానుంది. ఆ తర్వాత బ్యాలెట్ బాక్సుల్లోని ఓట్లు లెక్కిస్తారు. పోలింగ్ కేంద్రం వారీగా 25 బ్యాలెట్ పత్రాలని ఒక బండిల్‌గా చేసి లెక్కింపు చేపట్టనున్నారు. ఒక్కో రౌండ్‌కు 40 కట్టలు అంటే వెయ్యి ఓట్లను కౌంటింగ్ టేబుల్‌కు పంపిస్తారు. ఓట్లను ఏజెంట్లకు చూపించి అభ్యర్థుల వారీగా ట్రేలో వేస్తారు. అభ్యర్థులకు వచ్చిన

➤ మిగతా 2వ పేజిలో..

## రాబోయే పదిన్నరేళ్ల పాటు నేనే సీఎం

- 2029 ఏప్రిల్‌లో జమిలి ఎన్నికలు
- అప్పుడే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు
- నియోజకవర్గాల పునర్విభజన జరుగుతుంది
- ఎన్టీఆర్‌కు భారతరత్న ఇవ్వాలని ప్రతిపాదిస్తా
- నా ప్రభుత్వంలో ఫోన్ ట్యాపింగ్ అనేది లేదు
- కిషన్‌రెడ్డి లేఖ రాస్తే ఫోన్‌ట్యాపింగ్ కేసు సీబీఐకి
- నిబంధనల ప్రకారమే సింగరేణి టెండర్లు
- ఢిల్లీలో మీడియాతో ఇష్టాగోష్టిలో రేవంత్ రెడ్డి



న్యూఢిల్లీ,ఫిబ్రవరి12 2029 ఏప్రిల్‌లో జమిలి ఎన్నికలు జరుగుతాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. అప్పుడే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు ఉంటాయని పేర్కొన్నారు. నియోజకవర్గాల పునర్విభజన జరుగుతుందని ఆయన వెల్లడించారు. నూటికి నూరు శాతం తన ప్రభుత్వంలో ఫోన్ ట్యాపింగ్ లేదని స్పష్టం చేశారు. ఢిల్లీలో మీడియా ప్రతినిధులతో ఇష్టాగోష్టిగా మాట్లాడిన రేవంత్ రెడ్డి ఈ వ్యాఖ్యలు చేశారు. కేంద్రబడ్జెట్‌లో తెలంగాణ కు బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టు వచ్చిందని, హైదరాబాద్ నగరాన్ని బుల్లెట్ ట్రైన్‌హబ్‌గా మారుస్తామని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. ఆ ప్రాజెక్టుకు సంబంధించిన ప్రతిపాదనలను కేంద్రమంత్రికి ఇచ్చామన్నారు. ఫ్యూచర్?సిటీ, ఎయిర్?పోర్టునకు సమీపంలో 500-700 ఎకరాలు ఇవ్వాలనుకుంటు న్నామని వెల్లడించారు. అమీర్‌పేటలో ఎన్టీఆర్ విగ్రహం పెట్టితీరుతామని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. నందమూరి తారకరామారావుకు భారతరత్న ఇవ్వాలని ప్రతిపాదిస్తానని తెలిపారు. 2018లో తెచ్చిన నిబంధనల ప్రకారమే సింగరేణిలో టెండర్లు జరిగాయని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. సింగరేణి టెండర్లపై ప్రతి డాక్యుమెంట్‌ను అసెంబ్లీలో పెడతానన్నారు. ఆరోపణలు తప్పని తేలితే కిషన్‌రెడ్డి క్షమాపణలు చెబుతారా అని రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. సింగరేణి సంస్థ అప్పులు తమ హయాంలో పెరగలేదన్నారు. కేసీఆర్ పెట్టిన బకాయిలే ఎక్కువగా ఉన్నాయని వివరించారు. సింగ రేణి విషయంలో కేసీఆర్‌ను కిషన్‌రెడ్డి ఎందుకు ప్రశ్నించలేదన్నారు. మొత్తగా ఉన్నానని తనను మాత్రమే ఆయన ప్రశ్నిస్తున్నారని పేర్కొన్నారు ."2029 ఏప్రిల్‌లో జమిలి ఎన్నికలు జరుగుతాయి. జమిలి ఎన్నికల్లోనే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు ఉంటాయి. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టు వచ్చింది. బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టు ప్రతిపాదనలు కేంద్రమంత్రికి ఇచ్చాము. ఫ్యూచర్‌సిటీ, ఎయిర్‌పోర్టు సమీపంలో 500-700 ఎకరాలు ఇవ్వాలనుకుంటున్నామని తెలిపారు. తన ప్రభుత్వంలో నూటికి నూరుశాతం ఫోన్‌ట్యాపింగ్ లేదని రేవంత్ రెడ్డి అన్నారు. తాను ప్రజల అభిప్రాయాన్ని మాత్రమే తెలుసుకుంటానని ఆయన తెలిపారు. నాలుగు గోడల మధ్య జరిగే వ్యవహారం తనకు అవసరం లేదని వివరించారు. ఎస్?ఐబీ ఫిర్యాదుతోనే కేసు దర్యాప్తు జరుగుతోందని వివరించారు. ఎస్?ఐబీలో పరికరాల మాయంతోనే కేసు బయటపడిందన్నారు. కిషన్‌రెడ్డి లేఖ రాస్తే ఫోన్ ట్యాపింగ్ కేసు

➤ మిగతా 2వ పేజిలో..

## ఎర్రకోట దాడి వెనుక జైషే హస్తం..

- నవంబర్ 9 నాటి దాడిలో 15 మంది మృతి
- జైషేపై ఐరాస సంచలన నివేదిక వెల్లడి

న్యూఢిల్లీ,ఫిబ్రవరి12 పాకిస్థాన్ కేంద్రంగా పనిచేస్తున్న జైషే మహమ్మద్ (జేఈఎం) ఉగ్రవాద సంస్థపై ఐక్యరాజ్యసమితి (యూఎన్) సంచలన నివేదికను విడుదల చేసింది. గతేడాది ఢిల్లీలోని ఎర్రకోట సమీపంలో జరిగిన ఉగ్రదాడి వెనుక జైషే హస్తం ఉందని, ఆ సంస్థ మహిళలతో ప్రత్యేకంగా ఒక ఉగ్రవాద విభాగాన్ని కూడా ఏర్పాటు చేసిందని ఈ నివేదిక స్పష్టం చేసింది. ఐరాస భద్రతా మండలికి చెందిన ఆల్-ఖైదా, ఐసిస్ ఆంక్షల పర్యవేక్షణ బృందం ఈ నివేదికను రూపొందించింది. 2025 నవంబర్ 9న ఢిల్లీ ఎర్రకోట వద్ద జరిగిన దాడిలో 15 మంది మరణించారని, ఈ ఘట నతో జైషే మహమ్మద్‌కు సంబంధం ఉన్నట్లు తమకు సమాచారం అందిందని పేర్కొంది. ఈ దాడితో పాటు మరికొన్ని దాడులకు జైషే బాధ్యత వహించినట్లు ఒక సభ్య దేశం తెలిపినట్లు నివేదికలో పొందుపరిచారు. అంతేకాకుండా జైషే చీఫ్, అంతర్జాతీయ ఉగ్రవాది మసూద్ అజార్ 2025 అక్టోబర్ 8న 'జమాత్ ఉల్-ముమినత్' పేరుతో మహిళా విభాగాన్ని అధికారికంగా ప్రకటించినట్లు నివేదిక తెలిపింది. ఉగ్రవాద దాడులకు మద్దతు ఇవ్వడమే లక్ష్యంగా ఈ విభాగాన్ని ఏర్పాటు చేసినట్లు పేర్కొంది. అయితే, ఈ నివేదికలో మరో ఆసక్తికరమైన అంశం వెలుగులోకి వచ్చింది. ఒక సభ్య దేశం (పాకిస్థాన్ అని భావిస్తున్నారు) మాత్రం జైషే సంస్థ ఎప్పుడో 'నిర్వీర్యం' అయిపోయిందని వాదించింది. నివేదికలో జైషే ప్రస్తావనపై పాకిస్థాన్ తీవ్ర నిరసన

➤ మిగతా 2వ పేజిలో..

## ఎన్ని కార్పోరేషన్‌లు అయినా ఎగిరేది గులాబీ జెండాయే

### శేరిలింగంపల్లి నేతలతో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్



హైదరాబాద్,ఫిబ్రవరి12 హైదరాబాద్ కార్పొరేషన్‌ను ఎన్ని కార్పొరేషన్లు చేసినా ఎగిరేది మాత్రం ఖచ్చితంగా గులాబీ జెండానేనని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. శేరిలింగంపల్లి నియోజకవర్గానికి చెందిన యువ నాయకుడు విజయ్ కుమార్ రెడ్డి తన

➤ మిగతా 2వ పేజిలో..

# ఎవరికి ఎన్ని స్థానాలు?

➢ మొదటి పేజీ తరువాయి

ఓట్లను 100 చొప్పున బండిల్ చేస్తారు. రౌండ్లు, టేబుళ్ల వారీగా అభ్యర్థులు నోటా, చెల్లని ఓట్ల వివరాలు నమోదు చేసి చివరకి ఫలితాలు ప్రకటించనున్నారు. ఓట్ల లెక్కింపు కోసం సూపర్‌వైజర్లు, అసిస్టెంట్లని రాష్ట్ర ఎన్నికల సంఘం శిక్షణ ఇచ్చింది. కౌంటింగ్ కేంద్రాల పరిసరాల్లో 163 సెక్షన్ అమల్లో ఉంటుంది. కౌంటింగ్ సూపర్‌వైజర్లు, అసిస్టెంట్లు, అభ్యర్థులు, వారి ఏజెంట్లకు మాత్రమే ఓట్ల లెక్కింపు కేంద్రాల్లోకి అనుమతి ఉంటుందని ఎస్?ఈసీ స్పష్టంచేసింది. మొబైల్ ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ వస్తులకు కౌంటింగ్ కేంద్రాల్లోకి అనుమతి లేదని తెలిపింది. ఓట్ల లెక్కింపు ప్రక్రియను వెబ్‌కాస్టింగ్ ద్వారా ఎస్?ఈసీ, డీజీపీ, కలెక్టర్ల కార్యాలయాల్లో ఉన్నతాధికారులు పరిశీలించనున్నారు. బుధవారం జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో పట్టణాలు, నగరాలన్నీ కలిపి 73.01 శాతం పోలింగ్ నమోదైంది. మున్సిపాలిటీల్లో 75.88, కార్పొరేషన్లలో 66.05 శాతం మంది ఓట్లు వేశారు. మున్సిపాలిటీల్లో అత్యధికంగా చౌటుప్పల్‌లో 91.91 శాతం, అతి తక్కువగా నందికొండలో 59.68 శాతం పోలింగ్ నమోదైంది. చౌటుప్పల్‌తో పాటు చండూరు, జిన్నారం, పోచంపల్లి మున్సిపాలిటీల్లో 90 శాతానికిపైగా ఓటర్లు ఓటు వేశారు. 46 మున్సిపాలిటీల్లో 80 శాతం, 51 మున్సిపాలిటీల్లో 70 శాతం, 15 మున్సిపాలిటీల్లో 60 శాతం దాటింది. రెండు కార్పొరేషన్లలో పోలింగ్ 70 శాతానికి పైగా, నాలుగింటిలో 60 శాతానికి పైగా నమోదైంది. కార్పొరేషన్లలో నల్గొండలో 77.36 శాతం, కొత్తగూడంలో 74.52, రామగుండంలో 69.32, మహబూబ్‌నగర్‌లో 67.73, మంచిర్యాలలో 64.90, కరీంనగర్‌లో 62.98, నిజామాబాద్‌లో 59.12 శాతం పోలింగ్ జరిగింది. పట్టణాలు, నగరాల్లో పురుషుల కంటే మహిళలు ఎక్కువగా ఓటింగ్?లో పాల్గొన్నారు. మున్సిపాలిటీలు, కార్పొరేషన్లన్నింటిలో కలిపి పురుషులు 72.63 శాతం ఓట్లేయగా, మహిళలు 73.39 శాతం మంది ఓటు వేశారు. రాష్ట్రవ్యాప్తంగా 116 మున్సిపాలిటీల్లోని 2 వేల 582 వార్డుల్లో 13 లక్షల 61 వేల 285 మంది పురుషులు, 14 లక్షల 42 వేల 751 మంది మహిళలు, 238 మంది ట్రాన్స్‌జెండర్లు ఓట్లు వేశారు. ఏడు కార్పొరేషన్లలో 4 లక్షల 90 వేల 544 మంది పురుషులు, 5 లక్షల 14 వేల 475 మంది మహిళలు, 113 మంది ట్రాన్స్‌జెండర్లు ఓట్లు వేశారు. పోలింగ్ సరళిని రాష్ట్ర ఎన్నికల సంఘం కార్యాలయంలో ఎస్ఈసీ రాణికుముదిని, సీడీఎంఏ కార్యాలయంలో పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి టీకే శ్రీదేవి నిరంతరం పర్యవేక్షించి, క్షేత్రస్థాయిలో అవసరమైన విషయాలను ఎప్పటికప్పుడు దిశానిర్దేశం చేశారు. మున్సిపల్? ఎన్నికల పోలింగ్ పూర్తయిందని ఊపిరి పీల్చుకున్న రాజకీయ పార్టీల నేతలు, అభ్యర్థులు తమకు ఎన్ని ఓట్లు పడ్డాయోనని అంచనా వేసుకుంటున్నారు. కాంగ్రెస్, బీజేపీ, బీఆర్?ఎస్? పార్టీలు ఈ పురపాలక ఎన్నికలను ప్రతిష్మాత్మకంగా తీసుకున్నాయి. ఎక్కడా తగ్గకుండా పెద్ద ఎత్తున ప్రచారాలు నిర్వహించాయి. ఇప్పుడు వెలవడనున్న ఫలితాలపై అన్ని పార్టీల అభ్యర్థుల్లో ఉత్కంఠ నెలకొంది. తమ అభ్యర్థుల గెలుపు, ఓటములు ఎలా ఉండబోతున్నయి? అసలు ఓట్లు ఎన్ని పడ్డాయి. మెజార్టీ ఎంత వస్తుంది? అనే ప్రశ్నలలో మునిగి తేలుతున్నారు. పోలింగ్ బూత్‌ల వారీగా పడిన ఓట్లు, ఏజెంట్ల వద్ద ఉన్న వివరాలతో కాలనీల వారీగా ఎవరెవరు ఓట్లు తమకు వేశారోనని పలు విశ్లేషణలు చేసుకుంటున్నారు. పోలింగ్ సరళిని పార్టీల నాయకత్వాలకు వివరిస్తున్నారు. ఇప్పటికే కొందరు ఎగ్జిట్ పోల్స్ అంటూ కొన్ని మున్సిపాలిటీల్లో ఎవరికి ఎన్ని స్థానాలు వస్తాయి? ఎవరు మున్సిపల్? ఛైర్మన్?లను గెలుచుకోనున్నారో? అనే విషయాలను అంచనా వేసి చెబుతున్నారు. అనుకూలంగా ఉండే సర్వేలకు తెగ ఆనందపడిపోతున్నారు. ప్రతికూలంగా ఉంటే మీ సర్వే తప్పు అని కొట్టి పారేస్తున్నారు.

మరోవైపు మక్తల్ మున్సిపాలిటీలో మొత్తం వార్డుల సంఖ్య 16. సంబంధిత కౌన్సిలర్ స్థానాలకు ప్రధాన పార్టీల అభ్యర్థులు నామినేషన్లు వేశారు. ఈ క్రమంలో పోలింగ్‌కు ఒక రోజు ముందు అంటే ఫిబ్రవరి 10వ తేదీన 6వ వార్డు నుంచి పోటీ చేస్తున్న బీజేపీ అభ్యర్థి ఎరుకలి మహదేవప్ప అనే వ్యక్తి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకోవడంతో దుమారం చెలరేగింది. ఆ వెంటనే బీజేపీ నాయకులు బాధిత కుటుంబాన్ని పరామర్శించి, కాంగ్రెస్? నాయకుల బెదిరింపుల వల్లే మహదేవప్ప చనిపోయారని ఆరోపణలు చేశారు. కేంద్రమంత్రులు బండి సంజయ్, కిషన్ రెడ్డి, ఎంపీ డీకే అరుణ, బీజేపీ చీఫ్ రామచందర్?రావు దీనిని కాంగ్రెస్ చేసిన హత్యనే అని ఆరోపించారు. ఆ వెంటనే పరిస్థితిని గమనించిన ఎన్నికల అధికారులు వార్డులో ఎన్నికను వాయిదా వేశారు. దీంతో మక్తల్?లో మున్సిపల్ ఎన్నికలు రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. ఈ నేపథ్యంలో 6వ వార్డు ఎన్నికలు ఎప్పుడు నిర్వహిస్తారు? అసలు ఛైర్మన్, వైస్‌ఛైర్మన్ ఎన్నిక ఈ నెల 16వ తేదీన ఉంటుందా? ఉండదా? అనే విషయాలు ప్రస్తుతం ఆసక్తికరంగా మారాయి. మక్తల్ 6వ వార్డు తప్ప బుధవారం మిగతా 15 చోట్ల ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. స్టేట్? ఎలక్షన్? కమిషనర్? నిబంధనల ప్రకారం బుధవారం 15 వార్డులకు నిర్వహించిన ఎన్నికలకు సంబంధించి ఓట్ల లెక్కింపు ప్రక్రియ సాధారణంగానే ఈ నెల 13న కొనసాగనుంది. లెక్కింపు అనంతరం ప్రధాన రాజకీయ పార్టీల బలబలాలు బయటపడనున్నాయి. ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలను దృష్టిలో ఉంచుకొని, ఫలితాల రోజు అంటే ఫిబ్రవరి 13న మూడు అంచెలతో పోలీసుల భద్రత మరింత కట్టుదిట్టంగా, పటిష్ఠంగా ఏర్పాటు చేస్తున్నారని సమాచారం. 6వ వార్డు ఎన్నిక, ఫలితం మున్సిపల్ ఛైర్మన్ ఎన్నికలో కీలకం అయితే చందాపూర్, తిరుమలాపూర్ గ్రామ ఓటర్లతో పాటు బరిలో నిలిచే అభ్యర్థుల ఖర్చు అమాంతం రెట్టింపు అయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. మరోవైపు ఎక్స్ అఫీషియో ఓటర్ల (ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు) నమోదు, ఛైర్మన్, వైస్ ఛైర్మన్‌ల ఎంపిక ఇంతకు ముందు ప్రకటించిన తేదీల ప్రకారం జరుగుతాయా? లేదా అని అన్ని పార్టీల రాజకీయ నాయకుల్లో సందేహం నెలకొంది. మక్తల్?లో మరణించిన ఘటనపై మంత్రి వాకిటి శ్రీహరి మరోసారి స్పందించారు. 6వ వార్డు బీజేపీ అభ్యర్థి మృతితో తనకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. మహదేవప్పకు తానెప్పుడూ ఫోన్ చేయలేదని, ఏమైనా సందేహం ఉంటే కాల్ డేటా కూడా పరిశీలించాలని కోరారు. తనపై వస్తున్న ఆరోపణలు రుజువైతే దేనికైనా సిద్ధమని ఆయన తేల్చి చెప్పారు. పోస్ట్‌మార్టమ్ రిపోర్ట్ తర్వాత అసలు కారణాలు తెలుస్తాయన్న మంత్రి, ఎన్నికల భయంతో మహదేవప్ప చనిపోయారని కుటుంబసభ్యుల అభిప్రాయంగా తెలిసిందని, అది కూడా పూర్తిగా నివృత్తి కావాలని చెప్పారు.

## నాలుగేళ్ల మోడీ విదేశీ ఖర్చు రూ. 462.58కోట్లు

➢ మొదటి పేజీ తరువాయి

ఫ్రాన్స్‌లు తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. జపాన్, ఫ్రాన్స్‌ల కోసం మొత్తం వ్యయంలో సుమారు 9శాతం ఖర్చు చేశారు. 2025లో ఫ్రాన్స్ సందర్శన అత్యంత ఖరీదైన పర్యటనగా నిలవనుంది. ప్రధాని మోడీ ఒక్కరే వెళ్లిన ఈ పర్యటన కోసం సుమారు 25.5కోట్లు ఖర్చు చేసినట్లు సమాచారం. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ యాక్షన్ సమ్మిట్‌లో పాల్గనడంతో పాటు మార్సెయిల్‌లో భారత రాయబార కార్యాలయాన్ని ప్రారంభించారు. 2023 జూన్‌లో అమెరికా పర్యటనకు రూ.22.8కోట్లు వ్యయం కాగా, 2021 సెప్టెంబర్‌లో అమెరికా సందర్శనకు రూ.19.6 కోట్లు ఖర్చు చేశారు. ఈసందర్శనల ఉద్దేశ్యం క్వాడ్ సదస్సు, ఐక్యరాజ్యసమితిలో ప్రసంగించడం. అమెరికా, యుఎఇ, జపాన్‌లలో ఒక్కో దేశాన్ని నాలుగు సార్లు సందర్శించారు. ఫ్రాన్స్‌ను మూడు సార్లు, బ్రిటన్, రష్యా, బ్రెజిల్, దక్షిణాఫ్రికాల్లో ఒక్కోదేశాన్ని రెండు సార్లు సందర్శించారు. దౌత్య సంబంధాల బలోపేతం కోసం ఈ పర్యటనలు చేసినట్లు ప్రధాని మోడీ పేర్కొన్నప్పటికీ.. దేశంలో ఓ వైపు ఇప్పటికీ ఆహారం, వసతి కోసం ఇబ్బందిపడుతుండటం గమనార్హం. ఈ సందర్శనల కోసం వినియోగించే ప్రభుత్వ వ్యయాన్ని ప్రజల సంక్షేమానికి, అభివృద్ధికోసం ఖర్చు చేయాలని పలువురు మేథావులు, నిపుణులు పేర్కొంటున్నారు. విదేశీ ప్రయాణాల కోసం అత్యధదిక వ్యయంపై ప్రతిపక్షాలు గతంలో ప్రశ్నలు లేవనెత్తిన సంగతి తెలిసిందే.

## రఫేల్ యుద్ధ విమానాల కొనుగోలుకు పచ్చజెండా

➢ మొదటి పేజీ తరువాయి

ఊతమిస్తుందని రక్షణశాఖ తెలిపింది. ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్థాన్‌కు వణుకు పుట్టించిన రఫేల్ యుద్ధ విమానాల కొనుగోలుకు డీఏసీ ఆమోదం తెలిపింది. మరికొన్ని రోజుల్లో ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మేక్రాన్ భారత్ పర్యటనకు రానున్న వేళ ఈ డీల్‌కు డీఏసీ అమోదం తెలిపింది. 'మేక్ ఇన్ ఇండియా'లో భాగంగా రఫేల్ విమానాలను భారత్‌లోనే తయారు చేసే విధంగా కేంద్రం ప్రయత్నాలు చేస్తోంది. విమానాల విడిభాగాల తయారీ కోసం రఫేల్ మాతృ సంస్థ డసో ఏవియేషన్‌తో భారత్ చర్చలు జరపనుంది. ఫ్రాన్స్‌తో ఈ ఒప్పందం కుదిరితే భారత వైమానిక దళంలో రఫేల్ యుద్ధ విమానాల సంఖ్య 150కు చేరుకుంటుంది. ప్రస్తుతం భారత వాయుసేన దగ్గర 36 రఫేల్ యుద్ధ విమానాలు ఉన్నాయి. కాంబాట్ క్షిపణుల ద్వారా సుదూర లక్ష్యాలను అత్యంత కచ్చితత్వంతో ఛేదించవచ్చని రక్షణశాఖ తెలిపింది. గగనతలంలో నిరంతరం నిఘా ఉంచేందుకు, ఇంటెలిజెన్స్ సమాచారం సేకరించేందుకు ఎయిర్‌షిప్ ఆధారిత హై ఆల్టిట్యూడ్ సూడో శాటిలైట్లు ఎంతో ఉపయోగపడతాయని వెల్లడించింది. స్వదేశీ పరిజ్ఞానంతో తయారుచేసిన విభవ్ యాంటీ- ట్యాంక్ మైన్లు శత్రువుల యుద్ధ ట్యాంకర్‌లను సులభంగా అడ్డుకుంటాయని పేర్కొంది. ప్రస్తుతం ఉన్న ౧-72 ట్యాంకులు, ఆర్మోర్డ్ రికవరీ వెహికల్స్, ఇన్‌ఫాంట్రీ కాంబాట్ వెహికల్స్‌లను పూర్తిగా మరమ్మతు చేసి, వాటి జీవితకాలాన్ని పెంచుతామని రక్షణశాఖ తెలిపింది. సముద్ర జలాల్లో జలాంతర్గాములను పసిగట్టడంలో పీ-8ఐ యాంటీ సబ్‌మెరైన్ వార్‌ఫేర్ యుద్ధవిమానం ప్రపంచంలోనే అత్యుత్తమైనదని రక్షణశాఖ స్పష్టం చేసింది. భారత నావిక దళానికి ఇది ఎంతో ఉపయోగపడుతుందని వివరించింది. నౌకాదళ అవసరాల కోసం 4 మెగావాట్ల సామర్థ్యం గల మెరైన్ గ్యాస్ టర్బైన్ ఆధారిత జనరేటర్లను స్వదేశీ పరిజ్ఞాతంతో తయారు చేయనున్నట్లు వెల్లడించింది. సముద్ర నిఘా సామర్థ్యాన్ని పెంచేందుకు డోర్నియర్ విమానాలకు ఎలక్ట్రో-ఆప్టికల్ లేదా ఇన్‌ఫ్రా-రెడ్ సిస్టమ్స్‌ను అమర్చనున్నట్లు రక్షణశాఖ తెలిపింది. రఫేల్ యుద్ధ విమానాల తయారీలో ప్రముఖ సంస్థ అయిన దసో ఏవియేషన్, భారత్‌కు చెందిన టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ లిమిటెడ్ మధ్య గతేడాది జూన్‌లో నాలుగు చారిత్రాత్మక ఉత్పత్తి బదిలీ ఒప్పందాలు జరిగాయి. ఈ ఒప్పందం ప్రకారం హైదరాబాద్‌లో ఒక అత్యాధునిక ఉత్పత్తి కేంద్రాన్ని ఏర్పాటు చేయబోతున్నారు. ఈ తయారీ కేంద్రంలో రఫేల్ యుద్ధ విమానానికి సంబంధించిన కీలకమైన నిర్మాణ భాగాలను ఇక్కడే తయారు చేస్తారు. ఇక్కడి నుంచి మొదటి ఫ్యూజ్‌లేజ్ విభాగాలు 2028 నాటికి బయటకు వస్తాయని చెబుతున్నారు.

## నాపై కేసులు పెట్టినా వెనక్కి తగ్గను

➢ మొదటి పేజీ తరువాయి

రాజీ పడనివ్వం. నిన్న(బుధవారం) నేను పార్లమెంటులో నిజం మాట్లాడాను. మీకు (ప్రభుత్వానికి) నచ్చకపోతే అది వేరే విషయం. దేశం సత్యాన్ని అర్థం చేసుకోగలదు. నేను రైతులపక్షాన నిలబడతాను. అస్సలు వెనక్కి తగ్గను. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, పార్టీ, నేను రైతులకు అండగా ఉంటాం. వారిని అన్యాయం జరగనివ్వమని అన్నారు. రైతులే దేశానికి పునాది అని రాహుల్ గాంధీ తెలిపారు. అమెరికాతో ఒప్పందం కుదుర్చుకోవడం ద్వారా ప్రధాని మోదీ దేశంలోని పత్తి, సోయాబీన్స్, యాపిల్, పండ్ల రైతులను అమ్మేశారని ఆరోపించారు. కొన్నేళ్లుగా విదేశీయులు దేశ వ్యవసాయ మార్కెట్‌ను స్వాధీనం చేసుకోవడానికి ప్రయత్నిస్తున్నారని, వారికి నరేంద్ర మోదీ ఈ ట్రేడ్ డీల్ ద్వారా ద్వారాలు తెరిచారని మండిపడ్డారు. ఇది నిజమని, ఈ విషయం మోదీకి కూడా తెలుసని విమర్శించారు. మోదీ తన మిత్రులైన అదానీ, అంబానీ, విదేశీ శక్తుల కోసం మొత్తం దేశ వ్యవసాయ మార్కెట్‌కు తలుపులు తెరుస్తారని ఆరోపించారు. మోదీ రైతు వ్యతిరేకి అని ఈ విషయం యావత్ దేశానికి, అన్నదాతలకు తెలుసని పేర్కొన్నారు. విదేశీ వ్యవసాయ ఉత్పత్తులకు భారత మార్కెట్ ద్వారాలు తెరవడం దేశ ఆహార భద్రత, రైతుల జీవనోపాధిపై చేసిన ప్రత్యక్ష దాడిగా రాహుల్ అభివర్ణించారు. పత్తి, సోయాబీన్స్, జొన్నలు, పండ్ల రైతులు ఇప్పటికే ప్రమాదంలో ఉన్నారన్నారు. దేశంలోని 99.5 శాతం మంది పేద, సన్నకారు రైతులే ఉన్నారని వెల్లడించారు. వారు పండించే పంటలకు మద్దతు ధర ఉండదని, సబ్సిడీలు కూడా అందవని పేర్కొన్నారు. ఈ క్రమంలో దేశ రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని చెప్పారు. అమెరికాలో వ్యవసాయం యంత్రాలను ఉపయోగించి చేస్తారని, వారికి ప్రభుత్వం భారీ సబ్సిడీలను అందిస్తుందన్నారు.

## ఎర్రకోట దాడి వెనుక జైషే హస్తం..

వ్యక్తం చేసినట్లు సమాచారం. పాకిస్థాన్ వాదన ఎలా ఉన్నప్పటికీ, జైషే మహమ్మద్ ఇప్పటికీ చురుకుగా కార్యకలాపాలు సాగిస్తోందని, అంతర్జాతీయ భద్రతకు ముప్పుగా పరిణమించిందని ఈ నివేదిక స్పష్టం చేస్తోంది.

## రాబోయే పదిన్నరేళ్ల పాటు నేనే సిఎం

➢ మొదటి పేజీ తరువాయి

కూడా సీబీఐకి ఇస్తామని రేవంత్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్‌కు రాజకీయ ప్రత్యర్థులే తప్ప శత్రువులు లేరని రేవంత్ రెడ్డి చెప్పారు. కాళేశ్వరంపై సీబీఐ దర్యాప్తు కోరుతూ లేఖరాసి 6 నెలవుతుందని, కేంద్రం ఇంతవరకు ఎందుకు నిర్ణయం తీసుకోలేదని రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. విద్యుత్? కొనుగోలు వ్యవహారం కేసును త్వరలోనే సీబీఐకి ఇస్తామని ఆయన వెల్లడించారు. రాబోయే పదిన్నరేళ్ల పాటు తానే ముఖ్యమంత్రిగా కొనసాగుతానని, తనకు రాష్ట్రంలో ఎవరూ పోటీ లేరని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీలోనే కాకుండా, ప్రతిపక్షాల్లో కూడా తనకు పోటీ ఇచ్చే నాయకుడు లేడని స్పష్టం చేశారు. ఈ వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర చర్చకు దారితీశాయి. బీఆర్ఎస్ నేతల విమర్శలపై స్పందిస్తూ, తనను విమర్శించిన వారికే తాను సమాధానం ఇస్తున్నానని, ఎవరిపైనా వ్యక్తిగత కక్ష సాధించడం లేదని అన్నారు. "కేసీఆర్‌ను జైల్లో పెట్టాలనుకుంటే ఎప్పుడో పెట్టేవాడిని. కానీ, ఆయన ఫామ్‌హౌస్‌కే పరిమితమై స్వీయ శిక్ష విధించుకున్నారు. అలాంటి వ్యక్తిని జైల్లో వేయాల్సిన అవసరం నాకు లేదు" అని రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఫార్మా సిటీ కేసులో మనీ లాండరింగ్ ఆరోపణలు ఉన్నప్పటికీ కేటీఆర్‌ను ఈడీ ఎందుకు విచారించడం లేదని ఆయన ప్రశ్నించారు. సింగరేణి బొగ్గు గనుల కేటాయింపు వివాదంపై రాబోయే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో పూర్తి వివరాలతో చర్చిస్తామని సీఎం తెలిపారు. కేంద్ర బొగ్గు శాఖ మంత్రిగా కిషన్ రెడ్డి ఈ వ్యవహారంలో వాస్తవాలను బయటపెట్టాలని డిమాండ్ చేశారు. ఇక కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతిపై సీబీఐ విచారణ కోరుతూ కేంద్రానికి లేఖ రాసినా ఇప్పటివరకు ఎలాంటి స్పందన రాలేదని అన్నారు.

## ఎన్ని కార్పోరేషన్‌లు అయినా ఎగిరేది గులాబీ జెండాయే

అనుచరులతో కలిసి గురువారం బీఆర్ఎస్‌లో చేరారు. తెలంగాణ భవన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలోకేటీఆర్ వారికి గులాబీ కండువా కప్పి పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపారు. ఎమ్మెల్యేలు పోయినా.. పార్టీ వెన్నెముక కార్యకర్తలేనన్నారు. శేరిలింగంపల్లి ఎమ్మెల్యే పార్టీని వీడినా, కార్యకర్తలు మాత్రం చెక్కుచెదరకుండా కేసీఆర్ నాయకత్వంలోనే ఉన్నారని ప్రశంసించారు. మొత్తం హైదరాబాద్‌లోనే శేరిలింగంపల్లి నియోజకవర్గం పార్టీకి నంబర్ వన్ కోటగా నిలిచింది. స్వార్థ ప్రయోజనాల కోసం కొందరు వెళ్లినా, బంగారం వంటి కొత్త నాయకులు వందల సంఖ్యలో పార్టీలో చేరుతున్నారు. శేరిలింగంపల్లిలోని 24 డివిజన్లలో క్లీన్ స్వీప్ చేసే సత్తా మనకుందని కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అబద్ధపు హామీలతో అరిచేతుల వైకుంఠం చూపి అధికారం దక్కించుకుందని కేటీఆర్ విమర్శించారు. మరోవైపు బీజేపీ 12 ఏళ్లుగా తెలంగాణకు 12 పైసల పని కూడా చేయలేదని, అది 'పూజకు పనికిరాని పువ్వు' అని ఎద్దేవా చేశారు. 'వెట్టి పనికైనా, మట్టి పనికైనా మనోడే ఉండాలి' అన్న నానుడిని గుర్తు చేస్తూ, తెలంగాణకు కేసీఆర్ నాయకత్వమే శ్రీరామరక్ష అని కేటీఆర్ పేర్కొన్నారు. నగరంలో శాంతిభద్రతలు అదుపు తప్పాయని కాంగ్రెస్ పాలనలో హైదరాబాద్ ప్రతిష్ట దెబ్బతింటోందని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. పట్టపగలే సుల్తాన్ బజార్ ఎస్‌బీఐ బ్రాంచ్‌లో దోపిడీలు, చందానగర్‌లో జ్యువెలరీ షాపులపై దాడులు, హత్యలు జరుగుతున్నాయని మండిపడ్డారు. రాష్ట్రంలో వ్యాపారాలు, వాణిజ్య సంస్థలు కుదేలయ్యాయని, కొత్త కొలువులు రాకపోగా ఉన్నవి పోయే పరిస్థితి ఏర్పడిందని విమర్శించారు. త్వరలో రాబోయే కార్పొరేషన్ ఎన్నికల కోసం డివిజన్ల వారీగా సమావేశాలు నిర్వహించి పార్టీని మరింత పటిష్టం చేస్తామన్నారు కేటీఆర్. ఎమ్మెల్యే లేదని భయపడకండి, మీకు అండగా నేను, తలసాని శ్రీనివాస్ యాదవ్, అరికెపూడి, కృష్ణారావు ఉంటాం. ఏ అవసరమొచ్చినా మేము అందుబాటులో ఉంటామని కేటీఆర్ హామీ ఇచ్చారు.

## కేంద్రంపై భగ్గుమన్న కార్మిక లోకం

- సార్వత్రిక సమ్మె సక్సెస్.. హైదరాబాద్, పలు జిల్లా కేంద్రాల్లో భారీ ర్యాలీలు
- 4 లేబర్ కోడ్‌ల రద్దుకు డిమాండ్
- సింగరేణిలో నిలిచిన బొగ్గు ఉత్పత్తి
- కార్మికుల హక్కులను తాకట్టు పెడుతున్న కేంద్రం: టీపీసీసీ చీఫ్

హైదరాబాద్,ఫిబ్రవరి12 కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ గురువారం చేపట్టిన సార్వత్రిక సమ్మె విజయవంతమైంది. కార్మిక వర్గాన్ని కట్టుబానిసగా మార్చేందుకు కేంద్రం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ కార్మికులు కదంతొక్కారు. రాష్ట్రవ్యాప్తంగా భారీ ర్యాలీలు నిర్వహించారు. హైదరాబాద్ ర్యాలీలో కార్మికులు, రైతులు, కూలీలు, ఉద్యోగులు చేతులకు సంకెళ్లు వేసుకుని నిరసన తెలిపారు. కార్మికుల సమ్మెతో సింగరేణిలో బొగ్గు ఉత్పత్తి నిలిచిపోయింది. సుమారు లక్ష టన్నుల బొగ్గు ఉత్పత్తికి విఘాతం ఏర్పడింది. సింగరేణి కార్మిక వర్గం ఒక రోజు వేతనాలు సుమారు రూ.10 కోట్లు నష్టపోయింది. సింగరేణివ్యాప్తంగా కార్మికులు గనుల వద్ద, రహదారులపై నిరసన తెలిపారు. ఖమ్మం, వరంగల్, హనుమకొండ, భూపాలపల్లి జిల్లాల్లోనూ కార్మికులు భారీ ప్రదర్శనలు నిర్వహించారు. కార్మికుల సమ్మెకు వామపక్షాలతో పాటు కాంగ్రెస్, బీఆర్ఎస్, టీడీపీ తదితర పార్టీలు మద్దతు తెలిపాయి. సికింద్రాబాద్‌లో దూర ప్రాంతాల నుంచి రైల్వే స్టేషన్ వైపు వచ్చే ఆటోలను నిరసనకారులు దారి మధ్యలోనే ఆపేసి ప్రయాణికులను దింపేశారు. హైదరాబాద్‌తో పాటు చాలాచోట్ల పారిశుద్ధ కార్మికులు సమ్మెలో పాల్గొనడంతో రోడ్లపై ఎక్కడికక్కడ చెత్తకుప్పలు, వ్యర్థాలు పేరుకుపోయాయి. ముఖ్యంగా కూకట్‌పల్లి జోన్‌లో పారిశుధ్య కార్మికుల సమ్మె ప్రభావం స్పష్టంగా కనిపించింది. కార్మికుల హక్కులను హరించే లేబర్ కోడ్‌లతో పాటు విద్యుత్, విత్తన సవరణ బిల్లులు, జీరాంజీ చట్టాన్ని ఉపసంహరించుకోవాలని కార్మిక సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. అనేక సంవత్సరాలు కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను మోదీ ప్రభుత్వం రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్‌లు తేవడం ద్వారా కోట్లాది మంది కార్మికుల శ్రమను కార్పొరేట్లకు దోచిపెడుతోందని ఆరోపించారు. మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నీరుగార్చి దేశంలో 33 కోట్ల మంది రెక్కాడితే కానీ డొక్కాడని వ్యవసాయ కూలీల నోటి కాడి బుక్క లాగేసుకుందని మండిపడ్డారు. హైదరాబాద్‌లో ఇందిరా పార్కు ధర్నా చౌక్ వద్ద నిర్వహించిన బహిరంగ సభలో టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, వివిధ కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు. మహేశ్ గౌడ్ మాట్లాడుతూ కార్మికుల కష్టం, స్వేదంతోనే దేశం నిర్మాణమైందని, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పాశ్చాత్య దేశాల ముసుగులో కార్మికులు, కర్షకులకు అన్యాయం చేసేందుకు కుట్ర పన్నుతోందని ఆరోపించారు. నాలుగు లేబర్ కోడ్‌లు తీసుకొచ్చి కార్మిక చట్టాలను, కార్మికుల హక్కులను అంబానీ, అదానీ, విదేశీ సంస్థలకు తాకట్టు పెడుతోందన్నారు. దేశీయ పరిశ్రమలు, చిన్న, మధ్య తరహా వ్యాపారాలు, రైతులు, కార్మికుల ప్రయోజనాలను ఫణంగా పెట్టేలా ఎలాంటి వాణిజ్య ఒప్పందం ఉండకూడదని పేర్కొన్నారు. ఇండియా-అమెరికా వాణిజ్య ఒప్పందం అమలులోకి వస్తే మన దేశ వ్యవసాయ రంగం తీవ్రంగా నష్టపోతుందని, మన రైతుల ఉత్పత్తులకు కనీస మద్దతు ధర దక్కదని ఆందోళన వ్యక్తం చేశారు.

# పీడీఎస్ బియ్యం నాణ్యతపై కేంద్రాన్ని నిలదీసిన వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య

జనగామ జిల్లా/ రఘునాథపల్లి /(అక్షరం న్యూస్ )ఫిబ్రవరి 11 :

తెలంగాణలో ప్రజా పంపిణీ వ్యవస్థ (పీడీఎస్) ద్వారా పంపిణీ అవుతున్న బియ్యం నాణ్యతపై లోక్‌సభలో వరంగల్ ఎంపీ డా. కడియం కావ్యకేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. గత మూడేళ్లుగా పీడీఎస్ బియ్యం నాణ్యతపై ఫిర్యాదుల పరిస్థితి ఏమిటి? కేంద్ర సంస్థలు, ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎఫ్‌సీఐ) నిర్వహించిన తనిఖీల వివరాలేమిటి? నాణ్యతలో లోపాలు తలెత్తితే తీసుకున్న చర్యలేమిటి? సరఫరా వ్యవస్థ పర్యవేక్షణ, పారదర్శకత కోసం చేపట్టిన చర్యలేమిటి? అంటూ కేంద్రం ప్రబుత్వన్ని ఎంపీ డాక్టర్ కడియం కావ్య సమగ్రంగా వివరణ కోరారు. స్పందించిన కేంద్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహార, ప్రజా పంపిణీ శాఖ మంత్రి ప్రహ్లాద్ వెంకటేష్ జోషి తెలంగాణలో పీడీఎస్ బియ్యం నాణ్యతపై గత మూడేళ్లు, ప్రస్తుత సంవత్సరంలో ఒక్క ఫిర్యాదూ అందలేదని



లోక్‌సభలో స్పష్టం చేశారు. తెలంగాణ డీసీపీ రాష్ట్రం కావడంతో, రాష్ట్ర ప్రభుత్వమే 100 శాతం నాణ్యత తనిఖీలు నిర్వహించి ధాన్యాలను కొనుగోలు చేసి, నిల్వ చేసి, కేంద్ర ప్రమాణాల ప్రకారం పీడీఎస్ ద్వారా పంపిణీ చేస్తోందని కేంద్ర మంత్రి వివరించారు. ఎఫ్‌సీఐ--రాష్ట్ర ప్రభుత్వ సంయుక్త బృందాలు నిల్వ కేంద్రాల్లో నిర్వహించిన తనిఖీల్లో 2022--23లో 542, 2023--24లో 380, 2024--25లో 482, 2025--26లో (జనవరి వరకు) 268 తనిఖీలు జరిగాయని తెలిపారు. ఏ దశలోనూ మానవ వినియోగానికి అనర్హమైన ధాన్యం గుర్తించలేదన్నారు.పీడీఎస్ వ్యవస్థలో నాణ్యత, పారదర్శకత పెంచేందుకు విజిలెన్స్ కమిటీలు, ఈ--పాస్ యంత్రాలు, ఆధార్ ఆధారిత పంపిణీ, ఆన్‌లైన్ ఫిర్యాదు పరిష్కార వ్యవస్థ, 'మేరా రేషన్' యాప్ అమల్లో ఉన్నాయని కేంద్రం వెల్లడించింది. .వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య లేవనెత్తిన ప్రశ్నతో పీడీఎస్ వ్యవస్థపై పార్లమెంట్ దృష్టి కేంద్రీకృతమైందని రాజకీయ వర్గాలు పేర్కొంటున్నాయి.

# దేశవ్యాప్త సమ్మె విజయానికి కార్మిక వర్గానికి విప్లవ జేజేలు

- **సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ర్యాలీ**

జ్యోతి నగర్ ఎన్టిపిసి ఫిబ్రవరి 12 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

జాతీయ కార్మిక సంఘాల కూటమి ఇచ్చిన పిలుపుమేరకు గురువారం దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేసిన సంఘటిత--అసంఘటిత కార్మిక వర్గానికి సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక విప్లవ జేజేలు తెలియజేసింది.ఈ సందర్భంగా ప్రచార కార్యక్రమంలో భాగంగా గోదావరి లోయ బొగ్గు గనుల్లోని గని ప్రాంతాల్లో ర్యాలీ నిర్వహించారు. రెండో ఇంక్లైన్, వన్ ఇంక్లైన్, సీహెచ్‌పీ విభాగాలు, చౌరస్తా, ఐదో ఇంక్లైన్ తదితర ప్రాంతాల్లో కార్మిక నాయకులు ర్యాలీగా తిరుగుతూ కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసించారు.ఈ కార్యక్రమంలో హెచ్‌ఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్, తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి మిట్టపల్లి కుమార్, శ్రామిక శక్తి గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి.రాములు, గోదావరి లోయ బొగ్గు గని కార్మిక యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కె.విశ్వనాథ్, తమిళనాడు నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కె.నిమ్మకాయల ఏడుకొండలు, సింగరేణి గని కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు అంబాల మహేందర్ తదితరులు పాల్గొన్నారు.నాయకులు మాట్లాడుతూ...కేంద్రంలోని బీజేపీ మోదీ ప్రభుత్వం




తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడులను వెంటనే రద్దు చేయాలని, విదేశీ--కార్పొరేట్ పెట్టుబడులకు అనుకూలంగా కార్మిక చట్టాలను మార్చే ప్రమాదకర నిర్ణయాలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజా, రైతు, కార్మిక వ్యతిరేక విధానాలను వెనక్కు తీసుకోవాలని కోరారు.కేరళ, ఢిల్లీ, పశ్చిమ బెంగాల్, తమిళనాడు రాష్ట్రాల మాదిరిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా నాలుగు లేబర్ కోడులను అమలు చేయబోమని అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు సింగరేణిని కాపాడతామని ఇచ్చిన హామీలను తెలంగాణ ప్రభుత్వం అమలు చేయాలని కోరారు.సింగరేణిని ప్రభుత్వ రంగ పరిశ్రమగా పరిరక్షించాలని, ఓపెన్‌కాస్ట్ ప్రాజెక్టులను రద్దు చేసి కొత్త భూగర్భ గనులు ఏర్పాటు చేయాలని, డిపెండెంట్ ఉద్యోగాలు కొనసాగించాలని, కార్మికులపై పని భారాన్ని తగ్గించాలని, పెండింగ్ కార్మిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.నాలుగు లేబర్ కోడులు పూర్తిగా రద్దయ్యే వరకు, 29 కార్మిక చట్టాలు పునరుద్ధరించే వరకు కార్మిక వర్గం ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఐక్య ఉద్యమాల ద్వారానే కార్మిక, ప్రజా, రైతు సమస్యలు పరిష్కారమవుతాయని నాయకులు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో సింగరేణి గోదావరి లోయ బొగ్గు కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.రాయమల్లు, హెచ్‌ఎంఎస్ నాయకులు జి.కిరణ్, క్రాంతి, సతీష్, కొమురయ్య, రామ్మోహన్ రావు, చందర్, శ్రీనివాస్, కుమార్, రాజేష్, తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం నాయకులు ఎం.ఏ.బేగ్, తమిళనాడు నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ నాయకులు పి.రాజనర్సు, కె.శ్రీనివాస్, గోదావరి లోయ బొగ్గు గని కార్మిక యూనియన్ నాయకులు సిహెచ్.ఐలయ్యతో పాటు పెద్ద సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

# నేడు ఓట్ల లెక్కింపు... గోదావరిఖని డిగ్రీ కాలేజీలో అన్ని ఏర్పాట్లు

జ్యోతి నగర్ ఎన్టిపిసి ఫిబ్రవరి 12 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

ఫిబ్రవరి 13 న ఓట్ల లెక్కింవు నిర్వహించేందుకు గోదావరి ఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అన్ని ఏర్పాట్లు పూర్తిచేయడం జరిగిందని అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ), రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణ శ్రీ అన్నారు. ఈ ఓట్ల లెక్కింపు ప్రక్రియలో పాలు పంచుకునే సిబ్బంది , ఆర్ ఓ లు , ఎ ఆర్ ఓ లకు రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో గురువారం శిక్షణా కార్యక్రమం నిర్వహించారు . ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ లెక్కింపు ప్రక్రియలో పాలుపంచుకునే సిబ్బంది ఉదయం 6.00 గంటలకే






కౌంటింగ్ సెంటర్ లో రిపోర్ట్ చేయాలని అన్నారు. ఉదయం 8.00 కు పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు ఆ తరువాత అన్ని డివిజన్లకు సంబంధించి ఏక కాలంలో బ్యాలెట్ బాక్సులలో పోలైన ఓట్ల లెక్కింపు జరుగుతుందని అన్నారు. వెయ్యి ఓట్లకు ఒక రౌండ్ చొప్పున దాదాపు మూడు రౌండ్ లలో లెక్కింపు పూర్తవుతుందని అన్నారు. కౌంటింగ్ సూపర్ వైజర్ గా , కౌంటింగ్ అసిస్టెంట్లుగా 180 మందిని ప్రత్యేకంగా నియమించడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో శిక్షకులు కె. శ్రీనివాస్ , జె. శ్రీనివాస్ తో పాటు నగర పాలక సంస్థ ఎ సి పి శ్రీ హరి , టి పి ఎస్ నవీన్ , డి . ఇ . శాంతి స్వరూప్ తదితరులు పాల్గొన్నారు.

# గాయత్రి కళాశాలలో టాస్క్ మహేంద్ర ప్రైడ్ క్లాస్ రూమ్ తరగతులు

పెద్దపల్లి టౌన్ ఫిబ్రవరి 12 అక్షరం న్యూస్

పెద్దపల్లి జిల్లాలోని గాయత్రి డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో టాస్క్ మహేంద్ర ప్రైడ్ క్లాస్ రూమ్ తరగతులు ప్రారంభం కావడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్, పెద్దపల్లి టాస్క్ రీజనల్ ఇన్చార్జ్ డాక్టర్ కౌసల్య, మరియు టాస్క్ సాఫ్ట్ స్కిల్స్ ట్రైనర్ భవాని పాల్గొనడం జరిగింది. కళాశాల చైర్మన్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మా కళాశాలలో విద్యార్థులకు డిగ్రీ విద్యతో పాటు విద్యార్థులలో వివిధ రకాల నైపుణ్యాలు పెంపొందించడానికి టాస్క్ ప్రోగ్రాం ఏర్పాటు చేయడం జరుగుతుందని, సాఫ్ట్వేర్ జాబ్స్ ఇంజనీరింగ్ చేసిన విద్యార్థులకే వస్తాయి అనేది ఒక అపోహ డిగ్రీ చదివిన విద్యార్థులు రూరల్ బ్యాక్ గ్రౌండ్ కలిగిన విద్యార్థులు మా కళాశాలలో ఎంతో మంది విద్యార్థులు వివిధ రకాలైన ఎం ఎన్ సి కంపెనీలో ఉద్యోగాలు సాధించారని డిగ్రీ విద్యతో పాటు అనేక కాంపిటీటివ్ ఉద్యోగాలు సాధించడానికి టాస్క్ చాలా ఉపయోగపడుతుంది తెలియజేశారు. పెద్దపల్లి టాస్క్ రీజినల్ ఇంచార్జ్ డాక్టర్ పి కౌసల్య విద్యార్థులు టాస్క్ లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని చిన్న కళాశాలలో డిగ్రీ చదువుతున్న ఎంతోమంది ఉద్యోగాలు సాధించారని, టాస్క్ లో కమ్యూనికేషన్ సాఫ్ట్ స్కిల్స్, అర్థమెటిక్ రీజనింగ్,




ఇంటర్వ్యూ స్కిల్స్, ఎంప్లాయిబిలిటీ స్కిల్స్ నేర్పించడం జరుగుతుందని సూచించారు. ఇందులో భాగంగా సాఫ్ట్ స్కిల్ ట్రైనర్ భవాని విద్యార్థులకు అయామ్ యూనిక్, ఇంగ్లీష్ లాంగ్వేజ్ ఫర్ కెరీర్, ఆర్ట్ ఆఫ్ స్పీకింగ్ అనే మూడు అంశాల పైన విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జే .రవీందర్, టాస్క్ ప్లేస్మెంట్ ఆఫీసర్ కే కుమార్ మరియు ఎం ఏ సమద్ ,శారద మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నేడు" ఆంగ్లం భాష అభివృద్ధి కోసం విన్నుతన ( సృజనాత్మక ) పోటీలు "

జ్యోతి నగర్ ఎన్టిపిసి ఫిబ్రవరి 12 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

భారతదేశ స్వాతంత్ర్య సమరయోధురాలు , ఆంగ్ల భాష కోవిదురాలు, కవయిత్రి. 'భారత కోకిల'సరోజిని నాయుడు జన్మదినమును ( ఫిబ్రవరి 13 ) పురస్కరించుకొని స్థానిక ఎన్ . టి.పి.సి. అన్నపూర్ణ కాలని, రామగుండం మండలం లోని ప్రాథమికోన్నత పాఠశాల దుర్గయ్యపల్లె ఆంగ్లం స్కూల్ అసిస్టెంట్ , ఇంగ్లీషు లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్" ఎల్టా " పెద్దపల్లి జిల్లా వ్యవస్థాపకులు గడ్డం జగదీశ్వర్ ఆధ్వర్యంలో ఈ నెల 13 వ తేదీన విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహిస్తున్నారు. ఆంగ్లం కమ్యూనికేటివ్ స్కిల్స్ డెవలప్మెంట్ కోసం ఆంగ్లం పాఠ్యాంశాల స్కిట్స్ ( చిన్న నాటికలు ) క్విజ్, పద్యాల పఠనం, స్పెల్ విజార్డ్, ఆంగ్లం టాలెంట్ టెస్ట్, సంభాషణలు, కథలు చెప్పడం , డ్రాయింగ్, భాషా క్రీడలు , వ్యాస రచన , ఉపన్యాసాలు , విద్యార్థులచే తయారుచేసిన టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ ప్రదర్శన, తదితర పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించనున్నట్లు జగదీశ్వర్ తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా విద్యాధికారి శ్రీమతి జి. శారద, ఏ.ఎం.ఓ. డాక్టర్ పి.ఎం. షేక్, ఎం.ఇ.ఓ. జి. మల్లేశం, స్కూల్ కాంప్లెక్ హెడ్మాస్టర్ జయరాజ్ హాజరయ్యి విజేతలకు బహుమతులు ప్రధానం చేయనున్నట్లు హెచ్ .ఎం. రేణుక, ఆంగ్లం స్కూల్ అసిస్టెంట్ గడ్డం జగదీశ్వర్ ఒక ప్రకటనలో తెలిపారు.

# 18న జాబ్ మేళా నిర్వహణ

- **జిల్లా ఉపాధి అధికారి ఎం.రాజశేఖర్**



పెద్దపల్లి , ప్రతినిధి ఫిబ్రవరి – 12 అక్షరం న్యూస్;

నెల 18న జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి ఎం.రాజశేఖర్ గురువారం ఒక ప్రక టనలో తెలిపారు.

జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకు టాటా మోటార్స్ ఒ హుండాయ్ కంపెనీల్లో 40 సేల్స్ ఎగ్జిక్యూటివ్ ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని, పెద్దపల్లి, రామగుండం, కరీంనగర్ ప్రాంతాల్లో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని, ఈ ఉద్యోగాల కొరకు విద్యార్హతలు ఐటిఐ, డిప్లమా, ఎలక్ట్రికల్, మెకానికల్, ఏదైనా డిగ్రీ అర్హత, వయస్సు 19 సంవత్సరాల నుండి 25 సంవత్సరాలు ఉన్న నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని, ఆసక్తి గలవారు ఫిబ్రవరి 18న బుధవారం రోజు ఉదయం 11 గంటల నుంచి సర్టిఫికేట్స్ జిరాక్స్ లతో నూతన కలెక్టర్ భవన సముదాయంలో, పెద్దకాల్వల పెద్దపల్లి మొదటి అంతస్థు రూమ్ నెంబర్. 233 వచ్చి తమ పేరు నమోదు చేసుకోవాలని, మరిన్ని వివరాలకు 8985336947, 8121262441 ఫోన్ నెంబర్ నందు సంప్రదించాలని జిల్లా ఉపాధికల్పనాధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# రేపు పెద్దపల్లి మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు

- **మదర్ తెరిసా కళాశాలలో కౌంటింగ్ కేంద్రాలను పరిశీలించిన కమిషనర్**




పెద్దపల్లి ప్రతినిధి ఫిబ్రవరి 12 అక్షరం న్యూస్;

పెద్దపల్లి మున్సిపాలిటీకి జరిగిన మున్సిపల్ 2వ సాధారణ ఎన్నికల కౌంటింగ్ ఏర్పాట్లను సహాయ ఎన్నికల అధికారి ఒ మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ గురువారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి 13-02-2026 (శుక్రవారం) ఉదయం 8 గంటల నుంచి ఓట్ల లెక్కింపు కార్యక్రమం ప్రారంభమవుతుందని తెలిపారు. ముందుగా 215 పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు, అనంతరం బ్యాలెట్ బాక్స్ ఓట్ల లెక్కింపు నిర్వహించనున్నట్లు చెప్పారు.మొత్తం 36 వార్డులకు గాను ఆరు కౌంటింగ్ హాళ్లలో, 36 టేబుళ్లతో ఓట్ల లెక్కింపు జరుగుతుందని తెలిపారు. ఈ ప్రక్రియలో మొత్తం 120 మంది సిబ్బంది పాల్గొంటారని పేర్కొన్నారు.పోటీ చేసిన ప్రతి అభ్యర్థి తమ ఎలక్షన్ ఏజెంట్, కౌంటింగ్ ఏజెంట్‌లు సంబంధిత రిటర్నింగ్ ఆఫీసర్ ద్వారా పొందిన గుర్తింపు కార్డు తప్పనిసరిగా వెంట ఉంచుకోవాలని, లేనియెడల కౌంటింగ్ కేంద్రంలోకి అనుమతి ఉండదని స్పష్టం చేశారు. కౌంటింగ్ కేంద్రం లోపలికి సెల్ ఫోన్లు, ఆహారం, నీరు తీసుకువెళ్లేందుకు అనుమతి లేదని తెలిపారు.మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో ఇప్పటివరకు సహకరించిన జిల్లా ఎన్నికల అధికారి ఒ జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీహర్ష, జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) అరుణశ్రీ, పోలీస్, రెవెన్యూ, ఎలక్ట్రిసిటీ, మెడికల్, ఫైర్ శాఖలు, ఎలక్ట్రానిక్ మరియు ప్రింట్ మీడియా ప్రతినిధులు, రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులు, ఝా మాస్టర్ ట్రైనర్ కృష్ణా రెడ్డి, మున్సిపల్ సిబ్బందికి కమిషనర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.కౌంటింగ్ వివరాలు:కౌంటింగ్ కేంద్రం: మదర్ థెరిస్సా ఇంజనీరింగ్ కాలేజ్కౌంటింగ్ హాళ్లు: 6టేబుళ్లు: 36కౌంటింగ్ సూపర్‌వైజర్లు: 40కౌంటింగ్ అసిస్టెంట్లు: 80ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ అధికారులు నరేష్, వినయ్, కిరణ్, మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ సతీష్, టి ఓ టి కృష్ణా రెడ్డి, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎన్ టి పి సి రామగుండంలో జాతీయ సమ్మె సక్సెస్...

- పాల్గొన్న కాంట్రాక్ట్ కార్మికులు
- నాలుగు లేబర్ కోడ్లు రద్దు చేయాలి! కనీస వేతనం 26వేలుగా నిర్ణయించాలి!:లి జేఏసీ నాయకులు

జ్యోతి నగర్ ఎన్టిపిసి ఫిబ్రవరి 12 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్






2026 ఫిబ్రవరి 12న జరుగుతున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో ఎన్టిపిసి రామగుండం లోని కాంట్రాక్టు కార్మికులు ఉదయం షిఫ్ట్ నుండి సమ్మె చేస్తున్నారు. ఎన్టిపిసిలో కాంట్రాక్ట్ కార్మిక జేపీసీ ఆధ్వర్యంలో సమ్మె సంపూర్ణంగా జరిగింది. సమ్మె సందర్భంగా ఎన్టిపిసి గేట్ నెంబర్ 2 నుండి మేడిపల్లి సెంటర్ వరకు సుమారు 500 మంది కార్మికులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను రద్దుచేసి తెచ్చిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని, కనీస వేతనం ?26,000 నిర్ణయించాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ నిలిపివేయాలని, ఎల్ఐసి లో 100% ఎఫ్.డి.ఐ లను వ్యతిరేకించాలని, శ్రమ శక్తి నీతి 2025 రద్దు చేయాలని, కనీస పెన్షన్ 9000 రూపాయలు ఉండాలని విద్యుత్ సవరణ చట్టం 2025 ను వెనక్కి తీసుకోవాలని, జాతీయ విత్తన బిల్లు 2025ను రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీలో భాగస్వాములైన ఐఎన్టీయూసీ నుంచి భూమల చందర్, జమీల్, ఏఐటియుసి నుంచి ఆర్ లక్ష్మణ్, సిఐటియు నుండి ఎండి యాకుబ్, గీట్ల లక్ష్మారెడ్డి, దండ రాఘవరెడ్డి, ఐఎఫ్టియు నుంచి చిలుక శంకర్, గుండు రాజయ్య, గోదావరి



యూనియన్ నుంచి కౌశిక్ హరి ఆ రాజమల్లు హెచ్ఎఫ్ మెస్ నుండి సిహెచ్ ఉపేందర్ టి యు సి ఐ నుంచి రాజేందర్ నాగభూషణం టిఎన్టియుసి నుంచి దామోదర్ రెడ్డి శ్రీనివాస్ బి ఆర్ టి యు నుంచి ఇజ్జగిరి భూమయ్య కెపి కె ఎం ఎస్ చింతల సత్యం, ఏడుకొండలు మరియు నాయకులు కాదాసి మల్లేష్, కుందార రాజ్ కుమార్, ఆడపు రమేష్, టి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# ర్యాలీలు,సభలు, సమావేశాలకు అనుమతి లేదు

- పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూలి
- కౌంటింగ్ కేంద్రాల వద్ద బందోబస్తు ఏర్పాట్ల పరిశీలన

జ్యోతి నగర్ ఎన్టిపిసి ఫిబ్రవరి 12 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి జోన్‌లో రామగుండం మున్సిపల్ కార్పొరేషన్,పెద్దపల్లి, సుల్తానాబాద్, మంథని మున్సిపాలిటీలు మరియు మంచిర్యాల జోన్‌లోని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్, క్యాతన్‌పల్లి, బెల్లంపల్లి,చెన్నూర్, లక్షెట్టిపేట మున్సిపాలిటీలలో జరిగిన మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు సందర్భంగా కౌంటింగ్ కేంద్రాల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, పారదర్శకంగా ఫలితాలు ప్రకటించేందుకు కఠినమైన మూడంచెల భద్రతా ఏర్పాట్లు చేసినట్లు రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు.ఈ సందర్భంగా గోదావరిఖని డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్‌లు,కౌంటింగ్ కేంద్రాలను పోలీస్ కమిషనర్ సందర్శించి బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు.ఓట్ల లెక్కింపు భద్రతలో భాగంగా కౌంటింగ్ కేంద్రాల లోపలి భాగం, బయటి ప్రాంగణం మరియు వెలుపలి ప్రధాన రహదారుల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.కౌంటింగ్ కేంద్రం చుట్టూ 100 మీటర్ల పరిధిలో మరియు వెలుపలి రహదారుల వద్ద బారికేడ్లు ఏర్పాటు చేసి, అనధికార వాహనాలు మరియు వ్యక్తులకు అనుమతి లేకుండా చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు.ప్రస్తుతం 144 సెక్షన్ అమలులో ఉన్నందున ప్రజలు గుంపులుగా చేరకుండా ఉండాలని సూచించారు.ప్రజలు మరియు రాజకీయ ప్రతినిధులు పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు.రిటర్నింగ్ అధికారి జారీ చేసిన ఫోటో గుర్తింపు కార్డును భద్రతా సిబ్బందికి చూపించిన వారికే కౌంటింగ్ కేంద్రంలోకి ప్రవేశం ఉంటుందని తెలిపారు.మొబైల్ ఫోన్లు,ఎలక్ట్రానిక్ పరికరాలు,లైటర్లు వంటి నిషేధిత వస్తువులను కౌంటింగ్ హాల్లలోకి తీసుకెళ్లేందుకు అనుమతి లేదన్నారు. ర్యాలీలు,సభలు, సమావేశాలకు అనుమతి లేదని, బాణాసంచా మరియు డీజేలను పూర్తిగా నిషేధించినట్లు స్పష్టం చేశారు.అధికారులు, పోలీసులు,ఏజెంట్లకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రశాంత వాతావరణంలో కౌంటింగ్ ప్రక్రియ జరిగేలా అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ నేపథ్యంలో ఏర్పాటు చేసిన భద్రతా బలగాలు: డీసీపీలు: 02అడిషనల్ డీసీపీ: 01 ఏసీపీలు: 07 సీఐలు: 33 ఎస్ఐలు: 96 ఏఎస్ఐలు / హెడ్ కానిస్టేబుళ్లు: 149కానిస్టేబుళ్లు: 518 హోంగార్డులు: 113స్పెషల్ పార్టీ, ఆర్మ్ సిబ్బంది: 158 మొత్తం సుమారు 1075 మంది పోలీస్ మరియు భద్రతా సిబ్బందితో కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు పోలీస్ కమిషనర్ తెలిపారు.






# రామగుండం మేయర్ పీఠం బీ.ఆర్.ఎస్ దే

- కార్పోరేషన్ లో బీ.ఆర్.ఎస్ హ్యాట్రిక్ విజయం సాధించబోతుంది
- కాంగ్రెస్ గుండాగిరికి రౌడీ పాలనకు ప్రజలు బుద్ధి చెప్పబోతున్నారు
- రామగుండం మాజీఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లాబీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులుకోరుకుంటి చందర్



జ్యోతి నగర్ ఎన్టిపిసి ఫిబ్రవరి 12 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రామగుండం మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలందరూ బీఆర్ఎస్ పార్టీ కేసీఆర్‌కి మద్దతుగా నిలిచారని మెజార్టీ స్థానాలను బీఆర్ఎస్ పార్టీ సాధించి మూడవ సారి రామగుండం మేయర్ పీఠంపై గులాబీ జెండా ఎగరవేస్తమని రామగుండం మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కోరుకంటి చందర్ అన్నారు.

గురువారం ఎన్టీపీసీ లో నిర్వహించిన విలేఖరుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ...

రామగుండం లో గుండా పాలన పోలీస్ పాలన సాగుతుందని ప్రజాస్వామ్య విలువలను కపాడేందుకు ప్రజలు స్వచ్ఛందంగా ఓటు వేశారన్నారు.రామగుండం నియోజకవర్గంలో గత రెండు సంవత్సరాల జరుగుతున్న కాంగ్రెస్ దుర్మార్గపు అరాచక పాలనకు ప్రజలుచరమగీతం పాడుతారన్నారు. మున్సిపల్ ఎన్నికల్లోకాంగ్రెస్ పార్టీకిప్రజలు బుద్ధి చెబుతారన్నారు.

బెదిరింపులతోఎన్ని ఇబ్బందులు పెట్టినా నామినేషన్లు విత్ డ్రా చేయించిన రామగుండం కార్పొరేషన్ బీ.ఆర్.ఎస్ పార్టీ అభ్యర్థులు మెక్కవోని ధైర్యం తో ఎన్నికల్లో కోట్లాడారన్నారు. ప్రజలందరూ బీఆర్ఎస్ పార్టీ పక్షాన నిలిచారన్నారు.

తొలి సీఎం కేసీఆర్

పరిపాలనలో ప్రతి ఇంటికి సంక్షేమ పథకం అందించడం జరిగిందన్నారు. సంక్షేమ సారథి కెసిఆర్ పాలన ప్రజలందరూ కోరుతున్నారన్నారు

రాబోవు కాలంలో తిరిగి కెసిఆర్ ముఖ్యమంత్రి కావడం ఖాయమని చెప్పారు. రామగుండం కార్పోరేషన్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసిన ప్రజలందరికి కృతజ్ఞతలు తెలిపారు.

ఈ విలేఖరుల సమావేశం లో నాయకులు మూల విజయ రెడ్డి గోపు అయులయ్య యాదవ్ నడిపల్లి అభిషేక్ రావు మూల విజయ రెడ్డి నారాయణదాసు మారుతి మురలీధర్ రావు తోపాటు బీ.ఆర్.ఎస్ పార్టీ అభ్యర్థులు పాల్గొన్నారు

## స్టాక్ మార్కెట్‌లకు షాకిచ్చిన ఐటీ.. భారీగా నష్టపోయిన సూచీలు



దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు భారీగా నష్టాలు మూటగట్టుకున్నాయి. ముఖ్యంగా ఐటీ షేర్లలో అమ్మకాలు సూచీలపై ఒత్తిడి పెంచాయి. అమెరికాలో జనవరి నెలకు సంబంధించి అంచనాల కంటే మెరుగైన జాబ్స్ డేటా (జీశీఎం ఱఖ్శు) రావడం మన మార్కెట్‌లపై ప్రతికూల ప్రభావం చూపింది. మెరుగైన జాబ్స్ డేటా వల్ల ఇప్పట్లో ఫెడ్ వడ్డీ రేట్లు (ఖీవస =ఫ్వం) తగ్గించకపోవచ్చన్న అంచనాలు సెంటిమెంట్‌ను దెబ్బకొట్టాయి. దానికితోడు ఐటీ షేర్లను ఏఐ భయాలు వెంటాడాయి. ఇటీవల వరుస లాభాల వేళ గరిష్ఠాల వద్ద మదుపర్లు లాభాల స్వీకరణకు దిగడమూ సూచీలపై ఒత్తిడి పెంచింది. ఐటీ స్టాక్స్‌ను ఆంథ్రోపిక్ భయాలు ఇంకా వెంటాడుతున్నాయి. దీనికితోడు అమెరికాలో వెలువడిన జాబ్స్ డేటా కూడా ఐటీ షేర్లపై ప్రభావం చూపింది. ఫెడ్ వడ్డీ రేట్లు తగ్గించకపోతే అమెరికన్ కంపెనీలు తమ ఖర్చులను తగ్గించుకుంటాయి. దాంతో మన ఐటీ కంపెనీలకు ఆర్డర్లు తగ్గుతాయి. ఈ నేపథ్యంలో నేడు ఇన్ఫోసిస్, టీసీఎస్, టెక్ మహీంద్రా, హెచ్‌సీఎల్, విప్రో వంటి ఐటీ కంపెనీల షేర్లు భారీ నష్టాలను చూశాయి. నిఫ్టీ ఐటీ ఇండెక్స్ దాదాపు 5 శాతం మేర పతనమైంది. బీఎస్ఈలో మదుపర్ల సంపదగా భావించే నమోదిత కంపెనీల మొత్తం విలువ దాదాపు రూ.3 లక్షల కోట్లు క్షీణించింది. సెన్సెక్స్ గురువారం ఉదయం 83,968.43 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 84,233.64) నష్టాలతో ప్రారంభమైంది. రోజంతా నష్టాల ఒరవడి కొనసాగింది. ఇంట్రాడేలో 83,516.67 వద్ద కనిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 558.72 పాయింట్ల నష్టంతో 83,674.92 వద్ద ముగిసింది. నిఫ్టీ 146.65 పాయింట్ల నష్టంతో 25,807.20 వద్ద స్థిరపడింది. డాలర్‌తో రూపాయి మారకం విలువ 90.61గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో టెక్ మహీంద్రా, ఇన్ఫోసిస్, టీసీఎస్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, మహీంద్రా అండ్ మహీంద్రా షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. బజాజ్ ఫైనాన్స్, ఐసీఐసీఐ బ్యాంక్, ట్రెంట్, బీఈఎల్, ఎస్‌బీఐ షేర్లు లాభపడ్డాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 69 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 5064 డాలర్ల వద్ద ట్రేడవుతున్నది.

## ఫుడ్ డెలివరీ రంగంలోకి ఫ్లిప్‌కార్ట్.. స్విగ్గీ, జొమాటో షేర్‌లు లాస్




వాల్‌మార్ట్ కు చెందిన ప్రముఖ ఇ-కామర్స్ సంస్థ ఫ్లిప్‌కార్ట్ మరో కొత్త రంగంలోకి అడుగుపెట్టేందుకు సిద్ధమైంది. ఇప్పటికే మినిట్స్ పేరుతో క్విక్ కామర్స్ విభాగంలోకి ఎంట్రీ ఇచ్చిన ఈ సంస్థ.. ఫుడ్ డెలివరీ విభాగంలోనూ సత్తా చాటేందుకు రెడీ అయ్యింది. ఫ్లిప్‌కార్ట్ ఫుడ్ డెలివరీ విభాగంలోకి ఎంట్రీ ఇస్తున్నదన్న వార్తల నేపథ్యంలో.. ఇప్పటికే ఈ రంగంలో హవా నడిపిస్తున్న స్విగ్గీ, జొమాటోల షేర్‌లు గురువారం నష్టపోయాయి. కాగా, ఈ ఏడాది మే-జూన్ నెలల మధ్య బెంగళూరులో ప్రయోగాత్మకంగా ఫుడ్ డెలివరీ సేవలను ప్రారంభించేందుకు ఫ్లిప్‌కార్ట్ సన్నాహాలు చేస్తున్నట్లు 'ఎకనామిక్ టైమ్స్' పత్రిక ఓ కథనాన్ని ప్రచురించింది. ఈ ఏడాది చివరినాటికి గానీ, వచ్చే ఏడాదికల్లా గానీ పూర్తిస్థాయిలో కార్యకలాపాలు ప్రారంభించేందుకు కంపెనీ ప్లాన్ చేస్తున్నట్లు పేర్కొంది. స్విగ్గీ, జొమాటో తరహాలో స్టాండ్ అలోన్ ప్లాట్‌ఫామ్‌ను నెలకొల్పాలా..? లేదా ప్రభుత్వ ఇ-కామర్స్ ప్లాట్‌ఫామ్ ఓఎన్‌డీసీలో బయ్యర్ సైడ్ అప్లికేషన్‌ను ఏర్పాటు చేయాలా..? అనే ఆప్షన్లను ప్రస్తుతం పరిశీలిస్తోందని విశ్వసనీయ వర్గాలు చెబుతున్నాయి. అయితే దీనిపై ఫ్లిప్‌కార్ట్ ఇంకా అధికారికంగా స్పందించలేదు. ప్రస్తుతం ఫుడ్ డెలివరీ విభాగంలో స్విగ్గీ, జొమాటోల హవా కొనసాగుతున్నది. ఈ రంగంలోకి రావడానికి కొన్ని కంపెనీలు ప్రయత్నించినా అవేవీ పెద్దగా సఫలం కాలేదు. ఈ నేపథ్యంలో వాల్‌మార్ట్ లాంటి పెద్ద సంస్థ అండ ఉన్న ఫ్లిప్‌కార్ట్ ఫుడ్ డెలివరీ రంగంలోకి ప్రవేశించబోతోందన్న వార్తలు.. స్విగ్గీ, జొమాటోల షేర్లపై ప్రభావం చూపాయి. జొమాటో మాతృసంస్థ ఎటర్నల్ షేరు విలువ 2 శాతం మేర పతనమై రూ.291.40 వద్ద కనిష్ఠాన్ని తాకింది. తర్వాత కోలుకుంది. స్విగ్గీ షేర్ విలువ కూడా ఓ దశలో 3 శాతానికి పైగా నష్టంతో రూ.328 వద్ద కనిష్ఠాన్ని తాకింది. తర్వాత కొద్దిగా పుంజుకుంది. గతంలో క్యాబ్ సర్వీస్ సంస్థ ర్యాపిడో కూడా ఫుడ్ డెలివరీ విభాగంలోకి అడుగుపెడుతోందన్న వార్తలు రావడంతో.. స్విగ్గీ, జొమాటోల షేర్లు అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొన్నాయి.

## కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు నశించాలి..!



రాయపోల్, ఫిబ్రవరి 12:

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను వెంటనే ఉపసంహరించు కోవాలని సీఐటీయూ మండల అధ్యక్షులు పొట్టెల స్వామి అన్నారు. గురువారం మండల కేంద్రం రాయపోల్ ఎంపీడీవో కార్యాలయం వద్ద ఆయన ఆధ్వర్యంలో సఫాయి కార్మికులు, అంగన్వాడీ టీచర్లు, ఆశావర్కర్లు, హమాలి కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై ఆగ్రహం వ్యక్తం చేశారు.కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ చేపట్టిన నిరసన కార్యక్రమంలో కార్మికులు ప్లకార్డులు పట్టుకుని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ మండల అధ్యక్షులు పొట్టెల స్వామి మాట్లాడుతూ లేబర్ కోడు విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. నూతన జాతీయ విత్తన చట్టాన్ని రద్దు చేయాలని, విద్యుత్ సవరణ బిల్లు -2025ను రద్దు చేయాలని ఆయన కేంద్రాన్ని కోరారు.అంగన్వాడీ, ఆశా, మధ్యాహ్న భోజన వీవోఏ, ఆర్పీలను కార్మికులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. తక్షణమే వీబీజీ రాం జీ చట్టాన్ని రద్దు చేయాలని, గ్రామ పంచాయతీ, మున్సిపల్ కార్మికులకు ఆదివారం, పండగలకు సెలవులు ప్రకటించాలని తెలిపారు. కనీస వేతనాలు అమలు చేయాలని, కార్మికుల హక్కులను పరిరక్షించే వరకు తమ పోరాటం కొనసాగుతుందని స్వామి పేర్కొన్నారు.


## హేతుబద్ధత లేకుండా జీహెచ్ఎంసీ విభజన.. తప్పులను సరిదిద్దుకోవాలని సీఎంకు లేఖ..!



గ్రేటర్ హైదరాబాద్ పరిధిని మూడు కార్పొరేషన్లుగా విభజించిన తీరుపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే సబితా ఇంద్రా రెడ్డి (ాఖఎఠ్ష్ఘు ×అఽతీఖు =వఽఽఎ) ఆగ్రహం వ్యక్తం చేశారు. హేతుబద్ధత లేకుండా, ప్రజా స్వామ్యానికి విరుద్ధంగా కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ఆమె ఖండించారు. జీహెచ్ఎంసీ విభజనతో నెలకొన్న గందరగోళంపై సబిత గురువారం సీఎం రేవంత్ రెడ్డికి లేఖ రాశారు.గ్రేటర్ హైదరాబాద్ పరిధిని మూడు కార్పొరేషన్లుగా విభజిస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి తప్పు పట్టారు. స్థానిక ప్రజా ప్రతినిధులతో ఎలాంటి సంప్రదింపులు జరపకుండా.. ఏకపక్షంగా నిర్ణయం తీసుకోవడాన్ని ఖండిస్తున్నామని ఆమె లేఖలో పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లాలోని రాజేంద్రనగర్, మహేశ్వరం, ఇబ్రహీంపట్నం నియోజకవర్గాల్లోని పట్టణ ప్రాంతాలను రెండు వేర్వేరు కార్పొరేషన్లలో కలపడం వెనుక ఉద్దేశం ఏంటి? అని సీఎం రేవంత్ రెడ్డిని సబిత ప్రశ్నించారు.గ్రేటర్ హైదరాబాద్ పరిధిని మూడు కార్పొరేషన్లుగా విభజించిన తీరుపై సీఎం రేవంత్ రెడ్డికి లేఖ రాసిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిగ్రేటర్ హైదరాబాద్ పరిధిని మూడు కార్పొరేషన్లుగా విభజిస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం హేతుబద్ధత లేకుండా, ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా...అలానే సైబరాబాద్‌కు దగ్గరగా ఉన్న బండ్లగూడ, రాజేంద్రనగర్, శంషాబాద్ వంటి ప్రాంతాలను హైదరాబాద్ కార్పొరేషన్‌లో కలపడం ఏంటి?, మల్కాజ్‌గిరి కార్పొరేషన్‌కు పక్కనే ఉన్న బడంగ్‌పేట్, తుక్కుగూడ, మీర్‌పేట్ వంటి ప్రాంతాలను హైదరాబాద్ కార్పొరేషన్‌లో కలపడం వెనక మతలబు ఏంటి? అని ఆమె కాంగ్రెస్ ధోరణిని ప్రశ్నించారు. రాజకీయ ప్రయోజనాల కోసం ప్రజలపై భారాన్ని మోపే నిర్ణయాలను విరమించుకోవాలని, ప్రభుత్వం తన తప్పును సరిదిద్దుకోవాలి అని సబితా రెడ్డి డిమాండ్ చేశారు.

## క్యాన్సర్ బాధిత జర్నలిస్ట్‌కు బీఆర్ఎస్ నేత భరోసా

- కేటీఆర్ చేతులమీదుగా రూ 50వేల ఆర్థిక సాయం



హైదరాబాద్, ఫిబ్రవరి 12:

కష్టాల్లో ఉన్న క్యాన్సర్ బాధిత జర్నలిస్ట్ ఖాజా కుటుంబానికి బీఆర్ఎస్ నేత భరోసానిచ్చారు. ఆయన దీనస్థితిని తెలుసుకున్న బీఆర్ఎస్‌వై రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాయల కార్తీక్ రూ.50వేలు సమకూర్చగా, గురువారం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తన నివాసంలో బాధిత కుటుంబానికి చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఖాజా ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న కేటీఆర్, ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.అధైర్యపడొద్దని, పార్టీపరంగా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఆర్థిక సాయం చేసిన కార్తీక్‌ను అభినందించారు. ఆపదలో అండగా నిలిచిన కేటీఆర్, కార్తీక్‌కు ఖాజా కుటుంబసభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఇందు లో తెలంగాణ ఉద్యమకారుడు సంగారెడ్డి ఉన్నారు.

## లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా ఆర్ఎఫ్
# సిఎల్ ఉద్యోగుల నల్ల బ్యాడ్జీలతో నిరసన ర్యాలీ

- ఫ్యాక్టరీ గేట్ ముందు ధర్నా
- నాలుగు లేబర్ కోడ్లు రద్దు చేయాలి! : సిఐటియు

జ్యోతి నగర్ ఎన్టిపిసి ఫిబ్రవరి 12 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

నాలుగు లేబర్ కోడ్లు రద్దు కోసం రామగుండం ఫర్టిలైజర్స్ ఽ కెమికల్స్ లిమిటెడ్ లో సిఐటియు అనుబంధ ఆర్ఎఫ్సిఎల్ కార్మిక్ సంఘం ఆధ్వర్యంలో గురువారం చేతులకు నల్ల జస్తీలు ధరించి సర్కిల్ సెంటర్ నుంచి ఫ్యాక్టరీ గేట్ వరకు




వందమంది పర్మినెంట్ ఉద్యోగులు ర్యాలీ నిర్వహించి, ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఆర్ ఎఫ్ సి ఎల్ కార్మిక్ సంఘం గౌరవ అధ్యక్షులు ఎ ముత్యం రావు, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎన్ బిక్షపతి, అధ్యక్షులు శివప్రకాష్ ప్రజాపతి, ప్రధాన కార్యదర్శి అభిషేక్ సింగ్ గారలు మాట్లాడుతూ, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్లను తీసుకువచ్చింది. దాని ద్వారా కార్మికులను కార్పొరేట్ శక్తులు, ప్రైవేట్ యాజమాన్యాలు, క్యాపిటలిస్టులకు బానిసలుగా మారుస్తూ 8 గంటల పని దినాన్ని 12 గంటలకు పెంచుతున్నది. ట్రేడ్ యూనియన్ పెట్టుకోలేని పరిస్థితులు కల్పిస్తుంది. మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసి,విబి జి రాం జీ పథకాన్ని తెచ్చి పేద ప్రజలకు పనులు దొరకకుండా చేసే ఈ




పథకం రద్దు చేయాలి. విద్యుత్ సవరణ చట్టం రద్దు చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ నిలిపివేయాలని తదితర డిమాండ్లతో పాటుగా ఆర్ ఎఫ్ సి ఎల్ యాజమాన్యం యూనియన్తో చర్చించిన స్థానిక సమస్యలైన ఓటి, ప్రమోషన్ పాలసీ, ప్లాంటు లోపల ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఆర్ ఎ సి ఎల్లో ఉద్యోగులతో మొదటిసారి జరిగిన ఈ కార్యక్రమం ఉద్యోగులలో ఉత్సాహాన్ని నింపింది. ఈ కార్యక్రమంలో యూనియన్ గౌరవ అధ్యక్షులు ఎర్రవెల్లి ముత్యంరావు, అధ్యక్షులు శివ ప్రకాష్ ప్రజాపతి, కార్యనిర్వాహ అధ్యక్షులు ఎన్ బిక్షపతి, ప్రధాన కార్యదర్శి అభిషేక్ సింగ్,




అంకిత్ పరమిత రవి కే శర్మ హరి కృష్ణ మోహన్ మురళి రాజు సింగ్ అరుణ్ దేవేష్ తివారి సుదర్శన్ సాగర్ జితేంద్ర కుమార్ గారలతోపాటు సుమారు 100మంది ఉద్యోగులు పాల్గొన్నారు.

# రోజురోజుకీ పెరుగుతున్న వాయు కాలుష్యం

పర్యావరణ సమస్య మాత్రమే కాదు ఇది పెరుగుతున్న ఆరోగ్య అత్యవసర పరిస్థితి అని నిపుణులు పేర్కొంటున్నారు. నిరంతరం దగ్గు నుండి దీర్ఘకాలిక ఊపిరితిత్తుల వ్యాధి వరకు కలుషితమైన గాలి మన శ్వాసకోశ వ్యవస్థను నిశ్శబ్దంగా దెబ్బతీస్తుంది. ప్రపంచంలోని 100 అత్యంత కలుషిత నగరాల్లో 92 నగరాలు భారతదేశంలోనే ఉన్నాయి. ఈ జాబితాలో న్యూఢిల్లీ అగ్రస్థానంలో ఉంది. ప్రపంచవ్యాప్తంగా దాదాపు 99 శాతం మంది ప్రజలు భద్రతా ప్రమాణాలు సూచించిన దాని కంటే కలుషిత గాలిని పీల్చుకుంటున్నారు. దీంతో పర్యావరణ కాలుష్యం శ్వాసకోశ వ్యవస్థ పనితీరు దెబ్బతినడానికి ప్రధాన కారకంగా మారింది. కాలుష్య కారకాలు పరిమితిని దాటడం, పీల్చే కణ పదార్థం, రసాయనాలు వాయు నిర్మాణ మార్గానికి దీర్ఘకాలిక నష్టాన్ని కలిగిస్తాయి.

### ధూమపానం చేయకపోయినా..

దహన ఉత్పన్న లోహాలు, సేంద్రీయ కార్బన్ కణాలు ఊపిరితిత్తుల కణజాలంలోకి లోతుగా చొచ్చుకుపోతాయి. ఇవి అల్వియోలీ, రక్తనాళాల మధ్య సన్నని అవరోధాన్ని దెబ్బతీస్తుందని వైద్యులు చెబుతున్నారు. దీంతో దీర్ఘకాలిక మంట, అసాధారణ కణాల పెరుగుదలతో పాటు ఊపిరితిత్తుల పనితీరు దెబ్బతింటుంది. పొగమంచు



కారణంగా ఆస్తమా దాడులు పెరుగుతాయి. సూక్ష్మకణాలు వాయు మార్గాలను ఇరుకు చేస్తాయి. దీంతో దీర్ఘకాలిక బ్రోన్కైటిస్ బారిన పడే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. వాయు కాలుష్యానికి గురి కావడం వల్ల ధూమపానం చేయని వారిలో కూడా క్రానిక్ అబ్‌స్ట్రక్టివ్ పల్మనరీ డిసీజ్ వేగవంతంగా వస్తుంది. దీంతో ధూమపానం చేయని వారిలో కూడా ఊపిరితిత్తుల క్యాన్సర్ కేసులు పెరుగుతున్నాయని వైద్యులు హెచ్చరిస్తున్నారు.

### ఊపిరితిత్తులతోపాటు ఈ సమస్యలు కూడా..


వాయు కాలుష్యం కారణంగా మరణాలు ఎక్కువగా సంభవిస్తున్నాయని అంతేకాకుండా ఎక్కువగా మరణాలు హృదయ సంబంధ కారణాలతో ముడిపడి ఉంటున్నాయని వైద్యులు చెబుతున్నారు. వాయు కాలుష్యం కారణంగా ఊపిరితిత్తులే దెబ్బతింటాయని చాలా మంది భావిస్తారు కానీ ఇది మొత్తం శరీర ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుంది. రక్తపోటు, రక్తహీనత, పునరుత్పత్తి సమస్యలు, చర్మం, జీర్ణ సమస్యలు ఇలా అనేక రకాల సమస్యలు తలెత్తుతాయి. అనేక వాయు కాలుష్య సంబంధిత రుగ్మతలు నిశ్శబ్దంగా అభివృద్ధి చెందుతాయి. కనుక ఛాతీ ఎక్స్ రేలు, సిటి స్కాన్స్ వంటి పరీక్షలు చేయించుకోవాలి. అధిక వాయు కాలుష్యానికి గురి అయ్యే వారు క్రమం తప్పకుండా పరీక్షలు చేయించుకోవడం వల్ల హాని ఎక్కువగా కలగకుండా ఉంటుంది. అలాగే వాయుకాలుష్యానికి గురి అయ్యే వారు శ్వాసకోశ రక్షణ పరికరాలను వాడడం మంచిది. దీని వల్ల నష్టం తగ్గుతుంది. ఇంట్లో ఎయిర్ క్వాలిటీని పరీక్షించుకోవడం, ఎన్95 లేదా ఎన్99 మాస్క్ లను వాడడం, ప్యూరిఫైయర్ లను ఉపయోగించడం వంటి పద్ధతులను పాటించాలి. ఇలా చేయడం వల్ల వాయుకాలుష్యం కారణంగా ఊపిరితిత్తులకు, మొత్తం శరీరానికి కలిగే నష్టం తగ్గుతుందని వైద్యులు సూచిస్తున్నారు.

# ఈ లక్షణాలు కనిపిస్తున్నాయా.. అయితే బ్లడ్ క్యాన్సర్ ఉన్నట్లే..

మనల్ని తీవ్ర అనారోగ్యానికి గురి చేయడంతో పాటు కొన్ని సార్లు మరణానికి కూడా దారి తీసే ప్రాణాంతక వ్యాధుల్లో క్యాన్సర్ ఒకటి. ఈ వ్యాధి బారిన పడే వారి సంఖ్య రోజురోజుకూ పెరుగుతుందని చెప్పవచ్చు. క్యాన్సర్ లో కూడా వివిధ రకాలు ఉంటాయి. వాటిలో బ్లడ్ క్యాన్సర్ ఒకటి. బ్లడ్ క్యాన్సర్ అనేది ఎముక మజ్జలో ప్రారంభమై రక్తకణాలను ప్రభావితం చేస్తుంది. దీనిని లుకేమియా అని కూడా అంటారు. ఇది మాత్రమే కాకుండా లింఫోమా, మైలోమా వంటి వివిధ రకాల రక్త క్యాన్సర్లు కూడా ఉన్నాయి. ఇక బ్లడ్ క్యాన్సర్ ప్రారంభ లక్షణాలను గుర్తించడం కూడా చాలా అవసరం. ఈ లక్షణాల గురించి చాలా మందికి ఎటువంటి అవగాహన ఉండదు. కనుక బ్లడ్ క్యాన్సర్ ప్రారంభ లక్షణాలను ఇప్పుడు తెలుసుకుందాం.

### జ్వరం, చెమటలు..

బ్లడ్ క్యాన్సర్ ప్రారంభదశలో ఉన్నప్పుడు మెడ లేదా చంక భాగాల్లో నొప్పి లేని రబ్బరు లాంటి గడ్డలు ఏర్పడతాయి. ఇవి కొన్ని వారాల పాటు అలాగే ఉంటే తనిఖీ చేసుకోవడం చాలా అవసరం. ఇది లింఫోమా ప్రారంభ



సంకేతాలలో ఒకటి. అలాగే విపరీతమైన జ్వరం, రాత్రి సమయంలో చెమటలు ఎక్కువగా ఉండడం కూడా ప్రమాదకరమైన సంకేతాల్లో ఒకటి. లుకేమియా క్యాన్సర్ లో ఇటువంటి లక్షణాలు కనిపిస్తాయి. వారం లేదా నెలలోనే ఊహించనంతగా బరువు తగ్గుతారు. క్యాన్సర్ కణాలు జీవక్రియను ప్రభావితం చేయడం వల్ల శరీర బరువు తగ్గుతుంది. బ్లడ్ క్యాన్సర్ రక్తనిర్మాణాన్ని ప్రభావితం చేస్తుంది. దీంతో శరీరంలో రక్తహీనత తలెత్తుతుంది. రక్తహీనత కారణంగా వ్యాయామం చేసేటప్పుడు అలసట, శరీరం పాలిపోయినట్టుగా ఉండడం, శ్వాస ఆడకపోవడం వంటి లక్షణాలు కనిపిస్తాయి.

### దంతాలు, చిగుళ్ల సమస్యలు..

ఇక బ్లడ్ క్యాన్సర్ బారిన పడిన వారిలో చిగుళ్ల నుండి రక్తస్రావం కావడం, చిన్న గాయాల నుండి ఎక్కువ రక్తస్రావం కావడం, సులభంగా గాయాలు కావడం వంటివి జరుగుతాయి. అదే విధంగా లింఫోమా క్యాన్సర్ లో ఎముక నొప్పి, పగుళ్లు, దీర్ఘకాలిక వెన్నునొప్పి వంటి లక్షణాలు కూడా కనిపిస్తాయి. అలాగే కొన్ని రకాల బ్లడ్ క్యాన్సర్ లల్లో కడుపు నొప్పి ఎక్కువగా ఉంటుంది. కొన్ని రకాల లింఫోమాలు కాలేయాన్ని పెద్దదిగా చేస్తాయి. దీనితో పాటు అజీర్ణం వంటి లక్షణాలు కూడా ఉంటాయి. ఇక ఈ లక్షణాలు కనిపించిన వెంటనే గాబరా పడకుండా వెంటనే వైద్యుడి వద్దకు వెళ్లి పరీక్షలు చేయించుకోవాలి. టీబీ, డెంగ్యూ, వైరల్ జ్వరాలు, ఐరన్ లోపం వంటి సమస్యల్లో కూడా ఇటువంటి లక్షణాలు కనిపించే అవకాశం ఉంది. కనుక లక్షణాలు కనిపించిన వెంటనే క్యాన్సర్ అని భావించకుండా, భయపడకుండా తనిఖీ చేసుకోవడం ముఖ్యమని వైద్యులు చెబుతున్నారు.

## సార్వత్రిక సమ్మెలో పాల్గొన్న రాష్ట్ర

# సిపిఐ కార్యదర్శి కూనం నేని సాంబశివరావు..

భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / ఫిబ్రవరి 12 /అక్షరం న్యూస్ – :

దేశవ్యాప్త జరుగుతున్న సార్వత్రిక సమ్మెను చుంచు పల్లి మండలం సిపిఐ పార్టీ కార్యాలయం ఎదుట ఏఐటీయూసీ యూనియన్, ఆశ వర్కర్స్, అంగనవాడి, పంచాయతీ



కార్మికుల ధర్నా నిర్వహించారు. సమ్మె లో పాల్గొన్న సిపిఐ రాష్ట్ర. కార్యదర్శి కూనం నేని సాంబశివరావు... కూనం నేని మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను 4 చట్టాలుగా రూపొందించినదాని , కేంద్ర ప్రభుత్వం కార్మికుల పట్ల వారి పొట్ట కొడుతుందని తెలిపారు. నేడు దేశ వ్యాప్త సమ్మె లో ఎప్పుడు లేని విధంగా సింగరేణి బొగ్గు బావుల కార్మికులు స్వచ్ఛందంగా పాల్గొన్నారని, ఆశ వర్కర్లు, అంగనవాడి లు, పంచాయతీ కార్మికులు



పాల్గొంటున్నారని తెలిపారు. దేవుడు మోడీ కి ఒక్కడే దేవుడు కదా, శ్రీ రాముడు మోదీ కె కదా ప్రజలందరికి శ్రీ రాముడు అని ఏద్దెవా చేసారు.కార్మిక, ప్రజా, రైతు, వ్యవసాయ కార్మిక వ్యతిరేక విధానాలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేసారు. ఈ.కార్యక్రమం ఏఐటీయూసీ యూనియన్,ఆశ వర్కర్లు, అంగనవాడి, పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.



# గెలుపుపై ఎవరి ధీమా వారిదే..

- లెక్కలు వేసుకుంటున్న అభ్యర్థులు
- నేడే తేలనున్న అభ్యర్థుల భవితవ్యం
- పెద్దపల్లి మున్సిపాలిటీలో ఉత్కంఠ
- మదర్ తెరిసా కాలేజీలో ఓట్ల లెక్కింపు




దొమ్మటి రాజేష్, పెద్దపల్లి ప్రతినిధి;

పెద్దపల్లి మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ ముగియడంతో పట్టణంలో రాజకీయ ఉత్కంఠ నెలకొంది. అభ్యర్థులు గెలుపుపై ఎవరి ధీమా వారిదే అన్నట్టుగా పరిస్థితి మారింది. పోలింగ్ ముగిసిన వెంటనే అభ్యర్థులు, నాయకులు, కార్యకర్తలు తమ తమ వార్డుల వారీగా లెక్కలు వేసుకుంటూ గెలుపు అంచనాలు సిద్ధం చేసుకుంటున్నారు.

### వెల్లడైన ఓట్ల శాతం ఆధారంగా అంచనాలు

నిన్న వెలువడిన ఓట్ల శాతం వివరాల ప్రకారం, పెద్దపల్లి మున్సిపల్ పరిధిలో మోస్తరు నుంచి మంచి స్థాయిలో పోలింగ్ నమోదు అయింది. కొన్ని వార్డుల్లో అధిక ఓటింగ్ నమోదవగా, మరికొన్ని వార్డుల్లో తక్కువ పోలింగ్ జరిగింది. ఈ ఓటింగ్ సరళినే ప్రామాణికంగా తీసుకుని అభ్యర్థులు తమకు ఎక్కడ ప్లస్, ఎక్కడ మైనస్ వచ్చిందన్న అంశాలపై కార్యకర్తలతో కలిసి విశ్లేషణలు చేస్తున్నారు. స్వల్ప మెజార్టీతో అయినా గెలుస్తామని చాలా మంది అభ్యర్థులు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

### డబ్బు, మద్యం పంపిణీ ప్రభావంపై చర్చ

ఎన్నికల సమయంలో జరిగిన డబ్బు, మద్యం పంపిణీ అంశం కూడా ఫలితాలపై ప్రభావం చూపుతుందన్న చర్చ జోరుగా సాగుతోంది. కొన్నిచోట్ల ఎక్కువ మొత్తంలో డబ్బు, మద్యం పంపిణీ చేశామని అభ్యర్థులు భావిస్తుండగా, కొన్ని ప్రాంతాల్లో మొదట చెప్పినంత పంపిణీ జరగకపోవడంతో ఓటర్లలో వ్యతిరేకత వ్యక్తమైనట్లు సమాచారం. అదే సమయంలో ప్రత్యర్థి అభ్యర్థులు కూడా సమాన స్థాయిలో డబ్బు పంపిణీ చేయడంతో ఫలితాలు తారుమారయ్యే అవకాశాలు ఉన్నాయని రాజకీయ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

### గట్టి పోటీ -- అనూహ్య ఫలితాలకు అవకాశం

పలుచోట్ల కాంగ్రెస్ అభ్యర్థులకు టీఆర్ఎస్, బీజేపీ,



ఐఎఫ్‌బీ పార్టీల అభ్యర్థులతో పాటు స్వతంత్ర అభ్యర్థుల నుంచి గట్టి పోటీ ఎదురైంది. ఈ క్రమంలో మొదట ఒక పార్టీ అభ్యర్థి గెలుస్తాడని ప్రచారం జరిగిన కొన్ని వార్డుల్లో ఇతర పార్టీకి చెందిన అభ్యర్థులు విజయం సాధించే అవకాశాలు కూడా కనిపిస్తున్నాయని విశ్లేషకులు చెబుతున్నారు.

### మదర్ తెరిసా కాలేజీలో ఓట్ల లెక్కింపు

పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని మదర్ తెరిసా ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం మున్సిపల్ ఓట్ల లెక్కింపు జరగనుంది. ఇందుకు సంబంధించి అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. కౌంటింగ్ కేంద్రాల్లో అవసరమైన హాల్స్, టేబుళ్ల కేటాయింపు, భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. ఉదయం ప్రారంభమయ్యే లెక్కింపు ప్రక్రియ శుక్రవారం సాయంత్రం వరకు పూర్తిస్థాయి ఫలితాలు వెలువడే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.



### కాంగ్రెస్‌లో ఉత్సాహం -- చైర్మన్ పదవిపై ధీమా

కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు పెద్దపల్లి మున్సిపల్ పరిధిలోని కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థులతో సమావేశమై పోలింగ్ సరళిపై చర్చించారు. పెద్దపల్లి మున్సిపల్ పీఠంపై కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఎగ్జిట్ పోల్స్ అంచనాల ప్రకారం కాంగ్రెస్ పార్టీకి మెజార్టీ స్థానాలు లభించే అవకాశాలు ఉన్నాయని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

### చైర్మన్ అభ్యర్థి ప్రకటన

పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ తరఫున 21వ వార్డులో పోటీ చేస్తున్న నూగిళ్ళ మల్లయ్యను స్థానిక ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ముందే ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ మెజార్టీ సీట్లు దక్కించుకుంటే చైర్మన్ ఎన్నిక లాంఛనప్రాయమే అవుతుందని రాజకీయ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

## సింగరేణి కళాకారుడు రంగస్థల నటుడు జేఎస్ కన్నుమూత

జ్యోతి నగర్ ఎన్టిపిసి ఫిబ్రవరి 12 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

ప్రముఖ రంగస్థల, టీవీ నటులు, మాజీ సింగరేణి ఉద్యోగి, జెఎస్ గా చిరపరిచితులైన జల్లారం సత్యనారాయణ(81) గురువారం ఉదయం స్థానిక మార్కండేయ కాలనీలోని ఆయన స్వగృహంలో కన్నుమూసారు. గత కొంతకాలంగా ఆయన తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. కాగా సీనియర్ జర్నలిస్ట్ దయానంద్ గాంధీ, స్థానిక కళాకారులు, పలు కళాసంఘాల బాధ్యులు దామెర శంకర్, మేజిక్ రాజా, కనకం రమణయ్య, చంద్రపాల్, మేకప్ అంజన్న, సిరిపురం శ్రీనివాస్, మేజిక్ హరి, దామెర రాజేష్ తదితరులు ఆయన పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. నటుడిగా కళా రంగంలో ఆయన చూపిన ప్రతిభ, ఆయనతో తమకున్న అనుభవాలను గుర్తు చేసుకున్నారు. ఆయన మృతి కళా రంగానికి తీరని లోటన్నారు.



## పెద్దపల్లి మున్సిపల్ పై ఎగరబోతున్న కాంగ్రెస్ జెండా ...

- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు



పెద్దపల్లి టౌన్ ఫిబ్రవరి 12 అక్షరం న్యూస్

పెద్దపల్లి మున్సిపల్ ఎన్నికల పోలింగ్ సరళిని ఎమ్మెల్యే విజయరమణరావు గురువారం రోజున పెద్దపల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పార్టీ అభ్యర్థులు, నాయకులతో కలిసి సమీక్షించారు. శుక్రవారం రోజున జరిగే కౌంటింగ్ సందర్భంగా తీసుకునే జాగ్రత్తల గురించి నాయకులు, కార్యకర్తలకు పలు కీలక, సూచనలు సలహాలు చేశారు పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మున్సిపల్ లోని 36 వార్డులను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుని మున్సిపల్ పై కాంగ్రెస్ జెండా ఎగరవేస్తుందని పేర్కొన్నారు. దాదాపు 20 రోజులుగా పార్టీ విజయం కోసం అహర్నిశలు కష్టపడి కృషి చేసిన పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, ఇన్చార్జులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీని ఆదరించిన ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా రానున్న రోజుల్లోనూ పెద్దపల్లి పట్టణ అభివృద్ధి ధ్యేయంగా పనిచేసి మరింతగా ప్రజల మన్నలను పొందుతామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులు మరియు సర్పంచ్ లు, ఎన్నికల ఇంచార్జులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు


## రోడ్డు భద్రత నియమాలను తప్పనిసరిగా పాటించాలి

- ఎస్సై డి.నరేష్



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్), ఫిబ్రవరి 12: ప్రైవేటు పాఠశాలలకు చెందిన బస్సు డ్రైవర్లు తప్పనిసరిగా రోడ్డు భద్రత నియ మాలను పాటించాల్సిన అవసరం ఉందని ఎస్ఐ డి.నరేష్ అన్నారు. మండల కేంద్రంలోని సెయింట్ అల్ఫాన్సెస్ పాఠశాల ఆవరణలో ప్రైవేటు పాఠశాలలకు చెందిన బస్సు డ్రైవర్లకు పోలీసుల ఆధ్వర్యంలో గురువారం రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ నరేష్ మాట్లాడుతూ స్కూల్ పిల్లలను తీసుకెళ్లే బస్సు డ్రైవర్లు మద్యం సేవించకుండ ఉండాలని, ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటిస్తూ, రోడ్డు ప్రమాదాలు జరుగకుండా ముందు జాగ్రత్త చర్యలను పాటించాలని సూచించారు. రోడ్డు భద్రత నియమాలను పాటించని వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం రోడ్డు భద్రత నియమావళిని సంబంధించిన పత్రంను పాఠశాల ప్రిన్సిపాల్ కు అం దజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సుజాత, కానిస్టేబుల్ యుగంధర్, బస్సు డ్రైవర్లు పాల్గొన్నారు.

## 29కి పెరిగిన వివాహ సగటు వయసు.. 43 శాతం పెరిగిన పునర్వివాహాలు



న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12 :

గత దశాబ్ద కాలంలో భారత దేశంలో వివాహ సగటు వయసు 27 నుంచి 29కి పెరిగింది. అలాగే పునర్వివాహం చేసుకునే వారి సంఖ్య 43 శాతం పెరిగింది. ఈ కొత్త గణాంకాలు భాగస్వామి ఎంపిక, నిబద్ధతలో వచ్చిన మార్పులను సూచిస్తున్నాయని గురువారం వెలువడిన ఒక నివేదిక వెల్లడించింది. మ్యాట్రిమోని సంస్థ జీవన్‌సాథీ 2016 నుంచి 2025 వరకు 30 వేల మందికి పైగా వ్యక్తులతో జరిపిన సర్వే ప్రకారం వివాహ సగటు వయసు 27 నుంచి 29కి పెరిగింది. 50 శాతం మంది పెండ్లి సంబంధాలు చూడటం 29 నుంచే మొదలు పెడుతున్నారు.ముందస్తు వివాహాల కంటే ఆర్థిక స్థిరత్వం, కెరీర్‌లో ఎదుగుదల, వ్యక్తిగత సంసిద్ధత అంశాలకే ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నారు. అలాగే పునర్వివాహం చేసుకునే వారి సంఖ్య కూడా గణనీయంగా పెరిగింది. 2016లో వీరి సంఖ్య 11 శాతం ఉండగా అది 43 శాతం పెరిగి 2025 నాటికి 16 శాతానికి చేరుకుంది. వివాహానికి కులం ముఖ్యమైన అంశంగా 2016లో 91 శాతం మంది భావించగా, 2025 నాటికి ఇది 54 శాతానికి పడిపోయింది. ఉద్యోగ, వృత్తులలో తమ కంటే ఎక్కువ సంపాదించే మహిళలను వివాహం చేసుకోవడం తమకు అంగీకారమేనని 87 శాతం మంది పురుషులు పేర్కొనగా, తమ కంటే తక్కువ సంపాదన ఉన్న వ్యక్తులను పెండ్లి చేసుకోవడానికి 15 శాతం మంది మహిళలు సమ్మతి తెలిపారు.

## కార్మిక హక్కుల సాధన కోసం, లేబర్
# కోడ్‌ల రద్దు కోసం పోరు ఉధృతం చేస్తాం

- నాలుగు లేబర్ కోడ్ ల రద్దు కోసం కదిలిన కొత్తగూడెం కార్మిక వర్గం .
- కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో భారీ ప్రదర్శన.
- చుంచుపల్లి ఎమ్మార్వో కార్యాలయం వద్ద ధర్నా.

భద్రాద్రి కొత్తగూడెం/ కొత్తగూడెం / ఫిబ్రవరి 12/ అక్షరం న్యూస్ – :

కార్మిక వర్గానికి వ్యతిరేకంగా నాలుగు లేబర్ కోడ్లు తీసుకువచ్చిన బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా కార్మికులు కర్షకులు ఐక్యంగా ఉద్యమించాలన్నారు. కార్మిక కర్షక మైత్రితో బిజెపి ప్రభుత్వాన్ని మోడీని గద్దె దించాలని కార్మిక సంఘాల జేఏసీ నాయకులు కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. స్థానిక పోస్ట్ ఆఫీస్ సెంటర్ నుండి జేఏసీ ఆధ్వర్యంలో భారీ ప్రదర్శనతో రామాలయం మీదుగా చుంచుపల్లి ఎమ్మార్వో కార్యాలయం వరకు భారీ ప్రదర్శన అనంతరం ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు పాల్గొని ప్రసంగించారు సంయుక్త కిసాన్ మోర్చా రాష్ట్ర నేతలు సాదినేని వెంకటేశ్వరరావు, మచ్చ వెంకటేశ్వర్లు, సిఐటియు రాష్ట్ర కార్యదర్శి బి మధు, ఐ ఎన్ టి యు సి రాష్ట్ర నాయకులు జలీల్, ఐ ఎఫ్ టి యు రాష్ట్ర నాయకులు సీతారామయ్య, ఐ ఎఫ్ టి యు నాయకులు కందగట్ల సురేందర్ , టి జె ఎస్ నాయకులు బాబు , మాట్లాడారు. కార్మిక హక్కులు కాలురాస్తున్న బిజెపి విధానాలపై కార్మిక వర్గం ఐక్యంగా పోరాటం చేయాలన్నారు కార్మిక వర్గానికి వ్యతిరేకం గా ప్రవేశపట్టపడుతున్న నాలుగు లేబర్ కోడ్లను ఐక్యంగా తిప్పి కొట్టాలని వారు పిలుపునిచ్చారు. ప్రభుత్వ, ప్రైవేటు పారిశ్రామిక రంగంలో పని చేస్తున్న కార్మికులకు కట్టు బానిసల్లాగా తయారు చేసిన బీజేపీ పాలనలో, నాలుగు లేబర్ కోడ్ లను అమలు చేయాలని చూస్తే కార్మిక కర్షక మైత్రితో మోడీ ప్రభుత్వం గద్దె దిగే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని వారు హెచ్చరించారు. భవిష్యత్ పోరాటాలకు సిద్ధమవ్వాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘాల ఐక్య కార్యాచరణ నాకు నాయకులు కే బ్రహ్మచారి, మల్లెల రామనాథం, సంజీవ్, భూక్య రమేష్ నాగభూషణం రాజేష్ , బాలరాజు, నగేష్ సక్రం, పాషా, కళావతి, శైలజ, రేష్మ ,దుర్గమ్మ, గంగ, నిహారిక, రాములు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.







## రఘునాథపల్లి లో సార్వత్రిక సమ్మె విజయవంతం




జనగామ జిల్లా/రఘునాథపల్లి,/( అక్షరం న్యూస్) ఫిబ్రవరి 12:

కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు కొత్త' లేబర్ కోడ్' లను వెంటనే రద్దు చేయాలని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి కాసు మాధవి డిమాండ్ చేశారు. కేంద్ర కార్మిక సంఘాల పిలుపు మేరకు గురువారం జరిగిన సార్వత్రిక సమ్మె మండల కేంద్రంలో విజవంతంగా ముగిసింది. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని సర్వీస్ రోడ్డుపై సీఐటీయూ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు రాపర్తి రాజు, జిల్లా ఉపాధ్య క్షుడు పొదల నాగరాజు, గంగాపురం మహేందర్, మైలారం వెంకటేశ్వర్లు, పొదల లవకుమార్, బైరగోని బాలయ్య, యాదగిరి, వెంకటయ్య, రమేష్, రాజేష్, సత్యనారయణ, అనిత, లక్ష్మి, రేణుక, ఐలయ్య, అంజనేయులు, శ్రీశైలం, రాజ్ కుమార్, సత్తయ్య, బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి సంస్థ కొత్తగూడెం ఏరియాలో ఒక రోజు
# సమ్మెలో పాల్గొన్న ఉద్యోగులు, కృతజ్ఞతలు తెలియజేసిన ఐఎన్టియుసి

భద్రాద్రి కొత్తగూడెం/ కొత్తగూడెం / ఫిబ్రవరి 12 / అక్షరం న్యూస్ – :

ది.12/02/2026 గురువారం రోజు దేశవ్యాప్తంగా జరిగిన ఒక్కరోజు సమ్మె కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న 29 కార్మిక చట్టాలను 4 నాలుగు లేబర్ కోడ్స్ గా మార్చి కార్మిక వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్నందు న ఐఎన్టియుసి సెక్రటరీ జనరల్ శ్రీ జనక్ ప్రసాద్ ఆదేశానుసారం ఐఎన్టీయూసీ కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ అధ్యక్షతన ఐఎన్టియుసి నాయకులు, సమ్మెలో పాల్గొని వారు మాట్లాడుతూ, సింగరేణి వ్యాప్తంగా గురువారం జరిగిన ఒక్కరోజు సమ్మె లో పాల్గొనీ విజయవంతం చేసిన కార్మికులకు మహిళా ఉద్యోగినులకు డిఎల్ఆర్ కార్మికులకు ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో ఫిట్ కార్యదర్శిలు చిలుక రాజయ్య, గోపి కుమారస్వామి, ఎం.డి సత్తార్ పాషా, డి శంకర్ బాబు, సిహెచ్ సాగర్, మల్లికార్జున్, సెంట్రల్ మరియు బ్రాంచ్ కమిటీ, సకినాల సమ్మయ్య, మెంగని అశోక్, పోశం శ్రీనివాస్, ట్రెజరర్. భీముడు, నాయకులు సంపత్, శంకర్, ప్రభాకర్, కే నాగేశ్వరరావు, ఈశ్వర్, బోనాల శివ, క్రాంతి కుమార్ కట్ట నరసింహారావు, సింగరేణి వ్యాప్తంగా ఒక రోజు సమ్మెను విజయవంతం చేయడానికి కృషి చేసిన కార్యకర్తలకు, ఉద్యోగులకు, మహిళ ఉద్యోగినులకు డిఎల్ఆర్ కార్మికులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు హృదయ పూర్వక ధన్య వాదాలు తెలియచేయడం జరిగింది. ఈ సమ్మె విజయ వంతం అయిందంటే ముఖ్యంగా మైన్స్, ఓపెన్ కాస్ట్, మరియు డిపార్ట్మెంట్ల లో చేయు ఉద్యోగులందరూ స్వచ్ఛందంగా సమ్మెలో పాల్గొన్నారు, వారికి పేరు పేరున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.





## బైకు ప్రమాదం - యువకుడికి తీవ్ర గాయాలు





మహబూబాబాద్ జిల్లా గంగారం ఫి(బవరి 12(అక్షరం న్యూస్)

మహబూబాబాద్ జిల్లా గంగారం మండలంలోని మడగూడం క్రాస్ రోడ్ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. మడగూడ గ్రామానికి చెందిన దుర్గారావు భూపాల్ అనే యువకుడు తన ద్విచక్ర వాహనంపై పని నిమిత్తం గంగారం వైపు పోయి వస్తుండగా మడగూడ క్రాస్ రోడ్ సమీపంలోని స్మశాన వాటిక వద్దకు రాగానే, బైకు అదుపుతప్పి కింద పడిపోయింది ఈ ప్రమాదంలో భూపాల్‌కు తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు వెంటనే స్పందించి, చికిత్స నిమిత్తం నర్సంపేట ఆస్పత్రికి తరలించారు.

# కార్పోరేషన్ ఓటర్లు మన పక్షానే నిలిచారు..

- కూనంనేని సాంబశివరావు.
- ఓట్ల లెక్కింపు సమయంలో అప్రమత్తంగా ఉండాలి.
- కార్పోరేషన్ అభ్యర్థులు, ఏజెంట్లకు దిశా నిర్దేసం చేసిన ఎంఎల్ఏ కూనంనేని సాంబశివరావు.






భద్రాద్రి కొత్తగూడెం/ కొత్తగూడెం / ఫిబ్రవరి 12 / అక్షరం న్యూస్ – : కార్పోరేషన్ ఎన్నికల్లో ఓటర్లు మన పక్షానే నిలిచారని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎం ఎల్ ఏ కూనంనేని సాంబశివరావు అన్నారు. గురువారం స్థానిక శేషగిరి భవన్ సిపిఐ కార్యాలయంలో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. కార్పోరేషన్ ఎన్నికల లెక్కింపు ప్రక్రియ సందర్భంగా పోటీచేసిన అభ్యర్థులతో పాటు కౌటింగ్ ఏజెంట్లు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. కౌటింగ్లో పూర్తి స్థాయి ఫలితాలు వెలువడేంత వరకు అప్రమత్తంగా ఉండాలన్నారు. డిక్లరేషన్ ఫాములు అందుకున్న తర్వాతే కౌంటంగ్ కేంద్రం నుండి బయటకు రావాలని, ఎటువంటి అనుమానాలు ఉన్నా వెంటనే రీకౌటంగ్ కోరాలని సూచించారు. కార్పోరేషన్ వ్యాప్తంగా సిపిఐ అభ్యర్థులే గెలవబోతున్నారని అన్నారు. కౌటింగ్కు సంబంధించి అనుబోస్ కాలేజీలో అన్ని ఏర్పాట్లను అధికారులు పూర్తి చేశారని, కౌటింగ్ విషయంలో అనుసరించాల్సిన విధి విధానాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కూనంనేని వివరించారు. అనంతరం సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా మాట్లాడుతూ అభ్యర్థితో పాటు ఏజెంట్స సమయానికి కౌటింగ్ కేంద్రానికి చేరుకోవాలని, బ్యాలెంట్ బాక్సుల ప్రధాన సీల్ సరిగా ఉందా లేదా అనే వి ష య ా ని ్ సరిచూసుకోవాలని చెప్పారు. అభ్యర్థితో పాటు కౌటింగ్ ఏజెంట్లు చాలా అప్రమత్తంగా ఉండాల్సిన సమయం ఇదే అని సూచించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా, జిల్లా కార్యవర్గ సభ్యులు సలిగంటి శ్రీనివాస్, ఫయూమ్ దాదా, ధర్మ, విశంశెట్టి పూర్ణచంద్రరావు, జిల్లా సమితి సభ్యులు కొమారి హన్మంతరావు, జక్కుల రాములు, నాగుల్మీరా, కేశవులు, మనిగడప వెంకటేశ్వర్లు, పద్మ, పద్మజ, భూక్యా శ్రీను, అన్నారపు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



## కస్తూర్భా గాంధీ బాలికల విద్యాలయంకు కంప్యూటర్ల బహుకరణ



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)ఫిబ్రవరి 12:

మండలంలోని ఖిలాషాపూర్ కస్తూర్భా గాంధీ బాలికల విద్యాలయంకు ఇన్ఫోసిస్‌సంస్థ సామాజిక బాధ్యత కార్యక్రమం ద్వారా గురువారం నాలుగు కంప్యూటర్లను బహుకరించారు. కేజీబీవీలో కంప్యూటర్ల అవసరాన్ని గుర్తించిన జిల్లా బాలిక విద్యాభివృద్ధి అధికారి గౌసియా బేగం ఇన్ఫోసిస్ సీనియర్ మేనేజర్ రాపాక స్వాతిని సం ప్రదించిగా ఇన్ఫోసిస్ సుధామూర్తి ఫౌండేషన్ ద్వారా నాలుగు కంప్యూటర్లను మంజూరు చేసి కేజీబీవీకి అందజేశారు. కార్య క్రమంతో కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ జి. హేమలత, దేవి, ప్రభ, శ్రీలత, రాజ్యలక్ష్మి, కల్పన దేవి, మంజుల, రజిత, ఉషశ్రీ, స్వప్న,సంధ్య, ఇన్ఫోసిస్ మేనేజర్ రాపాక స్వాతి, సిఎస్ఆర్ కో–ఆర్డినేటర్ రాపాక నాగరాజు, పజ్జూరి జయహరి, కృష్ణ జీవన్ బజాజ్. మాశెట్టి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## సార్వత్రిక సమ్మెలో పాల్గొన్న రాష్ట్ర

# సిపిఐ కార్యదర్శి కూనం నేని సాంబశివరావు..

భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / ఫిబ్రవరి 12 /అక్షరం న్యూస్ – :

దేశవ్యాప్త జరుగుతున్న సార్వత్రిక సమ్మెను చుంచు పల్లి మండలం సిపిఐ పార్టీ కార్యాలయం ఎదుట ఏఐటీయూసీ యూనియన్, ఆశ వర్కర్స్, అంగనవాడి, పంచాయతీ



కార్మికుల ధర్నా నిర్వహించారు. సమ్మె లో పాల్గొన్న సిపిఐ రాష్ట్ర. కార్యదర్శి కూనం నేని సాంబశివరావు... కూనం నేని మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను 4 చట్టాలుగా రూపొందించినదాని , కేంద్ర ప్రభుత్వం కార్మికుల పట్ల వారి పొట్ట కొడుతుందని తెలిపారు. నేడు దేశ వ్యాప్త సమ్మె లో ఎప్పుడు లేని విధంగా సింగరేణి బొగ్గు బావుల కార్మికులు స్వచ్ఛందంగా పాల్గొన్నారని, ఆశ వర్కర్లు, అంగనవాడిలు, పంచాయతీ కార్మికులు



పాల్గొంటున్నారని తెలిపారు. దేవుడు మోడీ కి ఒక్కడే దేవుడు కదూ, శ్రీ రాముడు మోదీ కె కదూ ప్రజలందరికి శ్రీ రాముడు అని ఏద్దెవా చేసారు. కార్మిక, ప్రజా, రైతు, వ్యవసాయ కార్మిక వ్యతిరేక విధానాలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేసారు. ఈ. కార్యక్రమం ఏఐటీయూసీ యూనియన్,ఆశ వర్కర్లు, అంగనవాడి, పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.



# గెలుపుపై ఎవరి ధీమా వారిదే..

- లెక్కలు వేసుకుంటున్న అభ్యర్థులు
- నేడే తేలనున్న అభ్యర్థుల భవితవ్యం
- పెద్దపల్లి మున్సిపాలిటీలో ఉత్కంఠ
- మదర్ తెరిసా కాలేజీలో ఓట్ల లెక్కింపు




దొమ్మటి రాజేష్, పెద్దపల్లి ప్రతినిధి;

పెద్దపల్లి మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ ముగియడంతో పట్టణంలో రాజకీయ ఉత్కంఠ నెలకొంది. అభ్యర్థులు గెలుపుపై ఎవరి ధీమా వారిదే అన్నట్టుగా పరిస్థితి మారింది. పోలింగ్ ముగిసిన వెంటనే అభ్యర్థులు, నాయకులు, కార్యకర్తలు తమ తమ వార్డుల వారీగా లెక్కలు వేసుకుంటూ గెలుపు అంచనాలు సిద్ధం చేసుకుంటున్నారు.

### వెల్లడైన ఓట్ల శాతం ఆధారంగా అంచనాలు

నిన్న వెలువడిన ఓట్ల శాతం వివరాల ప్రకారం, పెద్దపల్లి మున్సిపల్ పరిధిలో మోస్తరు నుంచి మంచి స్థాయిలో పోలింగ్ నమోదు అయింది. కొన్ని వార్డుల్లో అధిక ఓటింగ్ నమోదవగా, మరికొన్ని వార్డుల్లో తక్కువ పోలింగ్ జరిగింది. ఈ ఓటింగ్ సరళినే ప్రామాణికంగా తీసుకుని అభ్యర్థులు తమకు ఎక్కడ ప్లస్, ఎక్కడ మైనస్ వచ్చిందన్న అంశాలపై కార్యకర్తలతో కలిసి విశ్లేషణలు చేస్తున్నారు. స్వల్ప మెజార్టీతో అయినా గెలుస్తామని చాలా మంది అభ్యర్థులు ధీమా వ్యక్తం చేస్తున్నారు.



### డబ్బు, మద్యం పంపిణీ ప్రభావంపై చర్చ

ఎన్నికల సమయంలో జరిగిన డబ్బు, మద్యం పంపిణీ అంశం కూడా ఫలితాలపై ప్రభావం చూపుతుందన్న చర్చ జోరుగా సాగుతోంది. కొన్నిచోట్ల ఎక్కువ మొత్తంలో డబ్బు, మద్యం పంపిణీ చేశామని అభ్యర్థులు భావిస్తుండగా, కొన్ని ప్రాంతాల్లో మొదట చెప్పినంత పంపిణీ జరగకపోవడంతో ఓటర్లలో వ్యతిరేకత వ్యక్తమైనట్లు సమాచారం. అదే సమయంలో ప్రత్యర్థి అభ్యర్థులు కూడా సమాన స్థాయిలో డబ్బు పంపిణీ చేయడంతో ఫలితాలు తారుమారయ్యే అవకాశాలు ఉన్నాయని రాజకీయ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

### గట్టి పోటీ -- అనూహ్య ఫలితాలకు అవకాశం

పలుచోట్ల కాంగ్రెస్ అభ్యర్థులకు టీఆర్ఎస్, బీజేపీ, ఐఎఫ్బీ పార్టీల అభ్యర్థులతో పాటు స్వతంత్ర అభ్యర్థుల నుంచి గట్టి పోటీ ఎదురైంది. ఈ క్రమంలో మొదట ఒక పార్టీ అభ్యర్థి గెలుస్తాడని ప్రచారం జరిగిన కొన్ని వార్డుల్లో ఇతర పార్టీకి చెందిన అభ్యర్థులు విజయం సాధించే అవకాశాలు కూడా కనిపిస్తున్నాయని విశ్లేషకులు చెబుతున్నారు.

### మదర్ తెరిసా కాలేజీలో ఓట్ల లెక్కింపు

పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని మదర్ తెరిసా ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం మున్సిపల్ ఓట్ల లెక్కింపు జరగనుంది. ఇందుకు సంబంధించి అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. కౌంటింగ్ కేంద్రాల్లో అవసరమైన హాల్స్, టేబుళ్ల కేటాయింపు, భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. ఉదయం ప్రారంభమయ్యే లెక్కింపు ప్రక్రియ శుక్రవారం సాయంత్రం వరకు పూర్తిస్థాయి ఫలితాలు వెలువడే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.

### కాంగ్రెస్‌లో ఉత్సాహం -- చైర్మన్ పదవిపై ధీమా

కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు పెద్దపల్లి మున్సిపల్ పరిధిలోని కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థులతో సమావేశమై పోలింగ్ సరళిపై చర్చించారు. పెద్దపల్లి మున్సిపల్ పీఠంపై కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఎగ్జిట్ పోల్స్ అంచనాల ప్రకారం కాంగ్రెస్ పార్టీకి మెజార్టీ స్థానాలు లభించే అవకాశాలు ఉన్నాయని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

### చైర్మన్ అభ్యర్థి ప్రకటన


పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ తరఫున 21వ వార్డులో పోటీ చేస్తున్న నూగిళ్ళ మల్లయ్యను స్థానిక ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ముందే ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ మెజార్టీ సీట్లు దక్కించుకుంటే చైర్మన్ ఎన్నిక లాంఛనప్రాయమే అవుతుందని రాజకీయ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.



## సింగరేణి కళాకారుడు రంగస్థల నటుడు జేఎస్ కన్నుమూత

జ్యోతి నగర్ ఎన్టిపిసి ఫిబ్రవరి 12 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

ప్రముఖ రంగస్థల, టీవీ నటులు, మాజీ సింగరేణి ఉద్యోగి, జెఎస్ గా చిరపరిచితులైన జల్లారం సత్యనారాయణ(81) గురువారం ఉదయం స్థానిక మార్కండేయ కాలనీలోని ఆయన స్వగృహంలో కన్నుమూసారు. గత కొంతకాలంగా ఆయన తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. కాగా సీనియర్ జర్నలిస్ట్ దయానంద్ గాంధీ, స్థానిక కళాకారులు, పలు కళాసంఘాల బాధ్యులు దామెర శంకర్, మేజిక్ రాజా, కనకం రమణయ్య, చంద్రపాల్, మేకప్ అంజన్న, సిరిపురం శ్రీనివాస్, మేజిక్ హరి, దామెర రాజేష్ తదితరులు ఆయన పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. నటుడిగా కళా రంగంలో ఆయన చూపిన ప్రతిభ, ఆయనతో తమకున్న అనుభవాలను గుర్తు చేసుకున్నారు. ఆయన మృతి కళా రంగానికి తీరని లోటన్నారు.



## పెద్దపల్లి మున్సిపల్ పై ఎగరబోతున్న కాంగ్రెస్ జెండా ...

- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు



పెద్దపల్లి టౌన్ ఫిబ్రవరి 12 అక్షరం న్యూస్

పెద్దపల్లి మున్సిపల్ ఎన్నికల పోలింగ్ సరళిని ఎమ్మెల్యే విజయరమణరావు గురువారం రోజున పెద్దపల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పార్టీ అభ్యర్థులు, నాయకులతో కలిసి సమీక్షించారు. శుక్రవారం రోజున జరిగే కౌంటింగ్ సందర్భంగా తీసుకునే జాగ్రత్తల గురించి నాయకులు, కార్యకర్తలకు పలు కీలక, సూచనలు సలహాలు చేశారు పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మున్సిపల్ లోని 36 వార్డులను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుని మున్సిపల్ పై కాంగ్రెస్ జెండా ఎగరవేస్తుందని పేర్కొన్నారు. దాదాపు 20 రోజులుగా పార్టీ విజయం కోసం అహర్నిశలు కష్టపడి కృషి చేసిన పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, ఇన్చార్జులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీని ఆదరించిన ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా రానున్న రోజుల్లోనూ పెద్దపల్లి పట్టణ అభివృద్ధి ధ్యేయంగా పనిచేసి మరింతగా ప్రజల మన్నలను పొందుతామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులు మరియు సర్పంచ్ లు, ఎన్నికల ఇంచార్జులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు

## రోడ్డు భద్రత నియమాలను తప్పనిసరిగా పాటించాలి

- ఎస్సై డి.నరేష్




జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్), ఫిబ్రవరి 12: ప్రైవేటు పాఠశాలలకు చెందిన బస్సు డ్రైవర్లు తప్పనిసరిగా రోడ్డు భద్రత నియ మాలను పాటించాల్సిన అవసరం ఉందని ఎస్ఐ డి.నరేష్ అన్నారు. మండల కేంద్రంలోని సెయింట్ అల్ఫాన్సెస్ పాఠశాల ఆవరణలో ప్రైవేటు పాఠశాలలకు చెందిన బస్సు డ్రైవర్లకు పోలీసుల ఆధ్వర్యంలో గురువారం రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ నరేష్ మాట్లాడుతూ స్కూల్ పిల్లలను తీసుకెళ్లే బస్సు డ్రైవర్లు మద్యం సేవించకుండ ఉండాలని, ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటిస్తూ, రోడ్డు ప్రమాదాలు జరుగకుండా ముందు జాగ్రత్త చర్యలను పాటించాలని సూచించారు. రోడ్డు భద్రత నియమాలను పాటించని వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం రోడ్డు భద్రత నియమావళిని సంబంధించిన పత్రంను పాఠశాల ప్రిన్సిపాల్ కు అం దజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సుజాత, కానిస్టేబుల్ యుగంధర్, బస్సు డ్రైవర్లు పాల్గొన్నారు.

## 29కి పెరిగిన వివాహ సగటు వయసు.. 43 శాతం పెరిగిన పునర్వివాహాలు



న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12 :

గత దశాబ్ద కాలంలో భారత దేశంలో వివాహ సగటు వయసు 27 నుంచి 29కి పెరిగింది. అలాగే పునర్వివాహం చేసుకునే వారి సంఖ్య 43 శాతం పెరిగింది. ఈ కొత్త గణాంకాలు భాగస్వామి ఎంపిక, నిబద్ధతలో వచ్చిన మార్పులను సూచిస్తున్నాయని గురువారం వెలువడిన ఒక నివేదిక వెల్లడించింది. మ్యాట్రిమోని సంస్థ జీవన్‌సాథీ 2016 నుంచి 2025 వరకు 30 వేల మందికి పైగా వ్యక్తులతో జరిపిన సర్వే ప్రకారం వివాహ సగటు వయసు 27 నుంచి 29కి పెరిగింది. 50 శాతం మంది పెండ్లి సంబంధాలు చూడటం 29 నుంచే మొదలు పెడుతున్నారు.ముందస్తు వివాహాల కంటే ఆర్థిక స్థిరత్వం, కెరీర్‌లో ఎదుగుదల, వ్యక్తిగత సంసిద్ధత అంశాలకే ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నారు. అలాగే పునర్వివాహం చేసుకునే వారి సంఖ్య కూడా గణనీయంగా పెరిగింది. 2016లో వీరి సంఖ్య 11 శాతం ఉండగా అది 43 శాతం పెరిగి 2025 నాటికి 16 శాతానికి చేరుకుంది. వివాహానికి కులం ముఖ్యమైన అంశంగా 2016లో 91 శాతం మంది భావించగా, 2025 నాటికి ఇది 54 శాతానికి పడిపోయింది. ఉద్యోగ, వృత్తులలో తమ కంటే ఎక్కువ సంపాదించే మహిళలను వివాహం చేసుకోవడం తమకు అంగీకారమేనని 87 శాతం మంది పురుషులు పేర్కొనగా, తమ కంటే తక్కువ సంపాదన ఉన్న వ్యక్తులను పెండ్లి చేసుకోవడానికి 15 శాతం మంది మహిళలు సమ్మతి తెలిపారు.

## రైతుల ప్రయోజనాలపై మోడీ అబద్ధాలు

- వాణిజ్య ఒప్పందంపై పెద్ద ఎత్తున నిరసనలు
- భారతీయ కిసాన్ యూనియన్ నేత రాకేశ్ తికాయత్

న్యూఢిల్లీ,ఫిబ్రవరి12 భారత్-అమెరికా మధ్య కుదిరిన వాణిజ్య ఒప్పందానికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా అన్ని గ్రామాలలో పెద్ద ఎత్తున నిరసనలు తెలుపుతామని భారతీయ కిసాన్ యూనియన్ బికెయు ప్రకటించింది. ప్రధాని నరేంద్ర మోడీ, అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ దిష్టిబొమ్మలను తగలబెడతామని తెలిపింది. బికెయు నేత రాకేశ్ తికాయత్ న్యూఢిల్లీలో విలేకరులతో మాట్లాడుతూ రైతుల ప్రయోజనాల పరిరక్షణ గురించి మోడీ ప్రభుత్వం అబద్ధాలు చెబుతోందని విమర్శించారు. 1992లో భారత్ తన ఆర్థిక వ్యవస్థ తలుపులు తెరిచి విదేశాలను అనుమతించిందని, ప్రస్తుత పరిస్థితి కూడా అలాగే ఉన్నదని ఆయన చెప్పారు. 'భారత్-అమెరికా ఒప్పందం జరిగిన తీరు చూస్తుంటే అది మన దేశానికి ప్రమాదకారిగా కన్పిస్తోంది. కాబట్టి దానిపై మనం గళం విప్పాల్సిందే' అని అన్నారు. ఇది ఏకపక్ష ఒప్పందమని, ఒత్తిడితో కుదుర్చుకున్నదని తికాయత్ చెప్పారు. ఈ ఒప్పందం భారత రైతులకు ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాదని స్పష్టం చేశారు. అమెరికా మన దేశంలోకి సబ్సిడీతో కూడిన వస్తువులను కుమ్మరిస్తుందని, ఫలితంగా మన రైతులు తమ ఉత్పత్తులను విక్రయించలేరని తెలిపారు. రైతుల ప్రయోజనాలను కాపాడతామంటూ ప్రభుత్వం ఇచ్చిన హామీని విలేకరులు ప్రస్తావించగా 'అది అబద్ధం చెబుతోంది. వారు ఏమైనా చెప్పుకోనివ్వండి. నిరసనలు తప్పవు' అని స్పష్టం చేశారు. ప్రధాని మోడీ, అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ దిష్టిబొమ్మలను గ్రామాలలో రైతులు దగ్ధం చేస్తారని, ఈ నెల 12న జరిగే సార్వత్రిక సమ్మెకు మద్దతు తెలుపుతారని అన్నారు. 'మా ట్రాక్టర్లకు ఢిల్లీ ఎంతో దూరంలో లేదు. అవి సిద్ధంగానే ఉన్నాయి' అని వ్యాఖ్యానించారు. వాణిజ్య ఒప్పందం భారత్‌కు న్యాయసమ్మతం కాదని ఆర్జేడీ ఎంపి సుధాకర్ సింగ్ చెప్పారు. ఇది ఉభయులకూ ప్రయోజనకరమైన ఒప్పందం కాదని, భారత్ 18 శాతం సుంకం కడుతుంటే అమెరికా మాత్రం సున్నా టారిఫ్‌కే పరిమితమవుతోందన్నారు. ప్రతిపాదిత విత్తన బిల్లును కూడా ఆయన వ్యతిరేకించారు. రైతులు అధిక ధరకు విత్తనాలు కొనుగోలు చేయాల్సి వస్తుందని తెలిపారు. అమ్‌ఆద్మీ పార్టీ ఎంపి సంజరు సింగ్, ఆల్ ఇండియా కిసాన్ సభ ప్రధాన కార్యదర్శి విజూ కృష్ణన్ కూడా విలేకరుల సమావేశంలో మాట్లాడారు.

## కాన్పూర్‌లో పాదచారులపై లంబోర్గి కారు

### ఘటనలో వ్యాపారవేత్త కుమారుడి అరెస్ట్

న్యూఢిల్లీ,ఫిబ్రవరి12 ఉత్తర్‌ప్రదేశ్‌లోని కాన్పూర్‌లో పాదచారుల పైకి లంబోర్గిని కారు దూసుకెళ్లిన కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ప్రమాదానికి కారణమైన కారును నడిపిన ప్రముఖ పొగాకు వ్యాపారి కేకే మిశ్రా కుమారుడు శివంను తాజాగా పోలీసులు అరెస్టు చేశారు. ఘటన జరిగిన నాలుగు రోజుల తర్వాత ఈ అరెస్టు చోటుచేసుకుంది. కాన్పూర్‌లోని వీఐపీ రోడ్‌లో ఆదివారం మధ్యాహ్నం వేగంగా వస్తున్న లంబోర్గిని కారు ఒక్కసారిగా అదుపుతప్పింది. ఈ క్రమంలో రోడ్డుపై ఉన్న పాదచారులు, వాహనాల పైకి అది దూసుకెళ్లింది. దీనికి ముందు ఈ లగ్జరీ కారు ఓ ఆటోను ఢీకొట్టింది. ఈ ఘటనలో ఆరుగురికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ కారు నడిపింది శివం మిశ్రానే అని పోలీసుల ప్రాథమిక విచారణలో తేలింది. ఈ క్రమంలో గురువారం ఉదయం అతడిని అరెస్టు చేశారు. అతడిని కోర్టులో హాజరుపరచనున్నట్లు పోలీసులు తెలిపారు. కాగా.. బుధవారం ఈ కేసులో నాటకీయ పరిణామం చోటుచేసుకుంది. ప్రమాదానికి కారణమైన లంబోర్గిని కారును నడిపింది శివం కాదు.. తానే అంటూ మోహన్ అనే వ్యక్తి కాన్పూర్ కోర్టులో లొంగిపోవడానికి వచ్చాడు. ప్రమాదానికి కొన్ని క్షణాల ముందు శివం మూర్ఛపోయాడని.. అతడిని ఒక చేత్తో పట్టుకొని కారు నడిపానని వెల్లడించారు. ఈ క్రమంలో కారు ఓ ఆటోని ఢీకొట్టిందని, ఆ తర్వాత డివైడర్‌ను ఢీకొట్టి ఆగిపోయిందని వెల్లడించాడు. ప్రమాదం జరిగిన వెంటనే ఆటో లాకింగ్ సిస్టమ్ వల్ల తాను బయటకు రాలేకపోయానని, శివంను డ్రైవర్ సీటులోకి మార్చి.. తాను మరో సీటులోకి వెళ్లినట్లు వివరించాడు. అయితే, ప్రమాద సమయంలో కారు నడిపింది శివం మిశ్రానే అని పోలీసులు నిర్ధరించారు. ఘటన అనంతరం అతడిని డ్రైవర్ సీటు నుంచి బయటకు తీసిన వీడియోలు కూడా వెలువడ్డాయి. పోలీసుల వాదనలను గమనించిన న్యాయస్థానం మోహన్ లొంగిపోవడాన్ని నిరాకరించింది. దీనిపై వివరణాత్మక నివేదిక ఇవ్వాలని పోలీసులను కోరింది. ఘటనా సమయంలో కారు నడుపుతున్నది తానేనని, మిశ్రా కాదని ఒక వ్యక్తి స్థానిక కోర్టుకు వెళ్లి బుధవారం లొంగిపోయారు. అయితే మిశ్రా వాహనం నడిపాడని నిరూపించడానికి తమ వద్ద ఆధారాలు ఉన్నాయని పోలీసులు నిర్ధారించారు. కోర్టు ఎదుట లొంగిపోయేందుకు ఆయన పెట్టుకున్న అభ్యర్థనను కోర్టు తిరస్కరించింది. గురువారం ఉదయం పోలీసులు అతనిని అరెస్ట్ చేశారని, కోర్టు ఎదుట హాజరుపరుస్తారని పోలీస్ కమిషనర్ రఘుబీర్‌లాల్ తెలిపారు. మిశ్రాను ఢిల్లీలోని ఒక ఆస్పత్రి నుండి అదుపులోకి తీసుకున్నారని అన్నారు. ఈ ప్రమాదంలో గాయపడిన 18ఏళ్ల ఈ రిక్షా డ్రైవర్ మహ్మద్ తాఫీక్ ఫిర్యాదు మేరకు పోలీసులు చర్యలు చేపట్టారు.

## దూరదర్శన్ తొలితరం న్యూస్ రీడర్ సరళా మహేశ్వరి కన్నుమూత

హైదరాబాద్,ఫిబ్రవరి12 :భారత టెలివిజన్ రంగంలో సుపరిచితమైన ముఖం, దూరదర్శన్ సీనియర్ న్యూస్ యాంకర్ సరళా మహేశ్వరి (71) కన్నుమూశారు. ఆమె మృతి పట్ల దూరదర్శన్ నేషనల్ చానల్ సోషల్ మీడియా వేదికగా తీవ్ర సంతాపం వ్యక్తం చేసింది. ఆమె సౌమ్యమైన స్వరం, స్పష్టమైన ఉచ్చారణ, వార్తలను హుందాగా అందించే తీరుతో భారతీయ వార్తా ప్రపంచంలో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారని నివాళి అర్పించింది. "దూరదర్శన్ కుటుంబం తరపున సరళా మహేశ్వరికి హృదయపూర్వక నివాళులు. ఆమె తన సరళత, హుందాతనంతో వీక్షకులలో చెరగని ముద్ర వేశారు" అని డీడీ తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేసింది. సరళాతో కలిసి పనిచేసిన సీనియర్ యాంకర్ షమ్మీ నారంగ్ కూడా ఆమె మృతిపై విచారం వ్యక్తం చేశారు. "సరళా సౌజన్యానికి, మర్యాదకు ప్రతిరూపం. అపారమైన భాషా పరిజ్ఞానం కలిగిన వ్యక్తి" అని ఆయన పేర్కొన్నారు. ఆమె మృతితో టెలివిజన్ జర్నలిజంలో ఒక స్వర్ణయుగం ముగిసిందని మహిళా కాంగ్రెస్ అభివర్ణించింది. ఢిల్లీ యూనివర్సిటీలో పీహెచ్‌డీ చేస్తున్న సమయంలో, 1976లో సరళా మహేశ్వరి దూరదర్శన్‌లో న్యూస్ అనౌన్సర్‌గా తన కెరీర్‌ను ప్రారంభించారు. భారత టెలివిజన్ రంగంలో లైవ్‌లో వార్తలు చదివిన తొలితరం యాంకర్లలో ఆమె ఒకరు. 1984 వరకు డీడీలో పనిచేసి, ఆ తర్వాత యూకే వెళ్లి 1986 వరకు బీబీసీలో న్యూస్ రీడర్‌గా సేవలందించారు. 1988లో తిరిగి భారత్‌కు వచ్చి మళ్లీ దూరదర్శన్‌లో చేరారు. బ్లాక్ అండ్ వైట్, తొలితరం కలర్ టీవీల కాలంలో తన ప్రశాంతమైన, హుందా శైలితో ఆమె ప్రతి ఇంట్లోనూ సుపరిచితమైన, విశ్వసనీయమైన యాంకర్‌గా నిలిచారు.

## మాదాపూర్‌లో హైడ్రా కూల్చివేతలు

నిర్మాణాలు కూల్చివేస్తుండగా అడ్డుకున్న స్థానికులు

హైదరాబాద్,ఫిబ్రవరి12హైదరాబాద్‌లోని మాదాపూర్ ఖానామెట్‌లో ఉద్రిక్తత నెలకొంది. సర్వే నెంబర్ 55లో రోడ్డుపై ఉన్న దుకాణాలను హైడ్రా అధికారులు కూల్చివేశారు. ఇక్కడి అర్ధనారీశ్వర ఆలయం సమీపంలోని నిర్మాణాలను కూల్చివేస్తుండగా ఆలయ కమిటీ సభ్యులు, పుజారులు, స్థానికులు అడ్డుకునే ప్రయత్నం చేశారు. దీంతో అక్కడ కాసేపు ఉద్రిక్తత ఏర్పడింది. ఈ నిర్మాణాలపై స్టేటస్ కో ఉందని అయినప్పటికీ హైడ్రా అధికారులు కూల్చివేశారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. ఎలాంటి ముందస్తు నోటీసులు ఇవ్వకుండా దౌర్జన్యంగా కూల్చివేతలు చేపట్టారని ఆందోళనకు దిగారు.

# దివాళా పథకాలకు అడ్డుకట్ట వేసేదెవరు

న్యూఢిల్లీ,ఫిబ్రవరి12 ఉచిత పథకాలు రాష్ట్రాల, దేశ ఆర్థిక వ్యవస్థను సర్వనాశనం చేస్తున్నా..అధికారంలో ఉన్నవారు పట్టించుకోవడం లేదు. రాష్ట్రాలు ఆర్థికంగా దివాళా తీస్తున్నా, జీతాలు కూడా ఇవ్వలేని దుస్థితిలో ఉన్నా పట్టించుకోవడం లేదు. తెలంగాణలో ఇప్పుడు జీతాలు కూడా అప్పులు చేసి ఇవ్వాల్సి వస్తోంది. విపక్షంలో ఉన్నవారు మరిన్ని ఉచితపథకాల గురించి డిమాండ్ చేస్తున్నారు. మొన్నటి మున్సిపల్ ఎన్నికల్లో ఏమేమి చేశామో అని కాంగ్రెస్ వివరించింది. విపక్ష బిఆర్ఎస్ మాత్రం ఇవ్వని జాబితా చదివింది. తులం బంగారం ఇచ్చారా..రైతుబంధు వేశారా..పెన్షన్లు నాలుగు వేలు ఇచ్చారా అంటూ నిలదీశారు. గురుకులాలు అధ్వానంగా మారడానికి కాంగ్రెస్ కారణమన్నారు. ఇకపోతే ఇప్పటి లక్షా 25కోట్ల అప్పుల చేశారని అంటున్నారు. పెన్షనర్ల బకాయిలు చెల్లించడం లేదు. ఎపిలో జగన్ కూడా ఇదే తరహాలో ఫలానా పథకం ఆగిందని ఆరోపిస్తున్నారు. చంద్రబాబు కూడా చేతిక ఎముక లేదన్నట్లుగా పథకాలను అందిస్తున్నారు. ఈ పథకాలు కొంప ముంచుతున్నా ,రాష్ట్రాలను దివాళా తీయిస్తున్నా పాలకులు పట్టించుకోవడం లేదు. ఎన్నికల సమయంలో ఉచితానుచితాలు మరచి ఎప్పటి కప్పుడు ఆకర్షణీయ పథకాలను గుప్పిస్తున్నారు. అధికారంలో లేనప్పుడు ఉచితాల గురించి విమర్శించినవారే, తీరా అధికారంలోకివస్తే అదే ఓటర్లను ఆకట్టుకునేందుకు ఉచిత పథకాలను ఏకరువు పెడుతున్నారు. ఎన్నికల్లో విపరీతంగా డబ్బులు పంచి పెడుతున్నారు. అభివృద్ధిని పక్కనపెట్టి ఎన్నికల్లో ప్రయోజనం పొందడాని కన్నట్లు ఉచితాల మీద ఉచితాలు ప్రకటిస్తున్నారు. వీటివలన పేదలకు చెప్పుకోదగిన శాశ్వత ప్రయోజనం దక్కదు సరికదా, అత్యవసరంగా లాభపడేది పార్టీలు మాత్రమే. ప్రభుత్వాలు ఆర్థికంగా దివాలా కొడుతున్నాయి. జీతాలు ఇవ్వాలంటే మళ్ళీ అప్పులకు దేబిరించాల్సి వస్తోంది. ఉచిత పథకాలతో ప్రజలు సోమరులుగా మారి, పనిచేయడానికి ముందుకు రారని సుప్రీంకోర్టు చేసిన హెచ్చరికను ఎవరూ పట్టించు కున్నట్లు లేదు. అత్యున్నత ధర్మాసనం వ్యాఖ్యలను కూడా సీరియస్‌గా తీసుకోవడం లేదు. ప్రజల బతుకులు బాగుపడే శాశ్వత ఆలోచన చేయడమే ప్రభుత్వ కర్తవ్యం కావాలి. ప్రస్తుత పరిస్థితులలో ఓటు కొనుక్కోకూడదు. ఓటు అమ్ముకోకూడదు అని చెబితే వినే వారెవరూ లేరు. ఉచితాల పంపిణీలపై రాజకీయ నాయకులకు కనువిప్పు కావాలి. ప్రభుత్వం ద్వారా అన్నీ ఉచితంగా పొందాలనే మనస్తత్వం కారణంగా దేశంలో అభివృద్ధి కుంటుపడిపోతోంది. ఉచిత పథకాలకి ఖజానా ఖాళీ అయిపోతోంది. దానిని నింపడానికి మళ్ళీ అప్పులు. ఈ పద్ధతి ఏ ప్రభుత్వానికీ మంచిది కాదు. లక్షల కోట్లు అప్పులు తెచ్చి, వడ్డీలు కట్టలేక, ఉద్యోగుల జీతాలు కూడా భారమై ప్రభుత్వాలు నవ్వుల పాలవుతున్నాయి. జీతాలు కూడా చెల్లించ లేనప్పుడు మళ్లీ జనం నుంచే వసూలు చేయాలి. ఓటర్లకు ఆశ పెట్టి తాత్కాలిక లబ్ధిని చేకూర్చడం ఎంతవరకు సబబో నేతలు ఆలోచన చేయడం లేదు. ఉచితాల పంపిణీ వలన జనంలో పేదరికం తగ్గిపోయిం దని చెప్పడం అలవాటు చేసుకున్నారు. ముఖ్యంగా అధికారంలోకి రావడానికి అనేక విధాలుగా ఉచిత పథకాలపై హామీలు గుప్పిస్తూ, తీరా అధికారంలోకి వచ్చాక చేతు లెత్తేయడం పరిపాటిగా మారింది. దీనిపై సుప్రీం ధర్మాసనం గట్టిగానే హెచ్చరించినా పట్టింపు లేదు. ఉచిత రేషన్, ఉచిత గ్యాస్, ఉచిత ఇల్లు, ఉచిత బియ్యం, ఉచితంగా పెన్షన్ వంటివన్నీ ఖజానాను దివాళా తీయిస్తున్నాయి. ఎన్నికల సంఘం కూడా దీనిపై దృష్టి సారించాలి. సంక్షేమం అవసరమే కానీ మోతాదు మించకుండా చూసుకోవడం మంచి పద్ధతి. ఆధునిక భారతదేశం అంధకార యుగంలోకి జారిపోతోందని ప్రధాని నరేంద్ర మోడీ ఒకానొక సందర్భంలో ఆందోళన వ్యక్తం చేసారు. ఉచితాలను అమలు చేస్తే ఎక్స్ ప్రెస్ వేలు, విమానాశ్రయాలు, రక్షణ కారిడార్లను నిర్మించలేమని ప్రధాన మంత్రి నరేంద్రమోడీ గతంలో హెచ్చరించారు. ఆనాడు దీనిని అనేక రాజకీయపార్టీలు కూడా వ్యతిరేకించాయి. మోడీకి సంక్షేమం పట్ల సానుకూల వైఖరి లేదని విమర్శించారు. కానీ ఎంతో విచిత్రంగా ఆ తర్వాత ఏడాది మధ్యప్రదేశ్‌లో లక్ష్మీమోహనాపథకం క్రింద మహిళలకు నెలకు రూ.1250 చొప్పున చెల్లిస్తామని, క్రమంగా దాన్ని రూ.3వేల వరకు పెంచుతామని భారతీయ జనతా పార్టీ ప్రకటించింది. మొన్న మహారాష్ట్రలో కూడా ఇదేవిధంగా ఇలాంటి పథ కాన్నే ప్రకటించారు. బీహార్‌లో కూడా ఇలాంటి పథకంతోనే గట్టెక్కారు. అంతకు ముందు ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ కూడా అంతేచేసింది. దీన్నిబట్టి ఉచితాలను వ్యతిరేకించినవారే సమయాను కూలంగా వాటిని మళ్లీ తెరపైకి తెస్తున్నారు. నగదుబదిలీల వల్ల ప్రజల వినియోగ సామర్థ్యం పెరిగి ఆర్థిక వ్యవస్థకు ఎంతో కొంత తోడ్పడుతుందనే వాదన ఒకటి ఉన్నది. అయితే ఉచిత మంత్రం అన్నిసార్లూ అందరికీ ఉపయోగపడదన్నది నిన్న మొన్నటి ఢిల్లీ ఎన్నికల్లో కేజీవాల్, ఆంధ్రప్రదేశ్ ఎన్నికల్లో జగన్ వంటి వారి ఓటమిని ఆపలేకపోయాయి. అందుకే అధికారంలో ఉన్న రాజకీయ పార్టీలు ఉచితాల విషయమై రాజ్యాంగపరంగా నిషేధాలు విధించడం అవసరమేమో ఆలోచించాలి. భారతదేశ ఆర్థిక పరిస్థితిని ఆందోళనకర స్థాయికి తీసుకెళ్తాయని ఆర్థికవేత్తలు హెచ్చరిస్తున్నారు. తెలంగాణ, ఎపిల అభివృద్ధికి ఉచిత పథకాలే అడ్డంకిగా మారాయి. తక్షణం వాటిని నివారించడంతో పాటు. ఈ బాధ్యతను కేంద్రప్రభుత్వమే తీసుకోవాలి. ఎన్నికల సంఘం కూడా ఈ పథకాల ప్రకటనలను నిషేధించాలి. ఒకసారి ఉచిత పథకాలు ప్రవేశ పెట్టాక వాటిని సమీక్షించుకునేందుకు ఏ ప్రభుత్వం ముందుకు రావడం లేదు. కిలో రూపాయి బియ్యం ఇందుకు ఉదాహరణ.

# రాహుల్ గాంధీ సభ్యత్వం రద్దు చేయాలి

### లోక్‌సభలో బిజెపి ఎంపి నిషికాంత్ దూబె తీర్మానం



న్యూఢిల్లీ,ఫిబ్రవరి12 కాంగ్రెస్ నేత, లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ సభ్యత్వాన్ని రద్దు చేయాలని బిజెపి ఎంపి నిషికాంత్ దూబె గురువారం లోక్‌సభలో తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. ఆయన వ్యాఖ్యలతో దేశాన్ని తప్పుదోవ పట్టించారని ఆరోపిస్తూ నిషికాంత్ ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. రాహుల్ పార్లమెంటరీ సభ్యత్వాన్ని రద్దు చేయాలని, భవిష్యత్తులో ఎన్నికల్లో పోటీ చేయకుండా జీవితకాలం నిషేధం విధించాలని దూబే కోరారు. ఈ సందర్భంగా ఆయన పార్లమెంటు వెలుపల మీడియాతో మాట్లాడుతూ.. 'నేను రాహుల్ సోరస్ సంస్థతో చేతులు కలిపి దేశాన్ని ఎలా తప్పుదారి పట్టిస్తున్నారో వివరిస్తూ ఈరోజు లోక్‌సభలో తీర్మానాన్ని ప్రవేశపెట్టాను. నేను ప్రతిపాదించిన తీర్మానంలో రాహుల్ గాంధీ సభ్యత్వాన్ని రద్దు చేయాలని, ఆయనను జీవితకాలం ఎన్నికల్లో పోటీ చేయకుండా నిషేధించాలని అభ్యర్థించాను' అని అన్నారు. కాగా, నిన్న రాహుల్‌గాంధీ లోక్‌సభలో కేంద్ర ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. మోడీ ప్రభుత్వం అమెరికాకు లొంగిపోయిందని, భరతమాతను అమ్మేశారని వ్యాఖ్యానించారు. మరుసటి రోజే ఆయన సభ్యత్వాన్ని రద్దు చేయాలని బిజెపి ఎంపి తీర్మానం ప్రవేశపెట్టారు. అయితే ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీపై సభా హక్కుల తీర్మానానికి కేంద్రం విముఖత వ్యక్తం చేసినట్టు తెలుస్తోంది. రాహుల్ గాంధీ పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేయాలని కోరుతూ బీజేపీ ఎంపీ నిషికాంత్ దూబే గురువారం లోక్‌సభలో 'సబ్‌స్టాంటివ్ మోషన్' దాఖలు చేశారు. రాహుల్ గాంధీ పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేయడమే కాకుండా, జీవితాంతం ఆయన ఎన్నికల్లో పోటీ చేయకుండా నిషేధం విధించాలని ఆయన డిమాండ్ చేశారు. బీజేపీ ఎంపీ ప్రవేశపెట్టిన ఆ తీర్మానంపై కేంద్రం విముఖంగా ఉన్నట్టు సమాచారం. అయితే రాహుల్‌గాంధీ బుధవారం చేసిన ప్రసంగం నుంచి కొన్ని వ్యాఖ్యలు తొలగించాలని నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది. 'జార్జ్ సోరోస్ వంటి శక్తుల సహాయంతో రాహుల్ గాంధీ దేశాన్ని ఎలా తప్పుదారి పట్టిస్తున్నారో వివరిస్తూ నేను ఈరోజు లోక్‌సభలో ఒక తీర్మానాన్ని ప్రవేశపెట్టాను. ఈ విషయాన్ని చర్చించాలని, ఆయన సభ్యత్వాన్ని రద్దు చేయాలని, ఆయన జీవితాంతం ఎన్నికల్లో పోటీ చేయకుండా నిషేధించాలని డిమాండ్ చేస్తున్నా' అంటూ దూబే అన్నారు. అమెరికా-భారత్ ట్రేడ్ డీల్ గురించి రాహుల్ గాంధీ బుధవారం లోక్‌సభలో తీవ్ర ఆరోపణలు చేశార. ఈ ఒప్పందం ద్వారా భారత ప్రయోజనాలను పూర్తిగా అమెరికాకు తాకట్టు పెట్టారని ఆయన ఆరోపించారు. ఈ ట్రేడ్ డీల్‌ను రాహుల్ గాంధీ 'పూర్తి లొంగుబాటు'గా అభివర్ణించారు. భారతదేశ ఇంధన భద్రతను అమెరికాకు అప్పగించారని, రైతుల ప్రయోజనాల విషయంలో రాజీ పడ్డారని ఆరోపించారు.

# అమెరికా ట్రేడ్ డీల్ ఫ్యాక్ట్‌షీట్‌లో మార్పులు

### వాణిజ్య ఒప్పందంపై భారత్ కీలక ప్రకటన

న్యూఢిల్లీ,ఫిబ్రవరి12 ఇండియా-యూఎస్ మధ్యంతర వాణిజ్య ఒప్పందంపై భారత్ కీలక ప్రకటన చేసింది. రెండు దేశాల పరస్పర ప్రయోజనాలకు అనుగుణంగా ఈ ట్రేడ్ డీల్ జరిగినట్లు వెల్లడించింది. ఈ వాణిజ్య ఒప్పందానికి సంబంధించిన ఫ్రేమ్‌వర్క్ అమలుకు ఇరుదేశాలు కలిసి పనిచేస్తున్నాయని తెలిపింది. ఈ ట్రేడ్ డీల్‌కు సంబంధించిన ఫ్రేమ్‌వర్క్‌పై ఫ్యాక్ట్‌షీట్‌లో అమెరికా ఇటీవల చేసిన సవరణలు రెండు దేశాల మధ్య భాగస్వామ్య అవగాహనలను ప్రతిబింబిస్తాయని స్పష్టం చేసింది. ఈ మేరకు విలేకరుల సమావేశంలో విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ అధికార ప్రతినిధి రణ్?ధీర్ జైస్వాల్ స్పష్టం చేశారు. ట్రేడ్ డీల్‌పై ఫ్యాక్ట్‌షీట్‌లో వైట్ హౌస్ చేసిన మార్పుల గురించి రణ్?ధీర్ జైస్వాల్‌ను విలేకరులు ప్రశ్నించారు. "ఇండియా-యూఎస్ మధ్యంతర వాణిజ్య ఒప్పందానికి సంబంధించిన ఫ్రేమ్‌వర్క్‌పై విడుదల చేసిన ఉమ్మడి ప్రకటన ఇరుపక్షాల మధ్య పరస్పర అవగాహనకు నిదర్శనం. ఇరుదేశాలు పరస్పర ప్రయోజనాల కోసం వాణిజ్య ఒప్పందాన్ని కుదుర్చుకున్నాయి. ఈ డీల్‌కు సంబంధించిన ఫ్రేమ్‌వర్క్‌పై ఇరుదేశాలు ఫిబ్రవరి 7న ఉమ్మడి ప్రకటన విడుదల చేశాయి. భారత్, అమెరికా ఇప్పుడు ట్రేడ్ డీల్‌కు సంబంధించిన ఫ్రేమ్‌వర్క్‌ను అమలు చేయడానికి, మధ్యంతర వాణిజ్య ఒప్పందాన్ని ఖరారు చేయడానికి కలిసి పనిచేస్తున్నాయి. యూఎస్ ఫ్యాక్ట్ షీట్‌లోని సవరణలు ఇరుదేశాల ఉమ్మడి ప్రకటనలో ఉన్న పరస్పర అవగాహనలను ప్రతిబింబిస్తాయి." అని రణ్‌ధీర్ జైస్వాల్ తెలిపారు. ఇటీవలే ఇండియా-యూఎస్ మధ్యంతర వాణిజ్య ఒప్పందం ఖరారైంది. ఈ నేపథ్యంలో కీలక అంశాలతో కూడిన ఫ్యాక్ట్ షీట్‌ను శ్వేతసౌధం సోమవారం రిలీజ్ చేసింది. ఆ తర్వాత కొన్ని గంటల్లోనే దానిలో ఇబ్బందికర అంశాల్లో మార్పులు చేపట్టింది. భారత ప్రభుత్వం కొన్ని పప్పు ధాన్యాలపై సుంకాలను తగ్గిస్తుందంటూ తొలుత పేర్కొన్న యూఎస్ ఆ తర్వాత ఆ లైన్‌ను తొలగించింది. నట్స్, సోయాబీన్ ఆయిల్, వైన్ వంటి జాబితా నుంచి పప్పు ధాన్యాలను తీసేసింది. అలాగే 500 బిలియన్ డాలర్ల విలువైన ఉత్పత్తుల కొనుగోళ్లకు 'భారత్ కట్టుబడి ఉంది' అన్న పదాన్ని 'కొనుగోలు చేయాలనే ఉద్దేశంతో ఉంది' అన్నట్లు మార్చేసింది.కాగా, భారత్‌కు అమెరికా ఎగుమతి చేసే వ్యవసాయ, పాడి ఉత్పత్తులపై సుంకాలను తగ్గించేందుకు మన దేశం తొలి నుంచి ఒప్పుకోవడం లేదు. అమెరికాతో ట్రేడ్ డీల్ వల్ల భారత రైతులకు, సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు ఎటువంటి నష్టం ఉండదని ఇటీవల కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూశ్ గోయల్ వెల్లడించారు.




ఈ క్రమంలోనే ఫ్యాక్ట్‌షీట్‌లో అమెరికా సవరణలు చేయడం గమనార్హం. వాస్తవానికి ఫ్యాక్ట్‌షీట్‌ను శ్వేతసౌధం సోమవారమే రిలీజ్ చేసింది. అయితే 24 గంటల వ్యవధిలోనే దానిలో మార్పులు చేసింది. కొన్ని పదాలు, నిబంధనల విషయంలో అమెరికా వెనక్కి తగ్గింది. అయితే ఈ ఫ్యాక్ట్‌షీట్‌లో చేసిన సవరణల గురించి తాజాగా భారత్ క్లారిటీ ఇచ్చింది. ఈ వాణిజ్య ఒప్పందానికి సంబంధించిన ఫ్రేమ్‌వర్క్ అమలుకు ఇరుదేశాలు కలిసి పనిచేస్తున్నాయని స్పష్టం చేసింది.అలాగే బంగ్లాదేశ్‌లో జరుగుతున్న సార్వత్రిక ఎన్నికలపైనా విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ అధికార ప్రతినిధి రణ్?ధీర్ జైస్వాల్ స్పందించారు. ఎన్నికల కార్యకలాపాలను పర్యవేక్షించడానికి ఢాకా నుంచి భారత్‌కు అధికారిక ఆహ్వానం అందిందని వెల్లడించారు. అయితే బంగ్లాదేశ్ ఎన్నికల్లో ఇండియా జోక్యం చేసుకుంటుందనే భావనను నివారించడానికి తాము ఢాకాకు పరిశీలకులను పంపకూడదని నిర్ణయించుకున్నామన్నారు. "బంగ్లాదేశ్ ఎన్నికల కార్యకలాపాలను పర్యవేక్షించడానికి పరిశీలకులను పంపమని భారత్‌కు ఆహ్వానం అందింది. అయినా మేము ఎన్నికలను పర్యవేక్షించడానికి పరిశీలకులను బంగ్లాదేశ్‌కు పంపలేదు. బంగ్లా ప్రజలు ఏ విధమై తీర్పు ఇస్తారో వేచి చూస్తాం. బంగ్లాదేశ్‌లో స్వేచ్ఛాయుతమైన, న్యాయమైన, నిష్పక్షపాతంగా ఎన్నికలు జరగాలని మేం కోరుకున్నాం " అని రణ్‌ధీర్ జైస్వాల్ స్పష్టం చేశారు.

# యువతరానికి కనెక్ట్ అయ్యే హుషారు పిట్టలు



టాలీవుడ్ యువ నటులు అన్ను, వాసవి గణెళిషన్ జంటగా రూపొందుతోన్న యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్ చిత్రం 'హుషారు పిట్టలు'. పద్మ అమ్మ, బీవీజీ స్టూడియోస్ సమర్పణలో రుద్ర క్రాంతి పిక్చర్స్ పతాకంపై వెంకట్ యాదవ్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి బిక్షు దర్శకుడు. చిత్రీకరణ పూర్తిచేసుకున్న ఈ చిత్రాన్ని ప్రముఖ నిర్మాణ సంస్థ ఏషియన్ సురేష్ ఫిలింస్ విడుదల చేస్తుండగా. ఈ చిత్ర టీజర్‌ను ప్రముఖ నిర్మాత డి.సురేష్‌బాబు విడుదల చేశారు. ఈ సందర్భంగా సురేష్ బాబు మాట్లాడుతూ.. నిర్మాత బెక్కం వేణుగోపాల్ ద్వారా ఈ సినిమా గురించి తెలిసిందని, సినిమా చూడగానే ఇది నేటి యువతరానికి బాగా కనెక్ట్ అయ్యే రియలిస్టిక్ మూవీ అనిపించిందని ప్రశంసించారు. చిత్రంలోని నటీనటులందరూ అద్భుతంగా నటించారని, ప్రేక్షకులకు ఈ సినిమా తప్పకుండా నచ్చుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. దర్శకుడు బిక్షు మాట్లాడుతూ.. 16 ఏళ్ల కష్టానికి ప్రతిఫలంగా ఈ సినిమాతో దర్శకుడిగా పరిచయం కావడం ఆనందంగా ఉందన్నారు. తన నిజజీవితంలో చుట్టుపక్కల జరిగిన యదార్థ సంఘటనల ఆధారంగా, యువతతో పాటు తల్లిదండ్రులు కూడా చూడాల్సిన ఒక బాధ్యతాయుతమైన కథను వినోదాత్మక శైలిలో రూపొందించానని తెలిపారు. సురేష్ ప్రొడక్షన్స్ వంటి పెద్ద సంస్థ ద్వారా సినిమా విడుదల కావడం తన అదృష్టమని పేర్కొన్నారు.నిర్మాత బెక్కం వేణుగోపాల్ మాట్లాడుతూ.. ఈ సినిమా చూసినప్పుడు తనకు షాకింగ్‌గా అనిపించిందని, ప్రథమార్థం యూత్‌ఫుల్‌గా ఉంటూనే ద్వితీయార్థంలో ఎంతో మెచ్యూర్డ్ కంటెంట్ ఉంటుందని చెప్పారు. కంటెంట్ నచ్చడం వల్లే సురేష్ బాబు ఈ సినిమాను సపోర్ట్ చేస్తున్నారని, ఇది అందరిలో బాధ్యతను పెంచే చిత్రమని తెలిపారు.హీరో అన్ను తాను మాసినపల్లి రవి పాత్రలో కనిపిస్తానని చెప్పగా, హీరోయిన్ వాసవి గణెళిషన్ తన తొలి చిత్రంలోని పాత్ర అందరికీ నచ్చుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. సంగీత దర్శకుడు చిన్ని చరణ్ మాట్లాడుతూ, ఈ సినిమా తనను మాస్ కమర్షియల్ మ్యూజిక్ డైరెక్టర్‌గా నిలబెడుతుందని ధీమా వ్యక్తం చేశారు. నిర్మాత వెంకట్ యాదవ్ మాట్లాడుతూ, ఏడేళ్ల అనుభవంతో, కథపై నమ్మకంతో ఈ సినిమాను నిజాయితీగా నిర్మించామని, యువతకు మంచి సందేశాన్ని ఇస్తుందని తెలిపారు. అన్ను, వాసవి గణెళిషన్‌తో పాటు గోవర్ధన్, సునీత్ మనోహర్, రమేష్, బలగం బాబు తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి చరణ్-అర్జున్ సంగీతాన్ని అందించారు.

# అప్పలసూరిగా జగపతిబాబు

ఒకప్పటి ఫ్యామిలీ హీరో, ప్రస్తుతం స్టార్ క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా దూసుకుపోతున్న జగపతి బాబు తాజాగా తన లుక్‌తో అందరినీ ఆశ్చర్యానికి గురిచేశారు. రామ్ చరణ్ హీరోగా తెరకెక్కుతున్న 'పెద్ది' సినిమా కోసం ఆయన పూర్తిగా మారిపోయిన కొత్త రూపం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ ఫోటోను చూసిన నెటిజన్లు ఇతను జగపతి బాబా అంటున్నారు. ఈ చిత్రంలో జగపతి బాబు 'అప్పల సూరి' అనే కీలక పాత్రలో నటిస్తున్నట్లు ఇప్పటికే చిత్రబృందం ప్రకటించింది. ఆ పాత్ర కోసం ఆయన బాగా బరువు తగ్గి, వయసు ముదిరిన వ్యక్తిలా కనిపించేలా ప్రత్యేక మేకోవర్ తీసుకున్నట్టు తెలుస్తోంది. తాజాగా విడుదలైన సెట్స్ ఫోటోలో దర్శకుడు బుచ్చిబాబుతో మాట్లాడుతున్న జగపతి బాబు రూపం చూసి అభిమానులు షాక్ అవుతున్నారు. ఏ కోణంలో చూసినా ఆయన గుర్తుపట్టలేనంతగా మారిపోయారని పలువురు అభిప్రాయపడుతున్నారు. జగపతి బాబు బర్త్ డే సందర్భంగా ఈ పిక్ రిలీజ్ చేశారు మేకర్స్. గతంలో కూడా జగ్గూ భాయ్‌కి సంబంధించిన పిక్ ఒకటి షేర్ చేయగా, అది కూడా నెట్టింట వైరల్ అయింది. ఇక జగపతి బాబు గతంలో కూడా పాత్ర కోసం తన లుక్‌ను పూర్తిగా మార్చుకున్న సందర్భాలు ఉన్నాయి. అయితే ఈసారి 'పెద్ది' కోసం తీసుకున్న మేకోవర్ మాత్రం మరింత విభిన్నంగా ఉండటంతో సినిమాపై ఆసక్తి పెరిగింది. ఒకప్పుడు హీరోగా మెప్పించిన ఆయన, తర్వాత విలన్ మరియు క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా కొత్త ఇన్నింగ్స్ ప్రారంభించి వరుస విజయాలతో తన ప్రత్యేక స్థానాన్ని నిలబెట్టుకున్నారు. ఇక రామ్ చరణ్ - జగపతి బాబు కాంబినేషన్ ఇప్పటికే 'రంగస్థలం' చిత్రంలో ప్రేక్షకులను ఆకట్టుకున్న విషయం తెలిసిందే. మరోసారి ఈ జోడీ 'పెద్ది'లో కనిపించబోతుండటంతో అభిమానుల్లో అంచనాలు మరింత పెరిగాయి. ఈ సినిమా ఏప్రిల్ 30న విడుదలకు సిద్ధమవుతుండగా, జగపతి బాబు పోషిస్తున్న పాత్ర ఎలా ఉండబోతుందో తెలుసుకోవాలనే ఉత్సుకత సినీ ప్రియుల్లో నెలకొంది. మొత్తానికి, 'పెద్ది' కోసం జగపతి బాబు చేసిన ఈ భారీ మేకోవర్ ఇప్పుడు టాక్ ఆఫ్ ది టౌన్‌గా మారింది.




# విజయ్ దేవరకొండ పెళ్లి

### ఓటిటి హక్కులు తిరస్కరించిన రౌడీబాయ్

టాలీవుడ్ మోస్ట్ క్రేజీ నటులుగా పేరు తెచ్చుకున్న విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న త్వరలో వివాహ బంధంలోకి అడుగుపెట్టబోతున్నారనే వార్తలు గత కొద్దిరోజులుగా ఫిల్మ్ నగర్లో చక్కర్లు కొడుతున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే వీరి పెళ్లి వీడియో స్ట్రీమింగ్ హక్కుల కోసం ఒక ప్రముఖ అంతర్జాతీయ ఓటీటీ సంస్థ భారీ మొత్తాన్ని ఆఫర్ చేసినట్లు సమాచారం. అయితే ఈ ఆఫర్‌ను విజయ్ దేవరకొండ సున్నితంగా తిరస్కరించినట్లు తెలుస్తోంది. గతంలో నయనతార ? విఘ్నేష్ శివన్ వివాహ వీడియో స్ట్రీమింగ్ విషయంలో తలెత్తిన న్యాయపరమైన వివాదాలు, డాక్యుమెంటరీ విడుదల కావడానికి పట్టిన సమయం వంటి అంశాలను దృష్టిలో ఉంచుకుని ఈ జంట అప్రమత్తమైనట్లు కనిపిస్తోంది. అలాగే తన వ్యక్తిగత జీవితంలోని అత్యంత ముఖ్యమైన వేడుకను వ్యాపారం చేయడం విజయ్‌కి ఇష్టం లేదని, అందుకే ఎన్ని కోట్లు ఆఫర్ చేసినా అంగీకరించలేదని సన్నిహిత వర్గాలు పేర్కొంటున్నాయి. తమ పెళ్లిని కేవలం కుటుంబ సభ్యులు, ఆత్మీయుల మధ్య అత్యంత ప్రైవేట్‌గా జరుపుకోవాలని వారు భావిస్తున్నట్లు తెలుస్తుంది. తాజా సమాచారం ప్రకారం, ఫిబ్రవరి 26న రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్ ప్యాలెస్‌లో వీరి వివాహం జరగనున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఇప్పటికే దీనికి సంబంధించిన ఏర్పాట్లు కూడా ప్రారంభ మయ్యాయని నెట్టింట కొన్ని వీడియోలు వైరల్ అవుతున్నాయి. గతేడాది అక్టోబర్‌లోనే వీరిద్దరికీ నిశ్చితార్థం పూర్తయిందని వార్తలు వచ్చినప్పటికీ, ఈ జంట మాత్రం ఇప్పటివరకు అధికారికంగా ఎటువంటి ప్రకటన చేయలేదు. ఏదేమైనా, తమ అభిమాన నటీనటులు ఒకటవుతుండటంతో అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.



## వెంకీ అట్లూరితో నాని మూవీకి ప్లాన్




స్టార్ కథానాయకుడు నాని ప్రస్తుతం వరుస హిట్లతో జోష్ మీద ఉన్న విషయం తెలిసిందే. ప్రస్తుతం ది ప్యారడైజ్ సినిమాతో బిజీగా ఉన్న నాని ఆ తర్వాత సుజిత్ దర్శకత్వంలో ఒక సినిమా చేయబోతున్నాడు. అయితే ఈ రెండు చిత్రాలు కాకుండా మరో క్రేజీ దర్శకుడితో నాని చేతులు కలపబోతున్నట్లు తెలుస్తుంది. 'సార్', 'లక్కీ భాస్కర్' వంటి వైవిధ్యమైన చిత్రాలతో వరుస విజయాలు అందుకున్న దర్శకుడు వెంకీ అట్లూరితో నాని సినిమా చేస్తున్నట్లు తెలుస్తుంది. ఈ చిత్రాన్ని టాలీవుడ్ ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై సూర్యదేవర నాగవంశీ అత్యంత భారీ బ్జడెట్‌తో నిర్మించబోతున్నాడు. 'జెర్సీ' వంటి నేషనల్ అవార్డ్ విన్నింగ్ సినిమా తర్వాత నాని ? సితార కాంబినేషన్‌లో వస్తున్న సినిమా కావడంతో సినీ వర్గాల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. అయితే ఈ ప్రాజెక్ట్ గురించి మరిన్ని వివరాలు త్వరలోనే చిత్రబృందం వెల్లడించనుంది. ప్రస్తుతం నాని శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో 'ది ప్యారడైజ్' షూటింగ్‌లో బిజీగా ఉన్నారు. ఈ చిత్రం మార్చి 26, 2026న విడుదలయ్యే అవకాశం ఉంది. దీని తర్వాత సుజీత్ దర్శకత్వంలో మరో సినిమా చేయనున్నారు. మరోవైపు వెంకీ అట్లూరి ప్రస్తుతం సూర్య హీరోగా 'విశ్వనాథన్ అండ్ సన్స్'చిత్రాన్ని పూర్తి చేసే పనిలో ఉన్నారు. ఈ కమిట్‌మెంట్లు అన్నీ పూర్తయిన తర్వాత, 2026 ద్వితీయార్ధంలో నాని ? వెంకీ అట్లూరి ప్రాజెక్ట్ రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుంది.

## సుహాస్ వైవిధ్యంగా హే భగవాన్

వైవిధ్యమైన కథలతో టాలీవుడ్‌లో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న యంగ్ హీరో సుహాస్, తాజాగా 'హే భగవాన్' చిత్రంతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమయ్యారు. ఫిబ్రవరి 20న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతుండగా.. తాజాగా ట్రైలర్‌ను చిత్రబృందం విడుదల చేసింది. ఈ ట్రైలర్ చూస్తుంటే.. సీనియర్ నటుడు నరేష్ తన కుటుంబ వ్యాపారాన్ని రహస్యంగా నిర్వహిస్తుంటారు. ఆ వ్యాపారం ఏంటో ఎవరికీ చెప్పకూడదనే నిబంధన ఉంటుంది. అయితే తన తండ్రి వ్యాపారాన్ని సుహాస్ టేకోవర్ చేద్దామనుకుంటాడు. ఈ క్రమంలో ఎదురయ్యే సంఘటనలు ఏంటి అనేది ఈ చిత్ర కథాంశం. 'అంబాజీపేట మ్యారేజ్ బ్యాండ్' తర్వాత సుహాస్ మరియు శివానీ నాగారం మరోసారి జోడీ కట్టడం ఈ సినిమాపై అంచనాలను పెంచుతోంది. దర్శకుడు గోపీ అచ్చర ఈ చిత్రాన్ని అవుట్ అండ్ అవుట్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కించడమే కాకుండా, ÷-లక్లైమాక్స్‌లో ఒక మంచి ఎమోషనల్ టచ్ కూడా ఉంటుందని తెలిపారు. వివేక్ సాగర్ సంగీతం అందిస్తున్న ఈ సినిమాను త్రిశూల్ విజనరీ స్టూడియోస్ నిర్మించగా, బన్నీ వాస్ మరియు వంశీ నందిపాటి సంయుక్తంగా విడుదల చేస్తున్నారు.

## 'ఘూస్‌ఖోర్ పండత్' టైటిల్ మార్చండి



మనోజ్ బాజ్‌పేయి ప్రధాన పాత్రలో నటిస్తున్న 'ఘూస్ ఖోర్ పండత్' సినిమా టైటిల్‌పై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ, దానిని తక్షణమే మార్చాలని నిర్మాతలను ఆదేశించింది. మనోజ్ బాజ్‌పేయీ ప్రధాన పాత్రలో నీరజ్ పాండే, రితేశ్ షా సంయుక్త దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా టైటిల్ ఓ వర్గాన్ని కించపరిచేలా ఉందని సుప్రీకోర్టులో పిటిషన్ దాఖలుకాగా.. ఈ పిటిషన్‌ని విచారించిన ధర్మాసనం సంచలన వ్యాఖ్యలు చేసింది. జస్టిస్ బి.వి. నాగరత్న, జస్టిస్ ఉజ్జల్ భూయాన్‌లతో కూడిన ధర్మాసనం ఈ కేసును విచారిస్తూ, వాక్ స్వాతంత్య్రం పేరుతో ఒక నిర్దిష్ట సామాజిక వర్గాన్ని కించపరిచే హక్కు ఎవరికీ లేదని, సమాజంలో ఇప్పటికే ఉన్న విభేదాలను ఇలాంటి టైటిళ్లతో మరింత పెంచవద్దని ఘాటుగా వ్యాఖ్యానించింది. 'పండత్' అనే పదానికి 'ఘూస్‌ఖోర్' (అవినీతిపరుడు) అనే పదాన్ని చేర్చడం వల్ల బ్రాహ్మణ సామాజిక వర్గ మనోభావాలు దెబ్బతింటున్నాయని దాఖలైన పిటిషన్లను పరిగణనలోకి తీసుకున్న కోర్టు, కొత్త పేరును ఖరారు చేసి అఫిడవిట్ దాఖలు చేసే వరకు సినిమా విడుదలకు అనుమతి లేదని స్పష్టం చేస్తూ స్టే విధించింది. దీనిపై స్పందించిన నెట్‌ఫ్లిక్స్ మరియు దర్శకుడు నీరజ్ పాండే బృందం, కోర్టు ఆదేశాల మేరకు టైటిల్‌ను మారుస్తామని హామీ ఇచ్చారు. ఇప్పటికే నెట్‌ఫ్లిక్స్ ఈ సినిమాకు సంబంధించిన పోస్టర్లు, టీజర్లను తొలగించగా, తదుపరి విచారణ ఫిబ్రవరి 19న జరగనుంది.

## ఒమన్‌పై శ్రీలంక 105 పరుగుల తేడాతో భారీ విజయం

టీ20 వరల్డ్?కప్?లో శ్రీలంక వరుసగా రెండో విజయం

టీ20 వరల్డ్?కప్?లో శ్రీలంక వరుసగా రెండో విజయం నమోదు చేసింది. కొలంబో వేదికగా ఒమన్?తో గురువారం జరిగిన మ్యాచ్?లో 105 పరుగుల భారీ తేడాతో నెగ్గింది. లంక నిర్దేశించిన 226 పరుగుల ఛేదనలో ఒమన్ తేలిపోయింది. లంక బౌలర్లు విజృభించడంతో 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 120 పరుగులే చేయగలిగింది. దుష్మంత చమీర, మహీష్ తీక్షణ చెరో 2, దునిత్ వెల్లలాగే, డాసున్ హేమంత, కామిందు మెండిస్ తలో 1 వికెట్ దక్కించుకున్నారు. భారీ లక్ష్య ఛేదనలో ఒమన్ పవర్? ప్లే లోనే ఒమన్ మూడు వికెట్లు కోల్పోయింది. ఆమిర్ ఖలీమ్ (6 పరుగులు), జితేందర్ సింగ్ (1 పరుగు), హమ్మద్ మీర్జా (9 పరుగులు) స్వల్ప స్కోర్లకే పెవిలియన్ చేరారు. అప్పుడు క్రీజులోకి వచ్చిన మహ్మద్ నదీమ్, వాసిమ్?తో కలిసి వికెట్ల పతనాన్ని కాసేపు అడ్డుకున్నాడు. ఈ ఇద్దరూ నాలుగో వికెట్?కు 42 పరుగులు జోడించారు. అయితే 11.5 వద్ద వాసిమ్?ను తీక్షణ ఔట్ చేశాడు. ఆ తర్వాతి ఓవర్లో తొలి బంతికే వినాయక్ శుక్లా (1 పరుగు) ఔట్ అయ్యాడు. ఇక ఒమన్?లో నదీమ్? ఒక్కడే హాఫ్ సెంచరీతో రాణించాడు. కానీ, నదీమ్ కావాల్సినంత వేగాంగా పరుగులు చేయలేదు. అతడు ఈ ఇన్నింగ్స్?లో 56 బంతులు ఆడినప్పటికీ చేసింది 53 పరుగులే. ఇందులో మూడు ఫోర్లు, ఒక సిక్స్? ఉన్నాయి. వాసిమ్ అలీ (27 పరుగులు) ఫర్వాలేదనిపించాడు. ఈ ఇద్దరు మినహా మిగిలిన బ్యాటర్లెవరూ రెండంకెల స్కోర్ చేయలేదు. చివర్లో వికెట్లు పడుతున్న నదీమ్ క్రీజులో నిలబడి తమ జట్టును ఆలౌట్ గండం నుంచి తప్పించాడు.కాగా, టీ20ల్లో పరుగులు పరంగా ఇది శ్రీలంకకు రెండో అతిపెద్ద విజయం.

## వరల్డ్‌కప్‌లో ఇటలీ తొలి విజయం

నేపాల్‌పై 10 వికెట్ల తేడాతో ఘన విజయం

ప్రపంచకప్?లో పసికూన ఇటలీ సంచలనం సృష్టించింది. టీ20 వరల్డ్?కప్? టోర్నమెంట్?లో తొలి విజయం నమోదు చేసింది. తాజాగా ముంబయి వేదికగా నేపాల్?తో జరిగిన మ్యాచ్?లో ఏకంగా 10 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. నేపాల్ నిర్దేశించిన 124 పరుగుల లక్ష్యాన్ని ఇటలీ 12.4 ఓవర్లలో ఒక్క వికెట్ కూడా కోల్పోకుండా ఛేదించింది. ఓపెనర్లు జస్టిన్ మోస్కా (60 పరుగులు), ఆంథని మోస్కా (62 పరుగులు) హాఫ్ సెంచరీలతో చెలరేగారు. దీంతో 44 బంతులు మిగిలుండగానే ఇటలీ విజయం సాధించింది.స్వల్ప లక్ష్య ఛేదనే అయినప్పటికీ నేపాల్ ఏదైనా అద్భుతం చేస్తుందేమోనని క్రికెట్ ఫ్యాన్స్ తొలుత భావించారు. అయితే ప్రత్యర్థి నేపాల్?కు ఇటలీ ఎలాంటి అవకాశం ఇవ్వలేదు. తొలి నుంచే ఎడాపెడా బౌండరీలు బాదేశారు. వీళ్లిద్దరి విధ్వంసంతో పవర్? ప్లేలోనే ఇటలీ వికెట్ నష్టపోకుండా 68 పరుగులు చేసింది. ఆ తర్వాత కూడా జోరు కొనసాగించిన ఓపెనర్లు చెరో హాఫ్ సెంచరీ కంప్లీట్ చేసుకున్నారు. ఈ క్రమంలోనే 10 ఓవర్లకు స్కోర్ 97కు చేరింది. ఇక 11, 12వ ఓవర్లో వరుసగా 14, 11 వచ్చాయి. ఆ తర్వాత 13వ ఓవర్లో రెండు సింగిల్స్ రావడంతో మ్యాచ్ ముగిసింది. అంతకుముందు బ్యాటింగ్ చేసిన నేపాల్ 19.3 ఓవర్లలో 123 పరుగులకు ఆలౌట్ అయ్యింది. ఆరిఫ్ షేక్ (27 పరుగులు) టాప్ స్కోరర్. రోహిత్ పౌడెల్ (23 పరుగులు), ఆసిఫ్ షేక్ (20 పరుగులు) ఫర్వాలేదనిపించారు. గతమ్యాచ్?లో మెరుపులు మెరిపించిన లోకేశ్ బమ్ (3 పరుగులు) తీవ్రంగా నిరాశపర్చాడు. చివర్లో కరణ్ కేసీ (18లి పరుగులు) బాదడంతో జట్టు స్కోర్ 120 దాటింది. ఇటలీ బౌలర్లలో క్రిషన్ 3, బెన్ 2, అలీ హసన్, జస్ప్రీత్ సింగ్, సమ్స్? తలో 1 వికెట్ దక్కించుకున్నారు. కాగా, ఇదే టోర్నీలో రీసెంట్?గా తొలి మ్యాచ్?లో పటిష్ఠమైన ఇంగ్లాండ్?ను ఓడించినంతపని చేసిన? నేపాల్ ఈ మ్యాచ్?లో కనీసం పోటీ ఇవ్వకపోవడం గమనార్హం.

## యూటర్న్‌తో పాక్ నవ్వుల పాలైంది

### పాకిస్థాన్ మాజీ క్రికెటర్ డానిష్ కనేరియా

పాకిస్థాన్ క్రికెట్ బోర్డు(పీసీబీ)పై ఆ దేశ మాజీ క్రికెటర్ డానిష్ కనేరియా ఆగ్రహం వ్యక్తం చేశాడు. పీసీబీ యూటర్న్ స్పెషలిస్ట్ అని, అది చేసిన పనికి ప్రపంచం ముందు పాకిస్థాన్ నవ్వుల పాలైందని మండిపడ్డాడు. ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026లో భాగంగా భారత్, పాకిస్థాన్ మధ్య జరగనున్న హైఓల్టేజ్ మ్యాచ్‌పై నెలకొన్న సందిగ్ధతకు తెరపడిన సంగతి తెలిసిందే. బంగ్లాదేశ్‌కు సంఘీభావంగా ఈ మ్యాచ్‌ను బహిష్కరిస్తున్నామని ప్రకటించిన పాకిస్థాన్.. చివరకు ఐసీసీ చర్చలతో తలొగ్గింది. ఇతర దేశాల సూచనలతో తమ నిర్ణయాన్ని వెనక్కి తీసుకుంటున్నట్లు ప్రకటించింది.కొలంబోలోని ఆర్. ప్రేమదాస స్టేడియంలో ఆదివారం( ఫిబ్రవరి 15న) ఈ హైఓల్టేజ్ మ్యాచ్ జరగనుంది. పాకిస్థాన్ క్రికెట్ బోర్డు(పీసీబీ) యూటర్న్ తీసుకోవడంపై డానిష్ కనేరియా తన యూట్యూబ్ ఛానెల్ వేదికగా ఘాటు వ్యాఖ్యలు చేశాడు. పాకిస్థాన్ క్రికెట్ బోర్డు తీరు ఇలానే ఉంటుందని, తాను ముందే చెప్పానని గుర్తు చేశాడు. పీసీబీ నిలకడలేని స్వభావాన్ని ఎండగట్టాడు.'ప్రతిదానికి ఒక హద్దుంటుంది. ఈ డ్రామా ఇక్కడితో ఆగదని, వారు ఖచ్చితంగా తమ నిర్ణయాన్ని మార్చుకుంటారని నేను ముందే చెప్పాను. ఎందుకంటే వారు మాట మార్చడంలో నిపుణులు. యూటర్న్ స్పెషలిస్ట్‌లు. నిర్ణయాలు మార్చుకునేవారిలో వీళ్లను మించి మరెవ్వరినీ చూడలేదు. ఒక సమయంలో ఒకటి చెబుతారు, మరుక్షణమే పూర్తిగా భిన్నమైనది చెబుతారు. పాకిస్థాన్ ఈ చర్యలను చూసి ప్రపంచమంతా నవ్వుతోంది.' అని కనేరియా విమర్శలు గుప్పించాడు. పీసీబీ డ్రామాతో బంగ్లాదేశ్ సమస్యను ఐసీసీ పరిష్కరించింది. కానీ పాకిస్థాన్ బోర్డుకు బంగ్లాదేశ్ ఎప్పుడు సాయం చేసిందని కనేరియా నిలదీసాడు. 'మ్యాచ్‌ను బహిష్కరిస్తామని పెద్ద ప్రకటనలు చేశారు. కానీ ఇప్పుడేమైంది? అకస్మాత్తుగా మిమ్మల్ని ఆడేలా మార్చిందేమిటి?" అంటూ పీసీబీ వైఖరిని నిలదీశారు. పీసీబీ యూటర్న్‌కు ఐసీసీ ఒత్తిడే ప్రధాన కారణం. భారత్‌తో ఆడేందుకు నిరాకరిస్తే, ఎదురయ్యే తీవ్ర పరిణామాలపై ఐసీసీ కఠినమైన హెచ్చరికలు జారీ చేసింది.

# పసికూనపై ఇషాన్, పాండ్యా పంజా..

## ప్రపంచకప్‌లో టీమిండియాకు వరుసగా పదో విక్టరీ..!

- భారత్ ఘనవిజయం
- ఇషాన్, హార్దిక్ అర్ధసెంచరీలు





పొట్టి ప్రపంచకప్‌లో యూఎస్ఏపై స్వల్ప తేడాతో నెగ్గిన భారత్.. రెండో మ్యాచ్‌లో పంజా విసిరింది. పాకిస్థాన్‌తో మ్యాచ్‌కు రెఢీ అంటూ టాప్ గేర్ ఆటతో నమీబియాను చిత్తు చేసింది. ఓపెనర్ ఇషాన్ కిషన్(61) ఊచకోతకు, హార్దిక్ పాండ్యా(52)ల మెరుపులు తోడవ్వగా.. ప్రత్యర్థికి 210 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించిన టీమిండియా 93 పరుగుల తేడాతో గెలుపొందింది. భారీ ఛేదనలో ఓపెనర్లు దూకుడుగా ఆడినా.. వరుణ్ చక్రవర్తి(3-7) ఒకే ఓవర్లో రెండు వికెట్లతో ప్రత్యర్థిని దెబ్బకొట్టాడు. చివరి బ్యాటర్ గ్రీన్ షాట్ ఆడబోగా వికెట్లకు తాకడంతో టీమిండియా పొట్ట కప్‌లో వరుసగా పదో విజయం నమోదు చేసింది.ఆతిథ్య భారత జట్టు ప్రపంచకప్‌లో అదిరే ప్రదర్శన చేసింది. యూఎస్ఏపై తేలిపోయిన టాపార్డర్.. ముఖ్యంగా ఓపెనర్ఇషాన్ కిషన్(61) నమీబియాపై పిడుగల్లే విరుచుకుపడగా.. హార్దిక్ పాండ్యా(52) విధ్వంసంతో జట్టుకు కొండంత స్కోర్ అందించాడు. అనంతరం బంతితో వరుణ్ చక్రవర్తి(3-7) మ్యాజిక్ చేయగా ప్రత్యర్థి బ్యాటర్లు క్రీజులో నిలవలేకపోయారు. బ్యాటుతో మెరిసి, రెండు వికెట్లు తీసిన పాండ్యా ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు. 93 పరుగుల విజయంతో ఆదివారం పాకిస్థాన్‌తో మ్యాచ్‌కు మేము రెఢీ అని హెచ్చరికలు పంపింది టీమిండియా.



టీ20 వరల్డ్‌కప‌లో భారత్ జైత్రయాత్ర సాగుతోంది. 2024 టోర్నీలో ఒక్క మ్యాచ్ కూడా ఓడని టీమిండియా.. ఈసారి కూడా అదే జోరును కొనసాగిస్తోంది. గ్రూప్ 'ఎ'లో భాగంగా నమీబియాతో జరిగిన మ్యాచ్‌లో స్పిన్నర్లు రాణించగా 93 పరుగుల తేడాతో ఘనవిజయం సాధించింది. మెగా టోర్నమెంట్‌లో భారత జట్టుకు ఇది వరుసగా పదో విజయం. గురువారం జరిగిన ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్‌కు దిగిన భారత్ 20 ఓవర్లలో 9 వికెట్లకు 209 పరుగులు చేసింది. ఇషాన్ కిషన్ (24 బంతుల్లో 6 ఫోర్లు, 5 సిక్సర్లతో 61), హార్దిక్ (28 బంతుల్లో 4 ఫోర్లు, 4 సిక్సర్లతో 52), తిలక్ (21 బంతుల్లో 3 ఫోర్లతో 25) రాణించారు. స్పిన్నర్ ఎరాస్మసకు నాలుగు వికెట్లు దక్కాయి. ఆ తర్వాత ఛేదనలో నమీబియా 18.2 ఓవర్లలో 116 పరుగులకు కుప్పకూలింది. ఓపెనర్లు స్టీన్‌క్ష?ంప (29), ఫ్రిలింక్ (22) మాత్రమే ఫర్వాలేదనిపించారు. వరుణ్‌కు మూడు.. అక్షర్, హార్దిక్‌కు రెండేసి వికెట్లు లభించాయి. ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్‌గాహార్దిక్ నిలిచాడు. స్పిన్‌కు దాసోహం: భారీ ఛేదనను నమీబియా మెరుగ్గానే ఆరంభించింది. కానీ మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తిని ఎదుర్కోలేక తడబడ్డారు. అటు అక్షర్ సైతం తిప్పేయడంతో లక్ష్యానికి చాలా దూరంలోనే ఆగిపోయారు. ఓపెనర్ ఫ్రిలింక్‌ని అర్ష్‌దీప్ నాలుగో ఓవర్‌లో అవుట్ చేశాడు. ఎనిమిదో ఓవర్ నుంచి నమీబియా ఆట గతి తప్పింది. వరుణ్ తన తొలి బంతికే ఊపు మీదున్న స్టీన్‌కాంప్‌ను బౌల్డ్ చేయడంతో రెండో వికెట్‌కు 34 పరుగుల భాగస్వామ్యం ముగిసింది. ఇక తన తర్వాతి ఓవర్‌లో ఇంకో రెండు వికెట్లు తీయగా.. మరో ఎండ్‌లో స్పిన్నర్ అక్షర్ వరుస ఓవర్లలో ఎరాస్మస్ (18), క్రుగర్ (5)ల పనిబట్టాడు. ఈ దెబ్బకు 94/6 స్కోరుతో మరిక కోలుకోలేకపోయింది. మిగిలిన వికెట్లను బుమ్రా, హార్దిక్‌ల ధాటికి 5 పరుగుల తేడాతో కోల్పోయింది. చెలరేగిన ఇషాన్, హార్దిక్: టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన భారత్ ఇన్నింగ్స్ మెరుపు వేగంతో ఆరంభమైంది. అలాగే ఓపెనర్ ఇషాన్, హార్దిక్ ధనాధన్ షాట్లతో చెలరేగి అర్ధ సెంచరీలు సాధించారు. 7 ఓవర్లలోనే 100 రన్స్ దాటడంతో 250 స్కోరు కూడా సులువే అనిపించింది. కానీ కెప్టెన్ ఎరాస్మస్ సైడ్ ఆర్మ్ ఆఫ్ స్పిన్ బంతులతో ఇతర బ్యాటర్లు ఇబ్బందిపడ్డారు. దీనికి తోడు ఆఖరి రెండు ఓవర్లలో భారత్ 10 పరుగుల తేడాలో ఐదు వికెట్లు కోల్పోవడం గమనార్హం. శాంసన్ (23) మెరుపు ఇన్నింగ్స్ రెండో ఓవర్‌లోనే ముగిసింది. అయితే ఇషాన్ ఆరో ఓవర్‌లో 6,6,6,6,4తో 28 రన్స్ రాబట్టడంతో పవర్‌ప్లేలో జట్టు 86/1కి చేరింది. అటు 20 బంతుల్లోనే ఇషాన్ ఫిఫ్టీ కూడా పూర్తి చేశాడు. అయితే ఎనిమిదో ఓవర్‌లో ఇషాన్‌ను ఎరాస్మస్ అవుట్ చేయడంతో రెండో వికెట్‌కు తిలక్‌తో 79 పరుగుల భాగస్వామ్యం ముగిసింది. అక్కడినుంచి తిలక్, సూర్య (12) జాగ్రత్తగా ఆడడంతో 17 బంతుల పాటు బౌండరీ కూడా రాలేదు. ఇక వరుస ఓవర్లలో వీరిద్దరు వెనుదిరగ్గా హార్దిక్ రాకతో స్కోరుబోర్డులో ఊపు కనిపించింది. అయితే 19వ ఓవర్‌లో హార్దిక్, అక్షర్ (0)లను ఎరాస్మస్ అవుట్ చేయగా, దూబె రనౌటయ్యాడు. ఇక చివరి ఓవర్‌లో 3 పరుగులే చేసిన జట్టు రింకూ సింగ్ (1), అర్ష్‌దీప్ (2) వికెట్లను కోల్పోవడం గమనార్హం.

# హార్దిక్ పాండ్యా రికార్డుకు గురిపెట్టిన వైభవ్ సూర్యవంశీ..



ఇఐపీఎల్ 2026 ప్రారంభానికి ముందే క్రికెట్ అభిమానులకు అసలైన మజా ఇచ్చేందుకు సిద్ధమయ్యాడు టీమిండియా యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ. ఒకప్పుడు హార్దిక్ పాండ్యా ఒకే ఇన్నింగ్స్‌లో 20 సిక్సర్లు బాది సృష్టించిన సునామీ గుర్తు ఉండే ఉంటుంది. ఇప్పుడు అదే టోర్నమెంట్‌లో ఈ చిచ్చరపిడుగు తన ప్రతాపం చూపించబోతున్నాడు. ఫిబ్రవరి 23 నుంచి ముంబైలో ప్రారంభం కానున్న ప్రతిష్టాత్మక డీవై పాటిల్ టీ20 టోర్నమెంట్?లో వైభవ్ ఆడటం దాదాపు ఖాయమైంది. డీవై పాటిల్ టీ20 టోర్నమెంట్ అంటేనే స్టార్ ప్లేయర్లకు అడ్డా. 2020లో గాయం నుంచి కోలుకున్న తర్వాత హార్దిక్ పాండ్యా ఇదే టోర్నీలో విశ్వరూపం చూపించాడు. కేవలం 55 బంతుల్లో 20 సిక్సర్లు, 6 ఫోర్లతో 158 పరుగులు చేసి క్రికెట్ లోకాన్ని ఆశ్చర్యపరిచాడు. కేవలం రెండు రోజుల వ్యవధిలోనే రెండు సెంచరీలు బాదిన పాండ్యా, అప్పట్లో ఈ టోర్నీ స్థాయిని అమాంతం పెంచేశాడు. ఇప్పుడు అదే వేదికపై వైభవ్ సూర్యవంశీ తన సత్తా చాటబోతున్నాడు. ప్రస్తుతం వైభవ్ సూర్యవంశీ పేరు మార్మోగిపోవడానికి బలమైన కారణం ఉంది. ఇటీవల ముగిసిన అండర్-19 వరల్డ్ కప్ 2026 ఫైనల్లో కేవలం 80 బంతుల్లోనే 175 పరుగులు బాది సంచలనం సృష్టించాడు. ఈ ఏడాది ఇప్పటికే అండర్-19 క్రికెట్‌లో రెండు సెంచరీలు సాధించిన వైభవ్, ఇప్పుడు సీనియర్ ప్లేయర్లతో తలపడేందుకు సిద్ధమయ్యాడు. ఐపీఎల్ 2026లో రాజస్థాన్ రాయల్స్ తరపున ఆడనున్న వైభవ్, దానికి ముందు ఈ టోర్నీని ఒక వార్మప్ సెషన్‌గా భావిస్తున్నాడు. తాజా సమాచారం ప్రకారం.. వైభవ్ ప్రస్తుతం రాజస్థాన్ రాయల్స్ ఆధ్వర్యంలో తాళేగావ్‌లో జరుగుతున్న శిక్షణా శిబిరంలో ఉన్నాడు. ఈ క్యాంప్ ఫిబ్రవరి 21న ముగియనుంది. ఆ తర్వాత తన స్వస్థలానికి వెళ్లి, తిరిగి ముంబై చేరుకుని డీవై పాటిల్ టోర్నీలో పాల్గొంటాడు. 16 జట్లు తలపడే ఈ టోర్నమెంట్‌లో వైభవ్ ప్రదర్శనను ఐపీఎల్ ఫ్రాంచైజీలు కూడా నిశితంగా గమనించనున్నాయి. డీవై పాటిల్ టీ20 టోర్నమెంట్ 2003లో ప్రారంభమైంది. దేశంలోని అత్యంత పురాతనమైన, క్రేజీ టీ20 టోర్నమెంట్లలో ఇది ఒకటి. గత 23 ఏళ్లుగా ఈ టోర్నీ ఎంతో మంది యువ ప్రతిభావంతులను వెలుగులోకి తెచ్చింది. రోహిత్ శర్మ, శిఖర్ ధావన్ వంటి దిగ్గజాలు కూడా ఒకప్పుడు ఇక్కడ ఆడినవారే. ఇప్పుడు 15 ఏళ్ల వయసులోనే వైభవ్ సూర్యవంశీ ఇక్కడ సత్తా చాటితే, ఐపీఎల్ 2026లో అతనే సెంటర్ ఆఫ్ అట్రాక్షన్‌గా నిలవడం ఖాయం.

## సూపర్-8 రేసులో వెనుకబడ్డ ఇంగ్లాండ్



టీ20 వరల్డ్ కప్ 2026 రసవత్తరంగా సాగుతోంది. ప్రతి మ్యాచ్ తర్వాత పాయింట్ల పట్టిక తలకిందులవుతోంది. ఫిబ్రవరి 11న జరిగిన కీలక పోరులో వెస్టిండీస్ చేతిలో ఇంగ్లాండ్ ఓడిపోవడంతో సూపర్-8 ఈక్వేషన్స్ పూర్తిగా మారిపోయాయి. ఒకప్పుడు డిఫెండింగ్ ఛాంపియన్లుగా వెలిగిన ఇంగ్లాండ్ టీమ్, ఇప్పుడు తదుపరి రౌండ్‌కు చేరుతుందా లేదా అన్న ఆందోళనలో పడిపోయింది. ముంబైలోని వాంఖడే స్టేడియంలో జరిగిన ఉత్కంఠ పోరులో వెస్టిండీస్ 30 పరుగుల తేడాతో ఇంగ్లాండ్‌ను చిత్తు చేసింది. దీంతో ఆడిన రెండు మ్యాచ్‌ల్లోనూ గెలిచిన వెస్టిండీస్ 4 పాయింట్లతో గ్రూప్-సిలో అగ్రస్థానంలో నిలిచింది. ఇంగ్లాండ్ పరిస్థితి ఇప్పుడు అగమ్యగోచరంగా మారింది. ఆడిన రెండు మ్యాచ్‌ల్లో ఒకటి గెలిచి, ఒకటి ఓడిపోయినప్పటికీ.. రన్ రేట్ తక్కువగా ఉండటంతో స్కాట్లాండ్ కంటే వెనుకబడి మూడో స్థానంలో ఉంది. సూపర్-8కి వెళ్లాలంటే ఇంగ్లాండ్ ఇకపై ప్రతి మ్యాచ్ గెలవడమే కాకుండా ఇతర జట్ల ఫలితాలపై ఆధారపడాల్సి ఉంటుంది.సౌతాఫ్రికా, ఆఫ్ఘనిస్తాన్ మధ్య జరిగిన మ్యాచ్ క్రికెట్ చరిత్రలోనే నిలిచిపోతుంది. నిర్ణీత సమయంలో స్కోర్లు సమం కావడంతో ఏకంగా రెండు సూపర్ ఓవర్లు ఆడాల్సి వచ్చింది. చివరకు సౌతాఫ్రికా విజయం సాధించినా.. పాయింట్ల పట్టికలో మాత్రం రెండో స్థానానికే పరిమితమైంది. న్యూజిలాండ్ (o1.919) రన్ రేట్ సౌతాఫ్రికా (o1.425) కంటే మెరుగ్గా ఉండటంతో కివీస్ జట్టు అగ్రస్థానంలో కొనసాగుతోంది. ఆఫ్ఘనిస్తాన్‌కు ఈ ఓటమి పెద్ద దెబ్బ అనే చెప్పాలి.గ్రూప్-బిలో ఆస్ట్రేలియా తన మొదటి మ్యాచ్‌లోనే భారీ విజయాన్ని అందుకొని పాయింట్ల పట్టికలో నంబర్ వన్ స్థానాన్ని కైవసం చేసుకుంది. ఇతర జట్లతో పోలిస్తే ఆసీస్ రన్ రేట్ అత్యధికంగా ఉండటంతో ప్రస్తుతానికి ఆ గ్రూప్‌లో వాళ్లే బాస్‌లా కనిపిస్తున్నారు. ఇక్కడ కూడా సూపర్-8 రేసు కోసం తీవ్రమైన పోటీ నెలకొంది.ప్రస్తుతానికి గ్రూప్-ఏలో పాకిస్థాన్ రెండు మ్యాచ్‌లకు రెండు గెలిచి 4 పాయింట్లతో అగ్రస్థానంలో ఉంది. అయితే టీమిండియా ఇప్పటివరకు ఒక్క మ్యాచ్ మాత్రమే ఆడి విజయం సాధించింది. నేడు నమీబియాతో జరగబోయే మ్యాచ్‌లో భారత్ ఘనవిజయం సాధిస్తే, పాకిస్థాన్‌ను వెనక్కి నెట్టి నంబర్ వన్ స్థానానికి చేరుకుంటుంది. ఎందుకంటే భారత నెట్ రన్ రేట్ పాక్ కంటే చాలా మెరుగ్గా ఉంది.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Telangana. Printed at SUPHALA AKSHARAM Printers,
RNI ref.no PRESS/2026/126/7878/00001375, e-mail: aksharamnewsts@gmail.com, Editor: SHAIK YACOOB PASHA, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609